www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 238 శనివారం, మే 23, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## అదనపు ఆదాయ వనరుల పెంపుపై
# దృష్టి పెట్టండి

- లీకేజీలను అరికట్టి, బడ్జెట్ లక్ష్యాలను అందుకోవాలి
- క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్,మే 22 :** రాష్ట్ర ఆర్థిక పురోగతిని పరుగులు పెట్టించేందుకు, ఈ ఆర్థిక సంవత్సరం బ్జడెట్ అవసరాలకు అనుగుణంగా అదనపు ఆదాయ వనరులను సమకూర్చుకోవడంపై అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన 'రిసోర్స్ మొబిలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ' ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ కీలక భేటీకి కమిటీ సభ్యులైన నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అదనపు ఆదాయ మార్గాల అన్వేషణ, వివిధ శాఖల ప్రగతిపై మంత్రుల బృందం అధికారులతో కలిసి లోతుగా సమీక్షించింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించనున్న బ్జడెట్ అంచనాలకు అనుగుణంగా నిధుల సమీకరణ జరగాలని స్పష్టం చేశారు. బడ్జెట్ లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు లీకేజీలను పూర్తిగా అరికట్టాలని, అందుబాటులో ఉన్న అన్ని రకాల ఆదాయ వనరులను పూర్తి స్థాయిలో అందిపుచ్చుకోవాలని ఆదేశించారు. ముందస్తుగా నిర్దేశిరచుకున్న టైమ్ లైన్ ప్రకారమే అన్ని శాఖల అధికారులు ఆదాయాన్ని పెంపొందించేందుకు శ్రమించాలని స్పష్టం చేశారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఈ సమావేశం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల ఉన్నతాధికారులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరు కావాలన్నారు. అనివార్య కారణాలవల్ల ఈ సమావేశానికి రానటువంటి మిగతా2లో...

## పదేపదే కొందరికే
# రిజర్వేషన్లు ఇస్తే ఎలా..?

● మిగతా వారికి కూడా ఈప్రయోజనం అందవద్దా..? ● కొందరికే రిజర్వేషన్లు దక్కితే మిగతా ప్రజలు ఏం కాను ● ఇలా అయితే దేశంలో రిజర్వేషన్ల నుంచి బయటపడేనా..? ● ఐఏఎస్ తల్లిదండ్రుల పిల్లలకు రిజర్వేషన్లు అవసరమా..? ● సుప్రీం ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,మే 22:** రిజర్వేషన్లపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. కొందరే వీటిని పదేపదే అనుభవి ంచడం ద్వారా మిగతావారికి అడ్డుపడుతున్నారని అభిప్రాయ పడింది. గతంలో సిజెఐగా పనిచేసిన బిఆర్ గవాయ్ కూడా ఇలా ంటి వ్యాఖ్యలే చేశారు. తాజాగా ఇప్పుడు సుప్రీం ధర్మాసనం కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసింది. వెనుకబడిన తరగతుల్లోని ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన కుటుంబాల పిల్లలకు రిజర్వేషన్ ప్రయోజనాలను కొనసాగించాలని కోరడంపై మిగతా2లో...

## కెటిఆర్‌తో ఉమ్మడి జిల్లా నేతల భేటీ

– సభ్యత్వ నమోదుపై నేతల చర్చ



2లో




## డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్‌లో రోల్ మోడల్‌గా తెలంగాణ...

పౌర సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా 'కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్'

ఇన్నోవేషన్స్, టాలెంట్, ఎకనామిక్ గ్రోత్‌ను అనుసంధానించేలా 'ఎకో సిస్టం'

'డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ ఫైనాన్స్ సమ్మిట్ 2026'లో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,మే 22 :** డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇందులో భాగంగా... ప్రభుత్వ పౌర సేవల్ని మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా ప్రజల మిగతా2లో...


## ఫ్యూచర్ సిటీ పేరుతో
# రియల్ వ్యాపారం

- బిఆర్ఎస్ రాగానే ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తాం
- మాజీ మంత్రి హరీష్ రావు హెచ్చరిక



**హైదరాబాద్,మే 22 :** బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న మాజీ మంత్రి.. కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఫార్మా సిటీకి మాత్రమే కేంద్ర పర్యావరణశాఖ అనుమతి ఇచ్చిందని తెలిపారు. డీవియేషన్ ఉంటే రైతుల భూములు వెనక్కి ఇవ్వాలని చట్టంలో ఉందని వెల్లడించారు. ఫార్మా సిటీని కొనసాగిస్తామని ఓ వైపు కోర్టుకు చెబుతూ.. రేవంత్ ప్రభుత్వం జిమ్మిక్కు చేస్తోందని విమర్శించారు. ఫార్మా సిటీ వస్తే దానికి అనుబంధంగా మిగతా2లో...

## అత్యంత వేడి నగరాలు
# భారత్‌లోనే...



**హైదరాబాద్,మే 22 :** ప్రపంచంలోనే అత్యంత వేడి నగరాల జాబితాలో 50 నగరాలు భారత్ లోనే ఉన్నట్లు నివేదిక తెలిపింది. శుక్రవారం ఉదయం 10.50 గంటలకు ఈ 50 నగరాల్లో ఉష్ణోగ్రత 43 డిగ్రీలుగా నమోదైనట్లు వాయు నాణ్యత, వాతావరణ సూచిక (ఎక్యూఐ) తెలిపింది. దేశంలోని ఉత్తర, మధ్య మరియు తూర్పు ప్రాంతాలలో తీవ్రమైన వడగాలులు విజృంభించడంతో.. మధ్యాహ్నానికి ముందే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్‌ను దాటిపోయినట్లు నివేదిక తెలిపింది. ఒడిశాలోని బలాంగిర్ 45డిగ్రీల ఉష్ణోగ్రతతో అత్యంత వేడి ప్రాంతంగా నిలిచింది. మిగతా2లో...

## రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల




2లో

## కిడ్నీ మార్పిడి చికిత్సల్లో
# నిమ్స్ ఘనత

– వైద్య బృందాన్ని అభినందించిన సిఎం రేవంత్



**హైదరాబాద్,మే 22 :** కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్స్‌లో అరుదైన మైలురాయిని అందుకున్న నిమ్స్ వైద్య బృందానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఔఎఓ÷ూ) కిడ్నీ మార్పిడి చికిత్సలో దేశంలోనే అరుదైన రికార్డు నమోదు చేసింది. నిమ్స్ యూరాలజీ విభాగం ఇప్పటివరకు 2,000 కిడ్నీ ట్రాన్స్‌ఎ÷-లాంట్స్ పూర్తి చేసింది. కిడ్నీ మార్పిడిలో దక్షిణ భారత దేశంలో నిమ్స్ నంబర్ వన్‌గా నిలిచింది. దేశంలో కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్స్‌లో గుజరాత్‌లోని ఐకేడీఆర్‌సీ మొదటి స్థానంలో ఉంది. రెండో స్థానంలో లూథియానా క్రిస్టియన్ కాలేజీలో ఉండగా.. మిగతా2లో...




## సచివాలయం ఎదుట కల్వకుంట్ల కవిత ధర్నా

**హైదరాబాద్,మే 22 :** రాష్ట్రంలో వరి ధాన్యం, జొన్నల కొనుగోలులో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపిస్తూ 'తెలంగాణ రక్షణ సేన' పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నేతృత్వంలో శుక్రవారం సెక్రటేరియట్ వద్ద భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. సచివాలయం ఎదుట ప్రధాన రహదారిపై వరి ధాన్యాన్ని పోసి కవిత తన పార్టీ శ్రేణులతో కలిసి ధర్నాకు దిగారు. దీంతో సెక్రటేరియట్ పరిసర ప్రాంతాల్లో కొద్దిసేపు తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్ర చిన్నచూపు చూస్తోందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా కల్లాల్లోనే మిగతా2లో...

## కేంద్రానికి ఆర్‌బిఐ శుభవార్త

– రూ.2.87 లక్షల కోట్లు డివిడెండ్ ప్రకటన



**ముంబయి,మే 22 :** కేంద్ర ప్రభుత్వానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుడ్‌న్యూస్ చెప్పింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ. 2.87 లక్షల కోట్లు డివిడెండ్ రూపంలో చెల్లించనున్నట్లు శుక్రవారం ప్రకటించింది. ఆర్‌బీఐ ఏటా మిగులు నిధులను కేంద్ర ప్రభుత్వానికి డివిడెండ్ రూపంలో చెల్లిస్తుంది. ప్రస్తుత భౌగోళిక రాజకీయ అనిశ్చిత పరిస్థితుల్లో ప్రభుత్వానికి ఈ మొత్తం ఊరట కల్పించే అంశం. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలో ఆర్‌బీఐ సెంట్రల్ బోర్డు డైరెక్టర్లు నిర్వహించిన 623వ సమావేశంలో డివిడెండ్ చెల్లింపులపై నిర్ణయం తీసుకున్నారు. ఈ స్థాయిలో డివిడెండ్ చెల్లించడం ఇదే తొలిసారి. దేశీయ, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, భయాందోళనల ముప్పును సమీక్షించిన అనంతరం మిగతా2లో...

# పదేపదే కొందరికే రిజర్వేషన్లు ఇస్తే ఎలా..?

(మొదటి పేజీ తరువాయి)

అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉన్నత స్థితికి చేరుకున్న కుటుంబాలు పదేపదే రిజర్వేషన్ ప్రయోజనాలు పొందడంపై ఆందోళన వ్యక్తం చేసింది.దేశంలో రిజర్వేషన్ల ఫలాలు అందుకొని సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరిన కుటుంబాలు.. తరతరాలుగా అదే కోటాను కోరుకోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'తల్లిదండ్రులు ఇద్దరూ ఐఏఎస్ అధికారులై, ప్రభుత్వ సర్వీసుల్లో ఉంటూ పూర్తి స్థాయిలో స్థిరపడినప్పుడు, ఇక వారి పిల్లలకు రిజర్వేషన్ల కోటా ఎందుకని అత్యున్నత న్యాయస్థానం సంచలన ప్రశ్నలు సంధించింది. వెనుకబడిన వర్గాల్లోని 'క్రీమీలేయర్' పరిమితులు, రిజర్వేషన్ల మినహాయింపులపై దాఖలైన పిటిషన్లను విచారించిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న మాట్లాడుతూ.. విద్య, ఆర్థిక సాధికారత ద్వారా సమాజంలో ఒక స్థాయి లభిస్తుందని పేర్కొన్నారు. 'రిజర్వేషన్ల ద్వారా ఒకసారి ఉన్నత స్థాయికి చేరుకున్నాక కూడా, మళ్లీ వారి పిల్లల కోసం కోటాను ఆశించడం సరికాదు. ఇలాగైతే మనం రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి ఎప్పటికీ బయటపడలేం. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాల్సి ఉందని వ్యాఖ్యానించారు. ఒక వ్యక్తి సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉండవచ్చని.. కానీ, రిజర్వేషన్ల ప్రయోజనం పొంది తల్లిదండ్రులు ఉన్నత స్థానాలకు వెళ్లినప్పుడు వారి పిల్లల పరిస్థితి మారుతుందని, ఇక్కడ ఒక సమతుల్యత అవసరమని కోర్టు స్పష్టం చేసింది. ఒకే కుటుంబంలో ఉన్నత వర్గాలే అన్ని అవకాశాలను చేజిక్కించు కుంటే, అదే వర్గంలోని అత్యంత వెనుకబడిన పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. రిజర్వేషన్ల ఫలాలు కేవలం కొందరికే పరిమితం కాకుండా, సమాజంలో కిందిస్థాయిలో ఉన్న చివరి వ్యక్తికి కూడా అందాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుతం ఓబీసీలకే పరిమితమైన 'క్రీమీ లేయర్' నిబంధనలను, మరింత శాస్త్రీయంగా అమలు చేయడంపై న్యాయస్థానం దృష్టి సారించింది. 1992 నాటి చారిత్రాత్మక 'ఇంద్ర సాహ్ని' కేసులో సుప్రీంకోర్టు ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లను సమర్థిస్తూనే, వారిలో 'క్రీమీలేయర్' వర్గాలను మినహాయించాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం వార్షిక ఆదాయం రూ. 8 లక్షలు దాటిన వారితో పాటు.. ఉన్నత రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు, ఐఏఎస్, ఐపీఎస్ వంటి సీనియర్ బ్యూరోక్రాట్లు, మిలిటరీలో టాప్ ఆఫీసర్ల పిల్లలను ఆదాయంతో సంబంధం లేకుండా క్రీమీలేయర్ కింద పరిగణించి కోటా నుంచి మినహాయిస్తున్నారు. అయితే, ఈ మినహాయింపులను సవాల్ చేస్తూ కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి.

# అదనపు ఆదాయ వనరుల పెంపుపై దృష్టి పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

వారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరవ్వాలని ఆదేశించారు. రాష్ట్ర ఖజానాకు గండి కొడుతున్న అక్రమార్కులపై కఠినంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులను అధికారులను ఆదేశించారు . రాష్ట్ర క్యాబినెట్ గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు.. మే 28 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సవరించిన భూముల మార్కెట్ విలువలు అమలులోకి రానున్నాయని అధికారులు ఈ సమావేశం లో మంత్రుల బృందానికి వివరించారు. దీని ద్వారా రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అలాగే పరిశ్రమల శాఖకు సంబంధించిన 'హిల్ట్ పాలసీ గైడ్‌లైన్స్' సిద్ధమయ్యాయని, వీటికి సంబంధించిన ఉత్తర్వులు తక్షణమే వెలువడనున్నాయని అధికారులు వెల్లడించారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ , పరిశ్రమలు, రిజిస్ట్రేషన్లు, మైనింగ్, రెవెన్యూ, రవాణా తదితర కీలక శాఖలలో ప్రస్తుత వనరుల పురోగతి, రాబోయే రోజుల్లో సాధించాల్సిన ఆదాయ లక్ష్యాలపై మంత్రుల బృందం అధికారులకు దిశా నిర్దేశర చేసింది. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ÷నాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, మైన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, రెవిన్యూ సెక్రటరీ లోకేష్ కుమార్, టీజీఐఐసీ వైస్ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్‌లో రోల్ మోడల్‌గా తెలంగాణ...

(మొదటి పేజీ తరువాయి)

ముంగిటకే చేర్చేలా ఒక ప్రత్యేక కాంప్రహెన్సివ్ రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నామన్నారు. దిఇన్స్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) ఆధ్వర్యంలో శుక్రవారం నోవాటెల్ హెచ్ఐసీసీలో నిర్వహించిన 'డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్గ ÷నాన్స్ సమ్మిట్ 2026'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ప్రస్తుతం గ్లోబల్ ఎకానమీ ఊహించని వేగంతో డిజిటల్ వైపు దూసుకుపోతోందని, సంప్రదాయ పద్ధతుల స్థానంలో వ్యవస్థను రీ-డ్గి÷న్ చేసే సరికొత్త డిజిటల్ ఈక్వేషన్స్ తెరపైకి వచ్చాయన్నారు. ఈ గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ కు అనుగుణంగా మార్పుల్ని అందిపుచ్చుకునే దేశాలకే భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రపంచం లోనే అతిపెద్ద డిజిటల్ ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందన్నారు. డిజిటల్ పేమెంట్స్ నుంచి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వరకు... మనం సాధిస్తున్న పరివర్తనను ప్రపంచం ఆసక్తిగా గమనిస్తోందన్నారు. ఈ గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో భారత్ సాధిస్తున్న ప్రగతికి తెలంగాణ ఒక గ్రోత్ ఇంజన్ లా మారిందన్నారు. భావితరాల అవసరాలకు అనుగుణంగా నెక్స్ట్ జనరేషన్ ఇన్నోవేషన్స్, టాలెంట్, ఎకనామిక్ గ్రోత్.. ఈ మూడింటినీ నడిపించే ఒక బలమైన ఎకోసిస్టంను ఇప్పటి నుంచే అభివృద్ధి చేస్తున్నామన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో మన వాటాను10 శాతానికి చేర్చాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నామన్నారు. ఒకప్పుడు కేవలం సంప్రదాయ బుక్ కీపింగ్, అకౌంట్స్ ఆడిటింగ్‌కే పరిమితమైన సీఏలు.. నేడు కార్పొరేట్ సంస్థలకు 'స్ట్రాటజిక్ బిజినెస్ అడ్వైజర్స్'గా రూపాంతరం చెందారన్నారు. ఏఐ, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ తదితర ఎమర్జింగ్ టెక్నాలజీస్ వల్ల ÷నాన్స్ రంగంలో సరికొత్త అవకాశాలు... అదే స్థాయిలో సైబర్ మోసాలు, డీప్‌ఫేక్స్, సైబర్ అరెస్ట్, క్రిప్÷-టో ఫ్రాడ్స్ తదితర సవాళ్లు కూడా తెరపైకి వచ్చాయన్నారు. ఇలాంటి తరుణంలో సీఏలు కేవలం ÷నాన్షియల్ ఆడిటింగ్‌కే పరిమితం కాకుండా... 'సైబర్ అష్యూరెన్స్'కూ ప్రాధాన్యమివ్వాల్సిన అవసరముందన్నారు. మారుతున్న ట్రెండ్స్ కు స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్ పై దృష్టి సారించాలని సూచించారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఅండ్ఏజీ ఆనంద్ మోహన్ బజాజ్, సెర్ట్ ? ఇన్ జాయింట్ డైరెక్టర్ అభిషేక్ సోలంకి, ప్రిన్సిపల్ డైరెక్టర్ ఆఫ్ ఇన్ కం ట్యాక్స్ ఇన్వెస్టిగేషన్ రాజగోపాల్ శర్మ, సెబీ సీజీఎం సాహిల్ మాలిక్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీ హర్షవర్ధన్, ఆర్బీఐ సీజీఎం శైలజా రాణి జంపాల, ఎన్ ఎస్ ఈ సీఐఎస్వో రాజేష్ థాపర్, డేటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సీఈవో వినాయక్ గాడ్సే తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రానికి ఆర్‌బిఐ శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్‌బీఐ ఓ ప్రకటనలో పేర్కొంది. దేశ, విదేశీ సెక్యూరిటీలపై వడ్డీ, సేవలపై రుసుములు, కమిషన్లు, విదేశీ మారకపు ద్రవ్యం లావాదేవీలపై లాభం, అనుబంధ సంస్థల నుంచి ప్రతిఫలం రూపేణ ఆర్‌బీఐకు ఆదాయం లభిస్తుంది. కరెన్సీ నోట్ల ముద్రణ, డిపాజిట్లు-రుణాలపై వడ్డీల చెల్లింపులు, సిబ్బంది జీతభత్యాలు-పింఛన్లు, కార్యాలయాల నిర్వహణ ఖర్చులు, ఆకస్మిక పరిస్థితులు- తరుగుదలకు కేటాయింపులు వంటి వ్యయాలు ఉంటాయి. ఈ ఆదాయ, వ్యయాల మధ్య తేడానే మిగులు నిధులుగా వ్యవహరిస్తారు. ఈ మిగులు నిధులను కేంద్రానికి ఏటా బదిలీ చేస్తుంది. ఆర్‌బీఐ, ప్రభుత్వ రంగ బ్యాంకుల డివిడెండ్ల రూపంలో ఖజానాకు రూ.3.16 లక్షల కోట్లు సమకూరుతాయని బడ్జెట్‌లో ప్రభుత్వం అంచనా వేసింది.

# కెటిఆర్‌తో ఉమ్మడి జిల్లా నేతల భేటీ

## - సభ్యత్వ నమోదుపై నేతల చర్చ

**నిజామాబాద్,మే 22 :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నివాసంలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు చెందిన నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో ప్రత్యేక సమావేశం అయ్యారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియతో పాటు, పలు అంశాలపై నేతలతో కేటీఆర్ చర్చించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, సురేందర్, బిగాల గణెశిష్‌గుప్తా , హన్మంత్ షిండే తదితరులున్నారు.

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వాలి

- వ్యవసాయాధార పరిశ్రమలకు రుణాలు పెంచాలి
- సంప్రదాయ వ్యవసాయ రునాలకే పరిమితం కారాదు
- బ్యాంకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల సూచన




**హైదరాబాద్,మే 22 :** తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో బ్యాంకులు చురుకైన భాగస్వాములు కావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రజా భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. బ్యాంకర్లు కేవలం సాంప్రదాయ పంట రుణాలకే పరిమితం కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి రుణాల పంపిణీని భారీగా పెంచాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గ్రామీణ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయమని, ఈ అవకాశాన్ని బ్యాంకులు ఉపయోగించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణలో క్రెడిట్-డిపాజిట్ నిష్పత్తి రికార్డు స్థాయిలో 130.78 శాతం నమోదు కావడం గొప్ప విశేషం అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బ్యాంక్ డిపాజిట్లు రూ.9.43 లక్షల కోట్లుగా ఉంటే, అడ్వాన్సులు (రుణాలు) రూ.12.33 లక్షల కోట్లకు చేరాయి. వ్యవసాయ రంగానికి రుణాల పంపిణీలో రాష్ట్రం అద్భుతమైన ప్రగతిని సాధించింది. నిర్ణీత లక్ష్యం కంటే ఎక్కువగా 102 శాతం ప్రగతిని నమోదు చేయడం హర్షణీయం. రాష్ట్రంలో పంట రుణాల పంపిణీ రూ.75,486 కోట్లకు చేరిందని, వ్యవసాయ రంగానికి మొత్తంగా రూ.1.68 లక్షల కోట్ల రుణాలను బ్యాంకులు అందజేశాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రుణ సంస్కృతి తిరిగి పునరుద్ధరించబడింది. ప్రభుత్వ నిర్ణయాల వల్ల బ్యాంకులలో వ్యవసాయ నిరర్థక ఆస్తులు 5.23 శాతం నుంచి 4.71 శాతానికి తగ్గాయి. తెలంగాణలో ఉద్యానవన రంగంతో పాటు ఆయిల్ పామ్ సాగుకు అపారమైన అవకాశాలు ఉన్నాయని మంత్రి అన్నారు. ఈ రంగాలకు బ్యాంకులు పెద్దపీట వేయాలి. పంట నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు వీలుగా గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీలు, సైలోల నిర్మాణానికి బ్యాంకులు ఉదారంగా రుణాలు ఇవ్వాలి. అలాగే రాష్ట్రంలో ఉన్న దాదాపు వెయ్యి రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు తగిన ఆర్థిక మద్దతు అందించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉంది. వ్యవసాయాన్ని ఆధునికీకరించేందుకు, యాంత్రీకరణను ప్రోత్సహించేందుకు గానూ ప్రభుత్వం రూ.147.91 కోట్ల బ్జడెట్‌ను కేటాయించింది. కౌలు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో పంట రుణాలు అందేలా బ్యాంకులు బాధ్యత తీసుకోవాలి. వీటితో పాటూ పర్యావరణ హితమైన సోలార్ వ్యవసాయం, మైక్రో ఇరిగేషన్ పద్ధతులకు రుణ సదుపాయాన్ని గణనీయంగా పెంచాలని మంత్రి తెలిపారు.

# అత్యంత వేడి నగరాలు భారత్‌లోనే...

(మొదటి పేజీ తరువాయి)

ఆ తర్వాత 44డిగ్రీల ఉష్ణోగ్రతతో చంద్రాపూర్, ప్రయాగ్‌రాజ్‌లతో పాటు ఛత్తీస్‌గఢ్, బీహార్, తెలంగాణ, హర్యానా, మధ్యప్రదేశ్‌లలోని పలు నగరాలు నిలిచాయి. అయితే ఈ జాబితాలో సగానికి పైగా నగరాలు ఉత్తరప్రదేశ్ లోనే ఉండటం గమనార్హం. వారణాసి, బందా, బరేలీ, అయోధ్యల్లో మధ్యాహ్నానికి ముందే ఉష్ణోగ్రతలు 42డిగ్రీల నుండి 43 డిగ్రీల మధ్య నమోదయ్యాయి. ఏపి, తెలంగాణల్లో భీమవరం, ఆదిలాబాద్, జగిత్యాలలు ఈ జాబితాలో నిలిచాయి.వాయువ్య, మధ్య భారతదేశ వ్యాప్తంగా వారంరోజుల పాటు తీవ్రమైన వడగాలుల పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరించిన సంగతి తెలిసిందే. దీంతో పలు రాష్ట్రాల్లో రెడ్, ఆరెంజ్ అలర్ట్‌లను జారీ చేసింది.

# రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్,మే 22 :** 24 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో పది రాష్ట్రాల్లోని 24 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. జూన్ 18న రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఈసీ తెలిపింది. జూన్ 1న నోటిఫికేషన్, నామినేషన్ల దాఖలుకు జూన్ 8 చివరి తేదీ. 9న నామినేషన్ల పరిశీలన. నామినేషన్ల ఉపసంహరణకు జూన్ 11 వరకు గడువు తేదీగా ఈసీ ప్రకటించింది. ఎన్నికలు ముగిసిన రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరగనుంది.

# కిడ్నీ మార్పిడి చికిత్సల్లో నిమ్స్ ఘనత

(మొదటి పేజీ తరువాయి)

నిమ్స్ మూడో స్థానంలో నిలిచింది. ఈ అరుదైన మైలురాయిని సాధించి కిడ్నీ బాధితులకు విశేష సేవలు అందించిన నిమ్స్ వైద్య బృందానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ 2,000 మందిలో 1,900 మంది అంటే 95? మంది రాజీవ్ ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా కిడ్నీ మార్పిడి చేయించుకోవటం విశేషం. 2023 జనవరి నుంచి గడిచిన మూడేళ్ల నాలుగు నెలల్లోనే.. 500 కిడ్నీ మార్పిడిలు చేసి నిమ్స్ రికార్డు నెలకొల్పింది.

# ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ వ్యాపారం

(మొదటి పేజీ తరువాయి)

కనీస సౌకర్యాలు ఎడ్యుకేషన్, హౌసింగ్ రావాలని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. 75శాతం ఫార్మా సిటీ ఉండి... మిగతా 25శాతం మిగతావి ఉండాలని అన్నారు. కానీ..75శాతం మిగతా వ్యాపారం చేసి.. కేవలం 25శాతమే ఫార్మా వచ్చేలా చేస్తున్నారని విమర్శించారు. ఇది చట్ట ప్రకారం చెల్లదన్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో కాంగ్రెస్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని మాజీ మంత్రి ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని.. ఫార్మా సిటీని రీస్టోర్ చేస్తామని స్పష్టం చేశారు. 'ఇది నా మాట కాదు.. పార్లమెంట్ చట్టం. ఫార్మా సిటీ వస్తే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని మేము ప్రారంభించాం. మన దగ్గర నుంచి ఒక్క ఫార్మా కంపెనీ బయటికి వెళ్లొద్దని చేశాం. ఇప్పటికే రెండున్నరేళ్లు గడిచిపోయింది. లాస్ట్ వన్ ఇయర్ ఎలక్షన్ ఉంటుంది. రేవంత్ సర్కార్ ఏమీ చేయలేదు. భూములు పంచి పెడితే బ్యాక్ ఎండ్ ఏదో లబ్ది పొందాలని ఎలాన్ చేశారు. ఫార్మా సిటీ అభివృద్ధి చెందితే బీఆర్ఎస్‌కు పేరు వస్తుందని ఇలా చేశారు. ఉన్నది ఉన్నట్టుగా అక్కడ ఫార్మా సిటీనే వస్తుంది' అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# సచివాలయం ఎదుట కల్వకుంట్ల కవిత ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

ధాన్యం ఎండిపోతోందన్నారు. అన్నదాతలను ప్రభుత్వం అరిగోసలు పెడుతోందని ఆరోపించారు. తెలంగాణ రైతుల బాధలు, వారి గోస ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఈ ప్రభుత్వానికి తెలియాలనే నేరుగా సచివాలయం వద్దకు వచ్చి నిరసన తెలుపుతున్నామని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలవుతున్నా.. వ్యవసాయ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కసారి కూడా కనీసం సమీక్ష నిర్వహించకపోవడం రైతుల పట్ల వారికి ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.రాష్ట్రంలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యంతోపాటు, జొన్నలను కూడా తక్షణమే మద్దతు ధరతో పాటు బోనస్ అందించి కొనుగోలు చేయాలని కవిత డిమాండ్ చేశారు. సెక్రటేరియట్ వద్ద ధర్నా సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి భారీగా చేరుకున్నారు. కవితతో పాటు నిరసనలో పాల్గొన్న పార్టీ నాయకులను, కార్యకర్తలను పోలీసులు బలవంతంగా వాహనాల్లోకి ఎక్కించి అరెస్ట్ చేశారు. అనంతరం వారిని ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రైతుల సమస్యలపై తమ పోరాటం ఆగదని, కొనుగోళ్లు పూర్తయ్యే వరకు క్షేత్రస్థాయిలో రైతుల పక్షాన నిలబడతామని ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు.

# సిరిసిల్ల జిల్లాలో విషాద ఘటన.. ఈతకు వెళ్లిన ఇద్దరు విద్యార్థుల దుర్మరణం

**రాజన్న సిరిసిల్ల,మే 22 :** సిరిసిల్ల జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. స్నేహితులతో కలిసి సరదాగా ఈతకు వెళ్లి ఇద్దరు ఇంటర్ విద్యార్థులు మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే.. సిరిసిల్ల పట్టణం శాంతి నగర్‌కు చెందిన ఎదురుగట్ల హరిచరణ్ గౌడ్ (17), వేములవాడ మండలం చీర్లవంచ ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన అల్లం మణికంఠ (17 ), తన స్నేహితులతో కలిసి ఈతకోసం సిరిసిల్ల శివారులోని మానేరు వాగులోని నీటిగుంటలోకి దిగారు. ఈతరాకపో వడంతో మణికంఠ, హరి చరణ్ గౌడ్ నీట మునిగి గల్లంతయ్యారు. భయాందోళనతో తోటి స్నేహి తులు కేకలు వేసి స్థానికులకు సమాచారం అందించారు. అగ్నిమాపక శాఖ అధికారులు, పోలీస్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని మణికంఠ, హరిచరణ్ గౌడ్‌లో మృతదేహాలను వెలికి తీశారు. ఇద్దరు బాలురు మృతి చెందడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. బాధిత కుటుంబా లను బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి పరామర్శించి ఓదార్చారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తంగళ్లపల్లి ఎస్ఐ ఉపేంద్ర చారి తెలిపారు.

# అర్చక తండ్రీ కుమారుల ఆత్మహత్య

**జనగామ,మే 22 :** జనగామ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. అర్చకులుగా పనిచేస్తున్న తండ్రీకుమారులు ఆత్మహత్య చేసుకున్నారు. గణపురం మండలం బండగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అర్చకులుగా విధులు నిర్వహించే వరయోరు లక్ష్మీనరసింహాచార్యులు, ఆయన కుమారుడు పవన్‌కుమార్ ఆచార్యులు బలవన్మరణానికి పాల్పడినట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఆలయ కోనేరులో పడి మృతిచెందినట్లు చెప్పారు. లక్ష్మీనరసింహాచార్యుల భార్య శ్రీదేవి నెల క్రితం అనారోగ్యంతో చనిపోవడం, ఆర్థిక ఇబ్బందులు తదితర కారణాలతో తండ్రీకుమారులు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఘటనాస్థలాన్ని పరిశీలించారు.

## ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవద్దు

- సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ కలెక్టర్‌కు వినతిపత్రం
- డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు భూమి కేటాయిస్తే తామంతా రాజీనామాలకు కూడా సిద్ధపడతాం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్ మే22:**కొంగరకలాన్‌లో జరిగిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' రంగారెడ్డి జిల్లా స్థాయి సమావేశం వేదికగా సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వివాదం చర్చనీయాంశమైంది. కొత్తూరు మండలంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ భూమి కేటాయించొద్దు అని డిమాండ్ చేస్తూ కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి, సీనియర్ నేత, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ఆధ్వర్యంలో మండల సర్పంచులు 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' రంగారెడ్డి జిల్లా స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమక్షంలో స్థానిక ప్రజాప్రతినిధులు తమ నిరసనను గట్టిగా వినిపించారు. అధికారులు ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోకూడదని, ప్రజల అభీష్టమే పరమావధిగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.దీనికి మద్దతుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కలెక్టర్‌తో మాట్లాడుతూ... ప్రజల ప్రయోజనాలను పణంగా పెట్టి డంపింగ్ యార్డ్ కోసం భూమి కేటాయిస్తే తామంతా రాజీనామాలకు కూడా సిద్ధపడతామని హెచ్చరించారు. సిద్ధాపూర్ పరిసర ప్రాంతాల ప్రజల ఆరోగ్య రక్షణ దృష్ట్యా ఈ ప్రతిపాదనను తక్షణమే వెనక్కి తీసుకోవాలని ప్రజాప్రతినిధులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.

## ఆసరా పింఛన్లకు అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి

### -మిడ్జిల్ గ్రామ సర్పంచ్ ఎడ్ల శంకర్ సూచన



**మిడ్జిల్ , మే 22** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఆసరా పింఛన్ల కోసం అర్హులైన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని మిడ్జిల్ గ్రామ సర్పంచ్ ఎడ్ల శంకర్ కోరారు.మిడ్జిల్ గ్రామనికి చెందిన అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, సంబంధిత ధ్రువపత్రాలతో ఈ నెల 30వ తేదీ లోపు గ్రామ పంచాయతీలో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.మరింత సమాచారం కోసం పంచాయతీ కార్యదర్శి సాయన్న ని సంప్రదించాలని గ్రామ సర్పంచ్ ఎడ్ల శంకర్ సూచించారు.

## బాధితుడికి బీకేఆర్ ఫౌండేషన్ ఆర్థిక చేయూత

### దుండిగల్ యువకుడికి సహాయం అందజేసిన బొంగునూరి కిషోర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, మే 22:**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 296వ డివిజన్ దుండిగల్‌కు చెందిన కే. అశోక్ ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయి వైద్య చికిత్స కోసం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రోటోకాల్ అండ్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి బీకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు.
ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. బీకేఆర్ ఫౌండేషన్ ద్వారా ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం మాత్రమే కాకుండా, ఆపదలో ఉన్న ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని తెలిపారు. ప్రజలు, పార్టీ కార్యకర్తలకు తమ ఫౌండేషన్ ద్వారా భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కావలి గణేష్, దొంతి మహేష్, కృష్ణ యాదవ్‌తో పాటు బీకేఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కులగననకు సహకరించాలి మాజీ కౌన్సిలర్ ఉషారాణి



**రంగారెడ్డి జిల్లా** నార్సింగ్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి జన గణన సర్వే ప్రారంభ మైంది జనాభా లెక్కల సేకరణలో భాగంగా బి ఎల్ వో లు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే వివరాలు సేకరిస్తూ లేఅవుట్ మ్యాప్స్ ఆధా రంగా తమకు కేటాయిం చిన ఇండ్లను గుర్తిస్తూ డిజిటల్ మ్యాపింగ్ చేస్తున్నారు . జనాభా లెక్కల సేకరణలో భాగంగా ఇన్యూమరేటర్ విష్ణువర్ధన్ కి కుటుంబ వివరాలు తెలియజేస్తున్న మాజీ కౌన్సిలర్ ఉషారాణి

# ప్లాసెంటా పర్‌క్రెటా గర్భాశయం చీలిక కేసు విజయవంతంగా చికిత్స చేసిన మలక్ పేట్ యశోద హాస్పిటల్ వైద్యబృందం




**చౌటుప్పల్, మే 22 ;**ప్రాణాంతకమైన అరుదైన "ప్లాసెంటా పర్‌క్రెటా"తో గర్భాశయం చీలిక కేసుకు విజయవంతంగా చికిత్స చేసిన యశోద హాస్పిటల్,మలక్ పేట్ వైద్యబృందం"ప్లాసెంటా పర్‌క్రెటా" అనేది అత్యంత అరుదైన మరియు ప్రాణాపాయకరమైన గర్భధారణ సంబంధిత అత్యవసర వైద్య పరిస్థితి. ఈ వ్యాధిలో ప్లాసెంటా గర్భాశయ గోడను దాటి బయటకు పెరిగి గర్భాశయ చీలిక, తీవ్రమైన అంతర్గత రక్తస్రావం, హేమరేజిక్ షాక్, శ్వాసకోశ వైఫల్యం మరియు తల్లి ప్రాణాపాయానికి దారితీసే ప్రమాదం ఉంటుంది.ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో తక్షణ నిర్ధారణ, అత్యవసర శస్త్రచికిత్స, రక్త మార్పిడి, ఐసీయూ పర్యవేక్షణ మరియు బహుళ విభాగాల సమన్వయంతో చికిత్స ఎంతో కీలకం.ఇటీవల 28 వారాలు ం 6 రోజుల గర్భిణి అయిన 27 సంవత్సరాల మహిళ తీవ్రమైన కడుపు నొప్పి, గుండె దడ, వాంతుల భావన, తల తిరగడం మరియు శిశువు కదలికలు తగ్గిపోవడం వంటి సమస్యలతో మలక్ పేట్ యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అత్యవసరంగా చేరారు. ఆసుపత్రికి చేరేసరికి రోగి తీవ్ర రక్తపోటు పడిపోవడం (హేమరేజిక్ షాక్) మరియు శ్వాస సమస్యలతో ప్రమాదకర స్థితిలో ఉన్నారు.
అత్యవసరంగా నిర్వహించిన సీటీ స్కాన్ మరియు ఇతర పరీక్షల్లో:ప్లాసెంటా పర్‌క్రెటా కారణంగా గర్భాశయ చీలిక
పొత్తికడుపులో తీవ్రమైన అంతర్గత రక్తస్రావం (హీమోపెరిటోనియం) గర్భంలోని శిశువు మరణించడం భారీ రక్తనష్టం వల్ల హేమరేజిక్ షాక్ మరియు టైప్-1 రెస్పిరేటరీ ఫెయిల్యూర్ ఉన్నట్లు గుర్తించారు. అత్యాధునిక పరీక్షలు
మల్టీడిసిప్లినరీ వైద్య చికిత్సడా. ఎం.వి. జ్యోత్స్న, కన్సల్టెంట్ ప్రసూతి మరియు స్త్రీల వైద్య నిపుణులు ఆధ్వర్యంలో క్రిటికల్ కేర్, అనస్తీషియా, జనరల్ మెడిసిన్, బ్లడ్ బ్యాంక్ నిపుణుల బృందం అత్యవసర చికిత్స ప్రారంభించింది.రోగిని స్థిరపర డానికి:ఐవీ ఫ్లూయిడ్స్ నోరాడ్రినలిన్ ఇన్ఫ్యూషన్ రక్తం మరియు రక్త ఉత్పత్తుల మార్పిడి ఐసీయూ పర్యవేక్షణ
చేపట్టారు.తర్వాత అత్యవసరంగా:లాపరోటమీ ం మృత శిశువు డెలివరీ ం సర్వికల్ సెర్క్లేజ్ తొలగింపు జనరల్ అనస్తీషియా క్రింద విజయవంతంగా నిర్వహించారు.శస్త్రచికిత్సలో గుర్తించిన అంశాలు శస్త్రచికిత్స సమయంలో:సుమారు 2.5 నుంచి 3 లీటర్ల వరకు అంతర్గత రక్తస్రావం గర్భాశయం ఎడమ భాగంలో 4 ఐ 4 సెం.మీ చీలిక ఆ చీలిక ప్రాంతంలో ప్లాసెంటా గర్భాశయాన్ని దాటి అతుక్కుపోవడం
తీవ్రమైన రక్తస్రావం గుర్తించారు.వైద్యులు గర్భాశయ చీలికను విజయవంతంగా మరమ్మతు చేసి రక్తస్రావాన్ని నియంత్రించారు. శస్త్రచికిత్స సమయంలో పిఆర్బిసి, ఎఫ్ ఎఫ్ పి మరియు ప్లేట్‌లెట్ యూనిట్లు కూడా అందించారు.చికిత్స మరియు ఆసుపత్రి పర్యవేక్షణ అత్యవసర ప్రసూతి మరియు క్రిటికల్ కేర్ చికిత్స వెంటనే ప్రారంభించారు.సీటీ స్కాన్ ద్వారా ప్లాసెంటా పర్‌క్రెటా మరియు గర్భాశయ చీలికను నిర్ధారించారు.హేమరేజిక్ షాక్ మరియు శ్వాస సమస్యలకు ఐసీయూలో చికిత్స అందించారు.అత్యవసర ప్రాణరక్షక శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు.రక్త మార్పిడి మరియు రక్తపోటు స్థిరీకరణ చేపట్టారు.ఐవీ యాంటీ యోటిక్స్, ఆక్సిజన్ సపోర్ట్, నొప్పి నివారణ మందులు మరియు ఇతర సహాయక చికిత్స అందించారు.శస్త్రచికిత్స అనంతరం ఐసీయూలో పర్యవేక్షించారు. రోగి క్రమంగా కోలుకుని స్థిర స్థితికి చేరుకున్నారు.అద్భుతమైన ఫలితంశస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్యం మెరుగు డింది.హేమరేజిక్ షాక్‌ను విజయవంతంగా నియంత్రించారు భారీ అంతర్గత రక్తస్రావాన్ని అడ్డుకున్నారు.రోగి ఆరోగ్య పరిస్థితి స్థిరపడింది.శ్వాస సమస్యలు తగ్గాయి శస్త్రచికిత్స అనంతర కోలిక సాఫీగా కొనసాగింది.రోగిని స్థిర స్థితిలో డిశ్చార్జ్ చేశారు.వైద్యుల అభిప్రాయాలు "ప్లాసెంటా పర్‌క్రెటా వల్ల గర్భాశయ చీలిక ఏర్పడటం అత్యంత ప్రమాదకరమైన అత్యవసర పరిస్థితి. చికిత్స ఆలస్యం అయితే తల్లి ప్రాణాలకు తీవ్రమైన ముప్పు ఏర్పడుతుంది. ఇటువంటి సందర్భాల్లో తక్షణ నిర్ధారణ, అత్యవసర శస్త్రచికిత్స, రక్త మార్పిడి, ఐసీయూ పర్యవేక్షణ మరియు బహుళ విభాగాల సమన్వయంతో చికిత్స చాలా కీలకం.డా. ఎం.వి. జ్యోత్స్న, కన్సల్టెంట్ ఒబెట్రీషియెన్ డ గైనకాలజిస్ట్ , యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మలక్‌పేట్ "తీవ్ర రక్తస్రావం మరియు హేమరేజిక్ షాక్‌తో వచ్చే రోగులకు వెంటనే స్థిరీకరణ, ఐవీ ఫ్లూయిడ్స్, రక్త మార్పిడి, ఆక్సిజన్ సపోర్ట్, నిరంతర ఐసీయూ పర్యవేక్షణ అత్యంత కీలకం శస్త్రచికిత్స ముందు మరియు తర్వాత క్రిటికల్ కేర్ నిర్వహణ రోగి ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషించింది."డా. కలాధర్ ఎస్, సీనియర్ కన్సల్టెంట్ డ హెచ్ఓడీ, క్రిటికల్ కేర్ మెడిసిన్, యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మలక్‌పేట్."అధిక రక్తస్రావంతో కూడిన హైరిస్క్ గర్భధారణ సమస్యల్లో ప్రారంభ దశలోనే సరైన వైద్య పరీక్షలు మరియు విభిన్న విభాగాల సమన్వయం చాలా అవసరం. మెటబాలిక్ అసమతుల్యతల సరిదిద్దడం, ఇన్ఫెక్షన్ పర్యవేక్షణ, సహాయక వైద్య చికిత్సల వల్ల రోగి కోలుకునే అవకాశాలు మెరుగుపడతాయి.డా. గుత్తా శశిధర్ రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్, యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మలక్‌పేట్ ఈ కేసు ప్రాధాన్యత ఈ కేసు ద్వారా అరుదైన ప్రసూతి అత్యవసర పరిస్థితిని తొందరగా గుర్తించడం అధునాతన ఇమేజింగ్ ద్వారా సరైన నిర్ధారణ గర్భాశయ చీలిక మరియు భారీ రక్తస్రావాన్ని విజయవంతంగా నియంత్రించడం
బహుళ విభాగాల సమన్వయంతో ప్రాణరక్షక చికిత్స అందించడం అత్యాధునిక ప్రసూతి మరియు క్రిటికల్ కేర్ సేవల ప్రాముఖ్యత ప్రతిఫలించాయి.యశోదా ఆసుపత్రి యాజమాన్యం స్పందన ఈ కేసు యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్న అత్యాధునిక అత్యవసర ప్రసూతి చికిత్స, క్రిటికల్ కేర్ సదుపాయాలు, రక్త మార్పిడి సేవలు, శస్త్రచికిత్స నైపుణ్యం మరియు ఐసీయూ పర్యవేక్షణ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుంది. ప్లాసెంటా పర్‌క్రెటా వంటి అత్యంత క్లిష్ట మరియు ప్రాణాపాయకర పరిస్థితిని సమయానికి గుర్తించి విజయవంతంగా చికిత్స చేయడం ఆసుపత్రి నైపుణ్యానికి నిదర్శనం. ఆధునిక సాంకేతిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్యులు, అత్యవసర వైద్య సేవలు మరియు సమగ్ర పోస్ట్-ఆపరేటివ్ పర్యవేక్షణ రోగి కోలుకోవడంలో కీలక పాత్ర పోషించాయి.యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం తెలిపిన ప్రకారం,అత్యాధునిక సాంకేతికత, అనుభవజ్ఞులైన నిపుణులు మరియు ఆధారపూర్వక వైద్య విధానాలతో హై రిస్క్ గర్భధారణలు మరియు క్లిష్ట అత్యవసర పరిస్థితులకు అత్యుత్తమ వైద్య సేవలను అందిస్తున్నామని యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మలక్‌పేట్ డైరెక్టర్ శ్రీ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి, మరియు అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో సురక్షితమైన, నాణ్యమైన మరియు సమయోచిత వైద్య సేవలను అందించడంలో తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని వారు స్పష్టం చేశారు.మరిన్ని వివరాల కోసం ఎ. వాసుకిరణ్ రెడ్డి 97057 71230,99499 98378 ఈ నంబర్లను సంప్రదించండి అని తెలిపారు

# సోషల్ మీడియా ఫిర్యాదు ద్వారా కార్మికులకు న్యాయం కల్పించిన ములుగు జిల్లా ఎస్ పి

### అక్రమంగా బంధిస్తున్నారంటూ కార్మిక కుటుంబాల ఆవేదన
### ఘటనా స్థలానికి నేరుగా వెళ్లి న్యాయం చేసిన ఎస్ పి కేకాన్ సుధీర్ రామనాథ్ ఐ పి ఎస్







**ములుగు జిల్లా ప్రతినిధి మే 22(పీపుల్స్ న్యూస్)** ములుగు జిల్లా బండారుపల్లి గ్రామం ఇటుక బట్టీల తయారీ వద్ద గత కొంత కాలంగా పనిచేస్తున్న కార్మికులు తమ యజమాని వేడిస్తున్నారంటు సోషల్ మీడియా ద్వారా అందిన ఫిర్యాదుపై ములుగు జిల్లా ఎస్ పి కేకాన్ సుదీర్ రామ్‌నాథ్ ఐ పి ఎస్ వెంటనే స్పందించి, సంబంధిత ఇటుక బట్టీ పని ప్రదేశానికి స్వయంగా చేరుకొని పరిస్థితిని పరిశీలించారు.బండారుపల్లె ప్రాంతంలోని కేఎంకే బ్రిక్స్ వద్ద పనిచేస్తున్న కార్మికులు, తమ కుటుంబాలను అక్రమంగా నిర్బంధించి తమ సొంత రాష్ట్రానికి వెళ్ళనీయకుండా చేస్తున్నాడనే ఫిర్యాదు అందగా, అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని, ఎస్పీ అక్కడి కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఇటుక బట్టీల యజమానితో మాట్లాడగా వారికీ ఎలాంటి ఇబ్బందులు కలిగించలేదని వారిని వారి సొంత రాష్ట్రానికి వెళ్లేలా వాహనాన్ని సైతం పెట్టానని ఎస్ పి కి విన్నవించాడు.కార్మికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తమ స్వగ్రామాలకు సురక్షితంగా వెళ్లేందుకు ఎస్ పి పూర్తి భరోసా కల్పించారు.ఎస్పీతో ములుగు డీ ఎస్ పి నలువాల రవీందర్, ములుగు ఎస్ఐ ఉపేందర్ కలిసి పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి ములుగు పోలీస్ శాఖ ప్రత్యేక చొరవ

### ధాన్యం రవాణా కోసం స్వచ్ఛందంగా ముందుకొచ్చిన లారీ యజమానులు --- 65 లారీలు అందజేత






**ములుగు జిల్లా ప్రతినిధి మే 22 (పీపుల్స్ న్యూస్):**ములుగు జిల్లాలోని వరి మరియు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని మిల్లులకు తరలించే ప్రక్రియలో కొంతమేర లారీల కొరత ఏర్పడిన నేపథ్యంలో, రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ములుగు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చొరవ తీసుకుంది.రైతులకు మేలు చేకూర్చే ఉద్దేశంతో జిల్లా పోలీస్ అధికారులు వివిధ లారీ యజమానులు, లారీ అసోసియేషన్ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ములుగు జిల్లా పోలీసులు రైతుల ప్రయోజనార్థం చేపట్టిన ఈ మంచి కార్యక్రమానికి తమ వంతు సహకారం అందించేందుకు సిద్ధమని తెలిపిన వివిధ లారీ అసోసియేషన్ ప్రతినిధులు, ధాన్యం రవాణా కోసం స్వచ్ఛందంగా 65 లారీలను అందించేందుకు ముందుకు వచ్చారు.ఈ లారీల ద్వారా కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వ ఉన్న వరి మరియు మొక్కజొన్న ధాన్యాన్ని వేగవంతంగా మిల్లులకు తరలించనున్నారు. దీంతో రైతులు ధాన్యం నిల్వ మరియు రవాణా సమస్యల నుండి ఉపశమనం పొందడంతో పాటు, వారి పంటకు సమయానికి సరైన నిర్వహణ లభించనుంది.రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ధాన్యం రవాణా ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ములుగు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అన్ని విధాల సహకారం అందిస్తుందని అధికారులు తెలిపారు. రైతుల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారంలో ములుగు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.

శనివారం,
మే 23, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక


# హెచ్ఎండీఏ పరిధిలోని భూములకు ఈ-వేలం - ఎకరా కనీస ధర రూ.99 కోట్లు

హైదరాబాద్: మహానగర పరిధిలోని విలువైన భూములను ఆన్‌లైన్‌లో వేలం వేసేందుకు మరోసారి హెచ్ఎండీఏ గురువారం ప్రకటనను జారీ చేసింది. పలు ప్రాంతాల్లో మిగిలిన ప్లాట్లు కొన్ని భూపార్సిళ్లను ఆన్‌లైన్ వేలంలో విక్రయించనున్నట్లు తెలిపింది. ఇందులో భాగంగా షేక్‌పేట్ మండలం హకీంపేట గ్రామంలోని సర్వే నంబరు 102/1లోని 8 ఎకరాల 24 గుంటల భూమిని హెచ్ఎండీఏ అమ్మకం చేయనుంది. ఇక్కడ కనీస ధర రికార్డుస్థాయిలో చూపడం ప్రస్తుతం ఆసక్తిగా మారింది. ఎకరా ధరను ఏకంగా రూ.99 కోట్లుగా కోట్ చేయడం ఇప్పుడు ఆశ్చర్యపరుస్తుంది. మొత్తం 8.24 ఎకరాల భూమి కనీస ధరే దాదాపు రూ.851 కోట్లుగా ఉండేవిధంగా హెచ్ఎండీఏ నిర్ణయించింది. ఈ ఒక్క పార్సిల్ ద్వారానే సమారు రూ.వెయ్యి కోట్ల వరకు ఆదాయం ఆర్జించాలని భావిస్తోంది. ఇంకా తమ పరిధిలోని పలు ప్రాంతాల్లో భూములు, ప్లాట్లను విక్రయించనున్నట్లు హెచ్ఎండీఏ



పేర్కొంది.ఎక్కడెక్కడ భూముల వేలం అంటే. .శంకర్‌పల్లి పరిధిలో మోకిలా లే అవుట్‌లో సర్వే నంబరు 96/ఏలో 100 ప్లాట్లను హెచ్ ఎండీయే విక్రయించనుంది. ఒక్కో ప్లాట్ విస్తీర్ణం 300 నుంచి 500 చదరపు గజాల వరకు ఉం టుంది. కనీస ధర చదరపు గజానికి రూ .50 వేలుగా నిర్ణయించారు.మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బౌరంపేట్‌లో 2,420 చదరపు గజాలు(కనీస ధర రూ.30 వేలు), అదే జిల్లా కుత్బుల్లాపూర్‌లోని సూరారంలో సర్వే నంబరు 694లోని 4840 చదరపు గజాలు(కనీస ధర రూ.60 వేలు), పీర్జాదిగూడలోని సర్వే నంబరు 199లో 2,057 చదరపు గజాలు(కనీస ధర రూ.40 వేలు), ఇదే సర్వే నంబరులో 726 చదరపు గజాలు(చదరపు గజానికి రూ.40 వేలు)గా పేర్కొన్నారు.శేరిలింగంపల్లి మండలం చందానగర్‌లోని సర్వే నంబరు 174లో 484 చదరపు గజాలు (కనీస ధర రూ.60 వేలు), గండిపేట మండలం బైరాగిగూడలో 2,420 చదరపు గజాలు (కనీస ధర రూ.50 వేలు), గండిపేట మండలం నార్సింగిలో సర్వే నంబరు 57లో 5,687 చదరపు గజాలు (కనీస ధర రూ.45 వేలు)గా నిర్ణయించారు.మేడ్చల్-మల్కాజిగిరి ప్రాంతంలోని మేడిపల్లి లే అవుట్‌లో 68 ప్లాట్లను వేలంలో విక్రయించన ున్నారు. ఇందులో కనీసం 231 నుంచి 643 చదరపు గజాల వరకు అందుబాటులో ఉన్నాయి. కనీస ధర చదరపు గజానికి రూ.45 వేలుగా నిర్ణయించారు.భారీగా డాక్యుమెంట్ ఫీజు పెంపు : గతంలో హెచ్?ఎండీఏ పలు ప్రాంతాల్లో భూములు వేలం వేసినప్పుడు ధర భారీగా పెంచి తర్వాత మళ్లీ విరమించుకున్నారు. హెచ్ఎండీఏ భూముల పక్కన ఉన్న తమ భూముల ధరలు పెంచుకునేందుకు కొంతమంది ఇలా వేలం పాటలో పాల్గొని కృత్రిమంగా ధరలు సృష్టిస్తున్నారనే ఆరోపణలు పెద్ద ఎత్తున ఉన్నాయి. దీంతో ఈసారి బిడ్ డాక్యుమెంట్ ఫీజు భారీ స్థాయిలో పెంచారు. ఒకసారి బిడ్ డాక్యుమెంట్(జీఎస్టీతో కలిపి) చెల్లించిన తర్వాత తిరిగి వాపసు చేయడం లాంటివి ఉండవు. రిజిస్ట్రేషన్లు జూన్ 15 నుంచి 27 వరకు, ఆన్‌లైన్‌లో వేలం ప్రక్రియ జూన్ 17 నుంచి 29 వరకు నిర్వహించనున్నట్లు హెచ్ఎండీఏ పేర్కొంది. వివరాల కోసం హెచ్ఎండీఏ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సంబంధిత అధికారులు తెలిపారు.

# డిప్యూటీ కలెక్టర్ నివాసంలో ఏసీబీ సోదాలు.. కేసు నమోదు

హైదరాబాద్, మే 22: మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా డిప్యూటీ కలెక్టర్‌గా గతంలో పని చేసిన వంశీ మోహన్ నివాసంలో ఏసీబీ అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లోని ఆయనకి సంబంధించిన 8 ఇళ్లపై ఏసీబీ అధికారులు ఏకకాలంలో దాడులు చేసి తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో వంశీ మోహన్‌కు సంబంధించి.. రూ.వందల కోట్ల ఆస్తులు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించా రు. అతడిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసును అధికారులు నమోదు చేశారు. పెద్దఎత్తున ప్రభుత్వ ఆస్తులు కాజేసినట్లు వంశీ మోహన్‌పై ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఈ సోదాలు నిర్వహించారు. శేరిలింగంపల్లితో పాటు పలు ప్రాంతాల్లో వంశీ మోహన్ ఆర్డీవోగా పనిచేశారు. అలాగే అబ్దుల్లాపూర్ మెట్, పిగ్లీపురంలో 8 ఎకరాల భూమిని ఆయన కాజేసినట్లు




ఆరోపణలు ఉన్నాయి. సదరు భూమిని తన మామ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించి.. దానిని రియల్టర్‌కు కట్టెబట్టినట్లు విమర్శలు వచ్చాయి.ఇక ఓ రియల్టర్ నుంచి 10 ప్లాట్లు గిఫ్ట్ డీడ్‌ను వంశీ మోహన్ తీసుకున్నట్లు కూడా ఈ సోదాల్లో ఏసీబీ గుర్తించినట్లు తెలుస్తుంది. ఈ ఆదాయానికి మించిన ఆస్తుల వ్యవహారంలో వంశీ మోహన్‌ను ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు.

# తెలంగాణ ఆవిర్భావ వేడుకల బ్రోచర్‌ను ఆవిష్కరించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

హైదరాబాద్ : మలేషియా) తెలంగాణ అసోసియేషన్ , బీఆర్ఎస్ మలేషియా సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 6 న కౌలాలంపూర్‌లో జరిగే తెలం ఓగాణ ఆవిర్భావ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ రామారావు పాల్గొంటున్న కార్యక్రమ బ్రోచర్‌ను మాజీ మంత్రి ,ఎమ్మెల్యే జి .జగదీశ్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా కేసీఆర్ పేరును గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ లేని లోటు రెండున్నర ఏండ్లుగా కనిపిస్తుందని వెల్లడించారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయలేక పోతుందని, కేసీఆర్ ఇచ్చిన పథకాలనూ ఇవ్వలేక పోతుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోయామని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. అమెరికా దేశ చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో గతంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు డల్లాస్‌లో జరిగాయని వివరించారు. దేశంలో బీజేపీ పాలనలో చిన్న పిల్లలకు రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న పిల్లలపై అఘాయిత్యాలు చేస్తున్న నిందితులను పట్టుకునే శక్తి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ఆరోపించారు. ఖరీఫ్ సీజన్ త్వరంలో ప్రారంభమవుతుందని, రైతులకు




విత్తనాలు ,ఎరువులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదని అన్నారు. రేవంత్ రెడ్డి పాత గురువు, చీకటి గురువు చెప్పినట్లు రైతులను వ్యవసాయానికి దూరం చేస్తున్నారని మండిపడ్డారు .రైతాంగాన్ని ముంచి వ్యవసాయ సబ్సిడీలు దోచుకోవాలనే ఆలోచన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదని అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఏం జరిగిన ట్వీట్ చేసే రాహుల్ గాంధీ తెలంగాణలో మైనర్ బాలిక ఘటన పై ఎందుకు ట్వీట్ చేయ లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ ప్రజలకు , మహిళలకు శ్రీరామ రక్ష అని అన్నారు .ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సెల్ ప్రెసిడెంట్ మహేష్ బిగాల, మైటా ప్రెసిడెంట్ తిరుపతి,ఉమెన్స్ వింగ్ సుప్రియ, బీఆర్ఎస్ మలేసియా ప్రెసిడెంట్ చిట్టీ బాబు, శివ, రాష్ట్ర నాయకులు నరసింహ రెడ్డి, నంద్యాల దయాకర్ రెడ్డి, ధర్మేందర్ రెడ్డి, పడాల సతీష్, రవి యాదవ్ పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామన్న హరీష్ రావు.. ఫార్మర్స్ సిటీ తీసుకొస్తామన్న రఘునందన్ రావు

హైదరాబాద్:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాం గ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. తా ము అధికారంలోకి వస్తే.. ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని తేల్చి చెప్పారు. అక్కడ ఫార్మా సిటీ నిర్మించేందుకే కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు ఇచ్చిందని స్పష్టం చేశారు. ఈ విషయంలో డీవియేషన్ ఉంటే రైతుల భూము లను వెనక్కి ఇవ్వాలని పార్లమెంట్ చేసిన చట్టం లో ఉందని హరీష్ రావు వెల్లడించారు. ఈ మధ్య తెలంగాణ హైకోర్టులో ఒక కేసు విషయ ంలో తాము ఫార్మా సిటీని కంటిన్యూ చేస్తున్నా మని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెప్పిందని హరీష్ రావు గుర్తు చేశారు.రేవంత్ రెడ్డి సర్కార్ కేవలం డ్రామా మాత్రమే చేస్తుందని.. అక్కడ ఫార్మా సిటీ వస్తే దానికి అనుబంధంగా కనీస సౌక ర్యాలు ఎడ్యుకేషన్, హౌసింగ్ రావాలని హరీష్ రావు తెలిపారు. 75 శాతం ఫార్మా సిటీ ఉండి.. 25 శాతం మిగతావి ఉండాలని పేర్కొన్నారు. కానీ 75 శాతం వ్యాపారాలు.. కేవలం 25 శాతమే ఫార్మా వచ్చేలా చేస్తున్నారని.. ఇది చట్ట ప్రకారం చెల్లదని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ పేరుతో



కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని వెల్లడించారు. తాము ప్రభుత్వంలోకి వచ్చాక ఫ్యూచర్ సిటీని 100 శాతం రద్దు చేస్తామని తేల్చి చెప్పారు. తిరిగి ఫార్మా సిటీని రీస్టోర్ చేస్తామని.. ఇది తన మాట కాదని.. పార్లమెంట్ చట్టమని హరీష్ రావు తెలిపారు. ఫార్మా సిటీ వస్తే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించినట్లు వెల్లడించారు. మన దగ్గర నుంచి ఒక్క ఫార్మా కంపెనీ బయటికి వెళ్లొద్దని చేశామని.. అయితే ఇప్పటికే రెండున్న రేళ్లు గడిచిపోయిందని.. చివరి సంవత్సరం ఎన్నికలు ఉంటాయని పేర్కొన్నారు.అప్పుడు రేవంత్ సర్కార్ ఏమీ చేయలేదని.. భూములు పంచి పెట్టి బ్యాక్ ఎండ్ ఏదో లబ్ది పొందాలని ప్లాన్ చేశారని హరీష్ రావు ఆరోపించారు. ఫార్మా సిటీ అభివృద్ధి చెందితే బీఆర్ఎస్ పార్టీకి పేరు వస్తుందనే ఇలా చేశారని హరీష్ రావు వెల్లడించారు. వాళ్లు ఏం చేసినా నడవదని.. నిలబడదని.. ఉన్నది ఉన్నట్టుగా అక్కడ ఫార్మా సిటీనే వస్తుందని హరీష్ రావు తేల్చి చెప్పారు.రఘునందన్ రావు కౌంటర్ఇక ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని హరీష్ రావు చేసిన ప్రకటనపై మెదక్ ఎంపీ, బీజేపీ నేత మాధవనేని రఘునందన్ రావు తీవ్రంగా మండిపడ్డారు. అది ఫార్మా సిటీ, ఫ్యూచర్ సిటీ కాదని.. అసలైన ఫార్మర్స్ సిటీ అని పేర్కొన్నారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ.. అక్కడ ఒక్క కంపెనీని ఎందుకు పూర్తి చేయలేకపోయిం దని ప్రశ్నించారు. పెట్టుబడులు, యువతకు ఉద్యోగాలు వస్తాయనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం గతంలో పర్యావరణ అనుమతులు ఇచ్చిందని తేల్చి చెప్పారు.తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ప్రాంతాన్ని మొదట ఫార్మర్స్ సిటీగా.. ఆ తర్వాతే ఫార్మా సిటీ, ఫ్యూచర్ సిటీగా తీర్చిదిద్దుతామని రఘునందన్ రావు స్పష్టం చేశారు. ఫార్మా సిటీకి రైతులు ఇచ్చిన భూములను కాంగ్రెస్ పార్టీ.. ల్యాండ్ పూలింగ్ కింద మార్చుతోందని వస్తున్న ఆరోపణల వేళ.. ఫ్యూచర్ సిటీ రద్దు చేసి ఫార్మాసిటీ తీసుకువస్తామని బీఆర్ఎస్ చెబుతుండగా.. ఇప్పుడు ఫార్మర్స్ సిటీ అంటూ సరికొత్త నినాదాన్ని తెరపైకి తీసుకొచ్చింది.

# జనగణన : కొండలు, గుట్టలు, వాగులు దాటి - 18 కిలోమీటర్లు నడిచి

ములుగు :తెలంగాణ సరిహద్దు ప్రాంతం ములుగు జిల్లాలోని దట్టమైన కర్రెగుట్టల్లో కొండలు, గుట్టలు, వాగులు, వంకలు దాటి ఎన్యుమ రేటర్లు 18 కిలో మీటర్లు కాలినడకన వెళ్లి జనగణన చేశారు. వాజేడు మండలంలోని పెనుగోలు ఊరుకు వెళ్లాలంటే కాలినడక తప్ప ఎలాంటి రోడ్డు, రహదారి, రవాణా సదుపాయాలు లేవు. మూడు కొండలు, మూడు వాగులు దాటి తప్పకుండా వెళ్లాల్సిందే.ప్రస్తుతం జనగణన మొదటి విడత లెక్కింపు ప్రక్రియ జరుగుతోంది. ఎన్యుమరేటర్ సోడి రాంబాబు, సూపర్‌వైజర్ నూనావత్ శ్రీకాంత్ గురువారం ఉదయం నడుచుకుంటూ బయలుదేరి వెళ్లారు. ఆ పెనుగోలు గ్రామంలోని పది కుటుంబాల్లోని 32 మంది వివరాలను సేకరించి నమోదు చేశారు. రాత్రి సుమారు 9 గంటల ప్రాంతంలో తిరిగి ములుగు మండల కేంద్రానికి సురక్షితంగా చేరుకున్నారు.జూన్ 9వ తేదీ వరకు డెడ్‌లైన్ : జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం మొదటి విడత ఇళ్ల లెక్కింపు, మ్యాపింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నెల 11న కార్పొరేషన్లలో డివిజన్లు, మున్సిపాలిటీల్లో వార్డుల వారీగా ప్రక్రియ ప్రారంభించారు. ఈ



ప్రక్రియ జూన్ 9వ తేదీ వరకు పూర్తి కావాల్సి ఉంటుంది. జనగణనలో భాగంగా ఎన్యుమరేటర్లు మొదటి నాలుగైదు రోజులు ఇంటి నంబర్లు, సరిహద్దులను గుర్తిస్తున్నారు. ఆ తర్వాత నుంచి ప్రతి ఇల్లు తిరుగుతూ వివరాలను మొబైల్ యాప్‌లో ఎంటర్ చేస్తున్నారు. ఒక్కో డివిజన్‌లో ఆరు నుంచి 9 మంది ఎన్యుమరేటర్లు డ్యూటీలు నిర్వర్తిస్తున్నారు. ఉదయం, సాయంత్రం గణన : రాష్ట్రంలో మండుతున్న ఎండలు, విపరీతమైన వేడిగాలులతో జనగణన చేసే ఎన్యుమరేటర్లకు ఇబ్బందులు మాత్రం తప్పడం లేదు. ఉదయం, సాయంత్రం వేళలో జనాభా లెక్కలు చేసేందుకు ప్రతి ఇల్లు తిరుగుతున్నారు. సుమారు 25 శాతం మేర వివరాలను నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఈ ప్రక్రియకు మరో 15 రోజుల వ్యవధి మాత్రమే ఉండటంతో అత్యధిక ఇళ్లను తిరిగేందుకు అధికార యంత్రాంగం ప్రణాళి కలు చేసుకుంటోంది. పర్యవేక్షకులు కూడా వారి వెంటే వస్తున్నారు.ఇంటి నంబర్లు లేకపోవ డంతో అయోమయం : కొన్ని ప్రాంతాల్లో ఇంటి నంబర్లు కనిపించకపోవడంతో ఎన్యుమరేటర్లు అవస్థలు పడుతున్నారు. కొన్ని చోట్ల పాత, కొత్త ఇంటి నంబర్లు రాసి ఉండటంతో కన్?ఫ్యూజ్? అవుతున్నారు. ఇంటి యజమానులను అడిగినా వివరాలు ఇవ్వడానికి వారు ఆసక్తి చూపడం లేదంటున్నారని చెబుతున్నారు. మరికొందరు రేపు, మాపు అంటూ తిప్పుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాంతో ఇంటి వివరాలను నమోదు చేసుకోవడానికి ఎక్కువ సమయం పడుతుండగా రోజు వారీ లక్ష్యం గణనీయంగా తగ్గుతుంది.వివరాలు ఇస్తే త్వరగా పూర్తి : ఎన్యూమరేటర్లకు కొంతమంది ఇంటి యజమానులు ఏ మాత్రం సహకరించడం లేదు. మొత్తం ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉండగా అవన్నీ ఎందుకంటూ వారినే లక్ష్యంగా చేసుకుని నిలదీస్తున్నారు. సమాధానాలు నమోదు చేసుకోవడానికి సిబ్బందికి నానా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సెల్ఫ్ ఎన్యురేట్ చేసుకున్న వారు ఐడీ నంబర్? చెబుతుండటంతో కొద్ది నిమిషాల్లో ప్రక్రియ పూర్తవుతోంది. జనాభాతోపాటు వారి ఆర్థిక స్థితిగతులను కూడా పక్కాగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఇంటింటా తిరిగే ఎన్యుమరేషన్ సిబ్బందికి వివరాలు అందించి సహకరించాలని సెన్సస్ ఉన్నతాధికారులు కోరుతున్నారు.12 లక్షల ఇళ్లు జాబితాలోకి : తెలంగాణలో ఇప్పటి వరకు 12.62 లక్షల ఇళ్లను లిస్టింగ్ చేసి, వాటిలోని 50 లక్షల మంది కుటుంబ సభ్యుల పేర్ల సంఖ్యను నమోదు చేసుకున్నట్లుగా జనాభా లెక్కల అధికారులు చెబుతున్నారు. ఆయా ఇళ్లలో ప్రస్తుతానికి కుటుంబ పెద్ద పేరు, మిగతా సభ్యుల సంఖ్యను మాత్రమే నమోదు చేసుకుంటున్నట్లుగా సిబ్బంది వివరించారు.

# పేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ సర్కార్




నల్లగొండ : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుందని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆరోపించారు. నల్లగొండ జిల్లా హాలియా పట్టణంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో పూర్తయిన హాస్పిటల్‌ను కూడా ప్రారంభించలేని అసమర్థ ప్రభుత్వమని విరుచుకుపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వంలో నిధులు మంజూరై పనులు 30 పడకల ఆసుపత్రి ప్రారంభించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.హాస్పిటల్ ప్రారంభమైతే వైద్యం చేయించుకోవడానికి రోజుకు వందలాదిగా రోగులు వచ్చే పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు. 30 పడకల సౌకర్యం అందుబాటులోకి తీసుకొని రాకపోవడంతో చుట్టుపక్కల ఐదు మండలాల ప్రజలు ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన హాస్పిటల్‌కు కేసీఆర్ పేరు ఉంటుందనే అక్కసుతో లేదని విమర్శించారు.స్థానిక ఎమ్మెల్యే ఒక్కసారి కూడా హాస్పిటల్‌ను సందర్శించిన పాపాన పోలేదని మండిపడ్డారు. నియోజకవర్గ ప్రజల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లడంలో పూర్తిగా విఫలమయ్యారని వెల్లడిం చారు.తక్షణమే 10, 15 రోజుల్లో హాస్పిటల్‌ను ప్రజలకు అంకితం చేయాలని, డాక్టర్లు, సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు.


# ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి



తాండూర్ : వరి ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ ఆదేశించారు. శుక్రవారం తాండూర్ మండల కేంద్రంలోని కార్తికేయ రైస్ మిల్లును తాండూర్ తహసీల్దార్ జ్యోత్స్న తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుంచి నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. వరి కొనుగోలు కేంద్రాల నుంచి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని అధికారులను కోరారు.గోదాములకు తరలించిన వరి ధాన్యాన్ని నిబంధనల ప్రకారం నిలువ చేయాలని, తదుపరి ఆదేశాలు ప్రకారం తరలించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. సబ్ కలెక్టర్ వెంట ఆర్ఐ బొలిశెట్టి పద్మజా, రెవిన్యూ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# తెలంగాణలో భారీగా ఉద్యోగాల భర్తీ.. ఏకంగా 15,982 పోస్టులు,

హైదరాబాద్:తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో నిరుద్యోగులైన మహిళలకు ముఖ్యగమనిక.. త్వరలోనే భారీగా ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ప్రారంభంకానుంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో భారీగా ఉద్యోగలను భర్తీ చేయనున్నారు.. మొత్తం 15,982 పోస్టులను భర్తీ చేసేందుకు కసరత్తు జరుగుతోంది. కలెక్టర్ల ఆధ్వర్యంలో ఈ పోస్టుల భర్తీకి ఈ ఏడాదిలోనే నోటిఫికేషన్ జారీ చేయనునున్నారు. అంగన్‌వా డీలలో కొంతమందికి ప్రమోషన్లు, మరికొందరు రిటైర్ అవుతున్నారు. ఈ మేరకు 2025-2026నాటికి ఉన్న ఖాళీలను పరిగణలోకి తీసుకుంటున్నారు. 2025-26 ఏడాది నాటికి పదోన్నతులు, పదవీ విరమణతో ఏర్పడిన ఖాళీలను పరిగణనలోకి తీసుకున్నారు. కొత్తగా ఏర్పడిన 708




ఉద్యోగాలను కూడా కలిపి 15,982 పోస్టులు భర్తీ చేయనున్నారు. వీటిలో హెల్పర్స్ పోస్టులు 12,882 ఉన్నాయి.. టీచర్ పోస్టులు 3,100 ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 35,781 అంగన్‌వాడీ కేంద్రాలు ఉంటే.. సుమారు 71,562 మంది పనిచేసున్నారు. వీరిలో టీచర్లు, వర్కర్లు ఉన్నారు.. అంగన్‌వాడీలలో గత మూడేళ్లుగా పదవీ విరమణ, సిబ్బందికి సూపర్‌వైజర్లుగా ప్రమోషన్లు వచ్చాయి. కొంతమందికి వేరే శాఖలలో శాశ్వత ఉద్యోగాలు రావడంతో ఖాళీలు వచ్చాయి. అంగన్‌వాడీ కేంద్రాల్లో 22.33శాతం పోస్టులు ఖాళీ అయ్యాయి. త్వరలో శిశు సంక్షేమ శాఖ విద్యార్హతలు, నియామక విధానంపై క్లారిటీ ఇవ్వనుంది. ముందుగా అంగన్‌వాడీలలో కొత్త నియామక విధానానికి ఆమోదం తెలిపి.. ఆ తర్వాత జిల్లాల వారీగా నోటిఫికేషన్లు విడుద చేయను న్నారు. అంగన్‌వాడీల్లో ఉద్యోగాలు భర్తీ చేయ డంతో పాటుగా 9వేల కేంద్రాలకు కరెంట్ కనెక్ష న్లు, 7,700 వేల కేంద్రాలకు మరుగుదొడ్డి, మరో 5 వేల అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆర్వో ప్లాం ట్లు, ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తారు. 3,300 కేంద్రాలకు తాగునీటి సదుపాయం కల్పించనున్నారు. వెయ్యి కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించనున్నారు. మొత్తం మీద తెలంగాణ సర్కార్ ఈ ఏడాది అంగన్‌వాడీల్లో ఉద్యోగాలను -మహిళలకు ఇది చక్కనైన అవకాశం.. త్వరలోనే ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేయనుంది. రాష్ట్రంలో ఈసారి ఏకంగా 15,982 అంగన్‌వాడీ కేంద్రాల్లో పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

## ట్రైన్‌లో ప్రయాణించి.. ఆపై సైకిల్ తొక్కిన మంత్రి నిమ్మల రామానాయుడు



**అమరావతి, మే 22:** రెండో వారం 'నో వెహికల్ డే' సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు రైలులో ప్రయాణించారు. (శుక్రవారం) పాలకొల్లు నుంచి ట్రైన్‌లో సాధారణ ప్రయాణికులతో కలిసి విజయవాడకు మంత్రి చేరుకున్నారు. రామవరప్పాడు రైల్వే స్టేషన్ నుంచి మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయం వరకు సైకిల్‌పై వెళ్లారు. వరుసగా రెండో వారం కూడా నో వెహికల్ డే సందర్భంగా సుమారు 18 కిలోమీటర్ల మేర మంత్రి నిమ్మల సైకిల్ తొక్కారు. తాడేపల్లి దగ్గర నిమ్మలకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ స్వాగతం పలికారు. ఒకే సైకిల్‌పై ఇద్దరూ కూడా పార్టీ కార్యాలయానికి వెళ్లారు. జగన్ ఒక పిచ్చి తుగ్లక్ అంటూ మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు. పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. జగన్ మావిగన్ అంటే కూటమి భయపడటం లేదని.. ప్రజలే భయపడుతున్నారని తెలిపారు. అధికారం కోసం జగన్ ఎంతకైనా తెగిస్తారని మండిపడ్డారు. హత్యా రాజకీయాలు జగన్‌కు అలవాటన్నారు. అమరావతిలో జరుగుతున్న పనులు చూసి వైసీపీ అధినేతకు భయం మొదలైందని.. అందుకే అమరావతిపై విషం కక్కుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ మళ్లీ సీఎం అయితే పొట్టేలు తలల స్థానంలో ప్రజల తలలు నరుకుతారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌కు 11 సీట్లు కూడా రావని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

## విశాఖ, మంగళగిరి – తాడేపల్లిలో మౌలిక సదుపాయాల కల్పన రూ.1,990 కోట్ల నిధులు

**విశాఖ:** రాష్ట్రంలోని ప్రధాన నగరాలైన విశాఖ, మంగళగిరి – తాడేపల్లిలో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రం పచ్చజెండా ఊపింది. 'అర్బన్ ఛాలెంజ్ ఫండ్' కింద రాష్ట్రంలో 19వందల 90 కోట్ల వ్యయంతో 4 ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఈ నిధులతో విశాఖకు 24/7 తాగునీటి సరఫరా, మంగళగిరి – తాడేపల్లిలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థలను ఆధునీకరించనున్నారు. రాష్ట్ర పురపాలకశాఖ ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రజలకు అత్యుత్తమ సేవలను అందించేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది. నగరపాలక సంస్థలపై ప్రాజెక్టులు దృష్టి: రాష్ట్ర పట్టణాభివృద్ధిలో సరికొత్త అధ్యాయం మొదలైంది. కేంద్రం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద 19వందల 90కోట్ల 83 లక్షల విలువైన ప్రాజెక్టులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో భాగంగా కేంద్రం 497.71 కోట్ల నిధులు మంజూరు చేసింది. మిగిలిన మొత్తాన్ని మున్సిపల్ బాండ్లు, ఆర్థిక సంస్థల ద్వారా



సమకూర్చుకోనున్నారు. ప్రధానంగా విశాఖ, మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థలపై ఈ ప్రాజెక్టులు దృష్టి సారించాయి. మధురవాడలో యూజీడీ, 24 గంటల తాగునీటి సరఫరా, విశాఖ బల్క్ వాటర్ సిస్టమ్ పునరుద్ధరణ, మంగళగిరి –తాడేపల్లిలో యూజీడీ వ్యవస్థల ఏర్పాటుకు ఈ నిధులను కేటాయించారు. పారిశుద్ధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం: ఐటీ, పారిశ్రామిక హబ్‌గా ఎదుగుతున్న విశాఖలో తాగునీటి ఎద్దడిని తీర్చేలా రోజూ 24 గంటల సరఫరా ప్రాజె క్టును చేపట్టనున్నారు. ఇందులో భాగంగా అత్యాధునిక అల్ట్రాసోనిక్ మీటర్లు, రిమోట్ వాల్వ్ ఆపరేషన్, డిజిటల్ బిల్లింగ్ వ్యవస్థలను అందుబాటులోకి తేనున్నారు. దీనివల్ల 131 బల్క్ మరియు వేలాది సెమీ బల్క్ కనెక్షన్లకు మెరుగైన సేవలందుతాయి. విశాఖ మధురవాడలో 5నుంచి 8 వార్డులను కవర్ చేస్తూ సమగ్ర భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థను నిర్మించనున్నారు. తద్వారా ఆ ప్రాంతంలో పారిశుద్ధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడనున్నాయి. 303 కిలోమీటర్ల పొడవైన నెట్‌వర్క్: ఇళ్లకు మేలు చేసే యూజీడీ వ్యవస్థ ఇక రాజధాని ప్రాంతానికి ఆనుకుని ఉన్న మంగళగిరి–తాడేపల్లిలో సుమారు 33 వేల ఇళ్లకు మేలు చేసేలా భారీ యూజీడీ వ్యవస్థ రాబోతోంది. 303 కిలోమీటర్ల పొడవైన నెట్‌వర్క్‌తో పాటు రోజూ 26.68 మిలియన్ లీటర్ల మురుగునీటిని శుద్ధి చేసే సామర్థ్యం కలిగిన 6 ఎస్టీపీ లను నిర్మించడం ఈ ప్రాజెక్టు ప్రత్యేకత. ఈ 4 ప్రాజెక్టులే కాకుండా రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా రహదారులు, డ్రైనేజీ, ఘన వ్యర్థాల నిర్వహణ, వీధి దీపాల వంటి మౌలిక వసతుల కోసం 14 వేల కోట్ల అంచనాతో మరిన్ని ప్రాజెక్టులను ప్రతిపాదించారు. వీటిలో 25 శాతం కేంద్రం, మిగిలిన 75 శాతం మున్సిపల్ బాండ్ల ద్వారా సేకరించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ వ్యూహం. పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పన ద్వారా స్థానిక ప్రజల అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టులు సాగుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో చేపట్టిన ఈ పనులు భవిష్యత్తులో నగరాలను మరింత సుస్థిరమైన ఆధునిక పట్టణాలుగా మలచనున్నాయి.

## మంత్రి లోకేష్, చిదంబరం మధ్య ట్వీట్ వార్

**అమరావతి, మే 22:**
దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశం హీట్ పెంచింది. కేంద్రం జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని కొందరు వాదిస్తున్నారు. కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం డీలిమిటేషన్‌పై ఏపీ మంత్రి నారా లోకేష్ ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూపై స్పందిస్తూ ట్వీట్ చేశారు. నియోజకవర్గాల పునర్విభజన అంశం గురించి కొన్ని లెక్కలు చెప్పుకొచ్చారు. చిదంబరం ట్వీట్‌కు మంత్రి లోకేష్ కూడా కౌంటర్ ఇచ్చారు. సోషల్ మీడియాలో వీరిద్దరి మధ్య ట్వీట్ వార్ చర్చనీయాంశంగా మారింది.'నా యువ మిత్రుడు, ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ డీలిమిటేషన్ గురించి మాట్లాడే ముందు లెక్కలు సరిచూసుకోవాలి. ప్రతిపక్ష పార్టీలు రాజ్యాంగ సవరణ బిల్లును వ్యతిరేకించి ఓడించాయి.. ఎందుకంటే ఆర్టికల్ 81ని ఎలాంటి మార్పు లేకుండా వర్తింపజేస్తే.. ఐదు దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభలో ప్రాతినిధ్యం పరంగా నష్టం జరుగుతుందని లెక్కలు చెబుతున్నాయి. దీనివల్ల కొన్ని ఉత్తర భారతంలోని రాష్ట్రాలు లాభపడతాయి. ప్రతి రాష్ట్రానికి లోక్‌సభలో ప్రాతినిధ్యాన్ని 50% పెంచడం ద్వారా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఈ విషయాలన్ని కప్పిపుచ్చడానికి ప్రయత్నించింది. కానీ కేంద్రానిది ఒక భ్రమ అని బయటపడింది. లోక్‌సభలో ఆంధ్రప్రదేశ్ ప్రాతినిధ్యాన్ని ప్రస్తుత 25 సీట్ల స్థాయిలో తీసుకున్నా లేదా 38 సీట్లకు పెంచినా.. ఆర్టికల్ 81ని ఎలాంటి మార్పు లేకుండా వర్తింపజేస్తే.. ఆంధ్రప్రదేశ్‌కు లోక్‌సభలో ప్రాతినిధ్యం తగ్గిపోతుంది. దయచేసి మంత్రి నారా లోకేష్ మరోసారి లెక్కలు సరిచూసుకోవాలని కోరుతున్నాను' అంటూ ట్వీట్ చేశారు.'గౌరవనీయులైన చిదంబరం గారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 81 ప్రకారం.. 1971 జనాభా లెక్కల ఆధారంగా లోక్‌సభలోని సీట్ల కేటాయింపు స్తంభించిపోయింది. 2026 తర్వాత నిర్వహించే మొదటి జనాభా లెక్కల తర్వాత ఈ రాజ్యాంగపరమైన ఫ్రీజు ముగుస్తుంది. ఈ ఫ్రీజ్ ఎత్తివేసిన తర్వాత, నియోజకవర్గాల పునర్విభజన అనివార్యమవుతుంది. దీనివల్ల, ఉత్తర రాష్ట్రాలతో పోలిస్తే, మినహాయింపు లేకుండా ప్రతి దక్షిణ భారత రాష్ట్రాలు ప్రాతినిధ్యాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. మేము లేవనెత్తుతున్న అంశాలివే అని గుర్తించాలి. డీలిమిటేషన్ బిల్లు, అన్ని రాష్ట్రాలకు పార్లమెంటరీ సీట్లను దామాషా ప్రకారం పెంచడం ద్వారా ఎన్డీఏ ఈ సమస్యను పరిష్కరించాలని ప్రయత్నించింది' అన్నారు.'ని స్సందేహంగా, మీలాంటి విశిష్ట న్యాయ నిపుణుడికి ఈ రాజ్యాంగపరమైన పరిస్థితుల గురించి పూర్తిగా తెలిసి ఉంటుంది. ఇది ఒక ముఖ్యమైన ప్రశ్నను లేవనెత్తుతుంది: పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ డీలిమిటేషన్ బిల్లును ఎందుకు వ్యతిరేకించింది? ఇది దక్షిణ భారతదేశ దీర్ఘకాలిక ప్రయోజనాలను పణంగా పెట్టి చేసిన రాజకీయ నిర్ణయమా? కాంగ్రెస్ పార్టీ ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. ప్రస్తుతం ఉన్న ఆర్టికల్ 81 ప్రకారం, 2026 జనాభా లెక్కల తర్వాత ఏమి జరుగుతుంది? ఉత్తర భారతదేశంతో పోలిస్తే దక్షిణ భారతదేశం ప్రాతినిధ్యాన్ని కోల్పోదా? నిజంగానే అలా అయితే.. సరిగ్గా అలాంటి పర్యవసానాన్ని నివారించడానికి ఉద్దేశించిన రాజ్యాంగ యంత్రాంగాన్ని ఎందుకు వ్యతిరేకించాలి?' అని ప్రశ్నించారు.



## పూర్తి ఉచితంగా హోం గార్డులకు ఆరోగ్య బీమా సదుపాయం



**విశాఖపట్నం, మే 22:** విశాఖలో హోంగార్డు ఆరోగ్య బీమా సహాయ కేంద్రం (శుక్రవారం) ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొని కేంద్రాన్ని ప్రారంభించారు. దేశంలోనే మొదటిసారిగా హోంగార్డులకు ప్రత్యేక ఆరోగ్య బీమా సౌకర్యాన్ని ప్రభుత్వం అందిస్తోంది. సుమారు రూ.33 లక్షలు వరకు ఆరోగ్య బీమా కవరేజ్‌ను పొందవచ్చు. హోం మంత్రి అనిత ప్రోత్సాహం తో మొదటి విడతగా 975 మంది హోంగార్డు లకు ఆరోగ్య బీమా అందించనున్నారు. ఈ బీమా పథకం కింద భర్త, భార్య, ఇద్దరు పిల్లల వరకు కవరేజ్ ఉంటుంది. ఈ సందర్భంగా హోం మినిస్టర్ అనిత మాట్లాడుతూ.. పోలీసు వారికి వర్తించే ఆరోగ్య భద్రత.. హోంగార్డులకు వర్తించకపోవడం, వారి వేతనాలు తక్కువగా ఉండటం వంటి సమస్యలను దృష్టిలో ఉంచి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఏడాది రూ.3 లక్షల నుంచి రూ.33 లక్షల వరకు ఆరోగ్య బీమా సౌకర్యం అందుబాటులో ఉంటుందని ప్రకటించారు. దీని ద్వారా సుమారు 3,140 మంది లబ్ధి పొందనున్నారని తెలిపారు. హోంగార్డుల నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పూర్తి ఉచితంగా ఈ బీమా సదుపాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. విధుల్లో మరణించిన హోంగార్డుల కుటుంబాలకు తిరిగి ఉద్యోగం కల్పించే పరిస్థితి లేనందున.. ఆ కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా ఈ ఆరోగ్య బీమా ఎంతో సహాయపడుతుందని హోం మంత్రి అనిత వివరించారు.

## తండ్రి మరణాన్ని కూడా రాజకీయాలకు వాడుకోవడం బాధాకరం?

**అమరావతి, మే 22:**



వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజకీయ లబ్ధి కోసం ఎంతటి నీచానికైనా దిగుతారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సొంత తండ్రి మరణాన్ని సైతం రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం జగన్‌కే చెల్లిందని, ఆయన వైఖరి అత్యంత బాధాకరమని విమర్శించారు. అమరావతిలో జరిగిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. జగన్ గత ఐదేళ్ల పాలనపై, ఆయన రాజకీయ శైలిపై నిప్పులు చెరిగారు. మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. 'తండ్రి చావును కూడా రాజకీయ ప్రయోజనాలకు జగన్ వాడుకోవటం బాధాకరం. 5ఏళ్లు సీఎంగా ఉండి తండ్రి, బాబాయ్ హత్యపై అనుమానాలు ఎందుకు నివృత్తి చేయలేదు. అధికాకంలో ఉన్నప్పుడు అహంకారంతో వ్యవహరించి, ఇప్పుడు అధికారం పోయేసరికి ప్రజల్లో సానుభూతి కోసం 'బీద ఏడుపులు' ఏడవడం జగన్‌కే చెల్లింది. ప్రజల్లో సానుభూతి పొందే ఆలోచనలు విరమించుకుని, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యమైతే జగన్ కే మంచిది. జగన్ పరిపాలన, అరాచకాలను అసహ్యించుకునే.. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పారు. చంద్రబాబు నిర్ణయాలు నేటి తరంతో పాటు భవిష్యత్తు తరాలకూ ఉపయోగపడేలా ఉంటాయి. మూడు రాజధానులంటూ ప్రజల్లో తిరస్కరణకు గురయ్యారు.. ఇప్పుడు అమరావతి అభివృద్ధి చూసి ఓర్వలేక మావిగన్ అంటూ వితండవాదం చేస్తున్నారు. రాష్ట్రానికి, రాష్ట్రప్రజలకూ నష్టం చేసే నిలకడలేని జగన్ మాటలను ఎవరూ విశ్వసించరు' అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు.

## ఉపాధి కల్పన మా బ్రాండ్ గొడ్డలి జగన్ బ్రాండ్

**కడప జిల్లా :** డబుల్ ఇంజిన్ సర్కారు పవర్ ఎలా ఉంటుందో జమ్మలమడుగుకు వచ్చిన సోలార్ పరిశ్రమే నిదర్శనమని మంత్రి నారా లోకేశ్ అన్నారు. మిగిలిన నియోజకవర్గాలు మాకో పరిశ్రమ కావాలని అడుగుతుంటే జమ్మలమడుగును వెతుక్కుంటూ కంపెనీలు వస్తున్నాయని గుర్తు చేశారు. కడప జిల్లా కొండాపురం మండలం టి.కోడూరులో నిర్మించిన 600 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను మంత్రులు గొట్టిపాటి రవి, సవిత, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. రూ.2,400 కోట్ల వ్యయంతో ప్లాంట్లు నిర్మించిన సుఖ్ బీర్ ఆగ్రో ఎనర్జీ లిమిటెడ్ సంస్థను అభినందించారు. పరిశ్రమకు భూములిచ్చిన రైతుల త్యాగాలను మరిచిపోమని స్పష్టం చేశారు. యువతకు ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. వైఎస్సార్సీపీ అధ్యక్షుడు జగన్ తీరుపై లోకేశ్ సెటైర్లు వేశారు. రాయలసీమను రతనాల సీమగా మార్చడమే తమ అజెండా అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ ఛార్జీలు తగ్గించే దిశగా గొట్టిపాటి కృషి చేస్తున్నారని తెలిపారు."11 నెలల్లో ప్రాజెక్టు సాధించడం వెనుక రైతుల త్యాగం ఉంది. ఆంధ్ర రాష్ట్రం మొత్తం జమ్మలమడుగు వైపు చూస్తోంది. ఈ ప్రాంతానికి అనేక



పరిశ్రమలు వస్తున్నాయి. ఉపాధి కల్పన చంద్రబాబు వల్ల మాత్రమే సాధ్యం. ఉపాధి కల్పన మా బ్రాండు, గొడ్డలి జగన్ బ్రాండు. విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనమిక్ రీజియన్లు నిర్మిస్తున్నాం. తిరుపతికి రాయల్ ఎన్‌ఫీల్డ్, ఫైటర్ జెట్ కంపెనీలు వస్తున్నాయి. గత పాలకులు కంపెనీలను తరిమేశారు. మీరు ఎలాంటి భరోసా ఇస్తారని ప్రశ్నించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసి చూపిస్తామని హామీ ఇచ్చాం. విధ్వంసం చేయడం నిమిషం పని, నిర్మించడం ఎంతో కష్టం" అని లోకేశ్ అన్నారు. రైతులను సేంద్రియ సాగువైపు ప్రోత్సహించాలి : రైతులను సేంద్రియ సాగువైపు ప్రోత్సహించాల్సిన అవసరముందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ సీఎం చంద్రబాబు లక్ష్యమని చెప్పారు. కడప జిల్లా పర్యటనలో భాగంగా జమ్మలమడుగు నియోజకవర్గం ముద్దనూరు మండలం పెనికలపాడులో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని లోకేశ్ సందర్శించారు. సమీకృత సేంద్రియ సాగు చేస్తున్న రైతు మునగాల ద్వారకానాథ రెడ్డి, ఆయన సోదరుడు రమణారెడ్డి, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లడానికి గల కారణాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. తమ గ్రామంలో 70 ఏళ్ల వయసున్న సేంద్రియ రైతు లక్ష్మీనారాయణను స్ఫూర్తిగా తీసుకుని తాము సేంద్రియ సాగు చేస్తున్నామని వివరించారు. మొదట ఒడిదొడుకులు ఎదుర్కొన్నా వ్యవసాయ అధికారుల ప్రోత్సాహంతో నిలదొక్కుకున్నామని చెప్పారు. ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో రైతు ద్వారకానాథరెడ్డి కుటుంబసభ్యులు ఇచ్చిన మామిడి పండును లోకేశ్ రుచి చూశారు. సేంద్రియ సాగు చేస్తూ స్థిరమైన ఆదాయం : ఉమ్మడి కుటుంబానికి చెందిన 17 ఎకరాల్లో ద్వారకానాథ్‌రెడ్డి, రమణారెడ్డి ప్రకృతి సేద్యం చేస్తున్నారు. పంటలు, పశుపోషణ, కోళ్లు, చేపల పెంపకం వంటి వాటిని ఒకదానికొకటి అనుసంధానం చేసి సమీకృత సేంద్రియ సాగు చేస్తూ స్థిరమైన ఆదాయం అర్జిస్తున్నారు. తమ పొలంలో మామిడి, బత్తాయి, ఉసిరి, కొబ్బరి, చిన్న నిమ్మ, నేరేడు, జామ, మునగ, రామాఫలం, సీతాఫలం పంటల సాగుతో పాటు 250 వరకు నాటుకోళ్ల పెంపకం, 60 వరకు పొట్టేళ్లు, చేపల సాగు చేస్తున్నారు."విద్యుత్ ఛార్జీలు తగ్గించే దిశగా గొట్టిపాటి కృషి చేస్తున్నారు. నమ్మిన సిద్ధాంతాల కోసం అహర్నిశలు సవిత కృషి చేస్తున్నారు. ప్రాజెక్టును 11 నెలల్లో సాధించడం వెనుక రైతుల త్యాగం ఉంది. ఆంధ్ర రాష్ట్రం మొత్తం జమ్మలమడుగు వైపు చూస్తోంది. జమ్మలమడుగుకు అనేక పరిశ్రమలు వస్తున్నాయి. విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనమిక్ రీజియన్లు నిర్మిస్తు న్నాం. తిరుపతికి రాయల్ ఎన్‌ఫీల్డ్, ఫైటర్ జెట్ కంపెనీలు వస్తున్నాయి. రాయలసీమను రత్నాల సీమగా మార్చడమే మా అజెండా. ప్రభుత్వం కొనసాగింపు అనేది రాష్ట్రానికి చాలా అవసరం. 20 లక్షల మందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో పని చేస్తున్నాం. విన్–విన్ విధానంలో కలిసికట్టుగా పనిచేసి చరిత్ర సృష్టిద్దాం. పరిశ్రమ భాగస్వామ్యంలో దీర్ఘకాల ప్రయాణానికి తొలి అడుగు. జమ్మలమడుగులో సోలార్ నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తాం. జమ్మలమడుగు యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తాం. యువత ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి.

## 2028 డిసెంబర్‌లోపు అన్ని ప్రాజెక్టుల్లో ఉత్పత్తి ప్రారంభించాలి

**అమరావతి, మే 22:** రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి సీఎం చంద్రబాబు కొత్త బాటలు వేశారు. రూ.21.64 లక్షల కోట్ల పెట్టుబడుల గ్రౌండింగ్‌ను సెప్టెంబరు నాటికి పూర్తి చేయాలని, 2028 డిసెంబరులోపు అన్ని ప్రాజెక్టుల్లో ఉత్పత్తి ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'తో లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో సరికొత్త అధ్యాయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. రాష్ట్రానికి వచ్చిన రూ.21.64 లక్షల కోట్ల పెట్టుబడులను వేగవంతం చేస్తూ, ఈ ఏడాది సెప్టెంబరు నాటికి ప్రాజెక్టుల గ్రౌండింగ్ పూర్తి చేయాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. 2028 డిసెంబరుకల్లా ఉత్పత్తి ప్రారంభం: పర్యాటక, ఐటీ రంగాల నుంచి గ్రీన్ ఎనర్జీ వరకు అన్ని రంగాల్లోనూ 2028 డిసెంబరు నాటికి ఉత్పత్తి ప్రారంభించేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' మంత్రంతో రాష్ట్ర యువతకు లక్షలాది ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మంత్రుల కమిటీతో సమీక్ష: విశాఖ భాగస్వామ్య సదస్సులో కుదిరిన ఒప్పందాలు, ఎస్ఐపీబీ ఆమోదించిన ప్రాజెక్టులపై మంత్రుల కమిటీతో సీఎం క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఎంఓయూల స్థితిగతులు, ప్రాజెక్టుల పురోగతిపై మంత్రి నారా లోకేశ్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 23 నెలల్లో రూ.21,64,258 కోట్ల విలువైన 756 ప్రాజెక్టులు రాష్ట్రానికి వచ్చాయని, వీటితో 21,20,567 ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. 282 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం: ఇప్పటివరకు రూ.11.47 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి మొత్తం 282 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.4.32 లక్షల కోట్లు, 2025-26లో రూ.4.72 లక్షల కోట్లు, 2026-27లో ఈనెల వరకు రూ.2.39 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. వీటిలో ఇప్పటికే 114 ప్రాజెక్టులు గ్రౌండింగ్ అయ్యాయి. 2026 సెప్టెంబరు నాటికి అన్ని ప్రాజెక్టుల గ్రౌండింగ్ లక్ష్యంగా పనిచేయాలని సీఎం సూచించారు. మూడు రోజుల్లో 2 వేల ఎకరాల రిజిస్ట్రేషన్: పర్యావరణం సహా ఇతర అనుమతులు, విద్యుత్, నీరు, రహదారులు వంటి మౌలిక వసతులు, భూముల రిజిస్ట్రేషన్, స్థానిక సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సీఎం చెప్పారు. బీపీసీఎల్, ఇండోసోల్, శ్రీ సిటీ ఫేజ్–×× వంటి ప్రాజెక్టులకు భూసేకరణ వేగంగా కొనసాగుతోందని అధికారులు వివరించారు. బీపీసీఎల్ ప్రాజెక్టుకు అవసరమైన 3 వేల ఎకరాల్లో 2 వేల ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ కేవలం మూడు రోజుల్లో పూర్తి చేశామన్నారు. సింగిల్ పోర్టల్ డ్యాష్‌బోర్డు: ప్రాజెక్టుల గ్రౌండింగ్, అనుమతులు, ఉద్యోగాల కల్పనపై సింగిల్ పోర్టల్‌లో డ్యాష్‌బోర్డు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. భూ కేటాయింపుల్లో తొలుత పర్యాటక ప్రాజెక్టులకు, ఆ తర్వాత ఐటీ కంపెనీలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. టూరిజం, ఐటీ ప్రాజెక్టులకు మల్టీపర్పస్ భవనాల నిర్మాణం చేపట్టాలని సూచించారు. 'గోవా ప్లస్'గా సూర్యలంక: సూర్యలంక బీచ్ ఫ్రంట్‌ను 'గోవా ప్లస్'గా తీర్చిదిద్దేలా ప్రణాళికలు చేయాలని, బాపట్ల బీచ్‌కు త్వరలో మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఐటీ ప్రాజెక్టులు 18 నెలల్లో కార్యకలాపాలు ప్రారంభించేలా చూడాలని స్పష్టం చేశారు.



## పెన్షన్లపై జగన్ అబద్ధపు ప్రచారాలు



**అమరావతి, మే 22:** మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. పెన్షన్‌లపై మాజీ సీఎం జగన్ రెడ్డి అవాస్తవాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు హయాంలో 6 లక్షల పెన్షన్లు తొలగించారని జగన్ పచ్చి అబద్ధం చెప్పారన్నారు. జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో ఏకంగా 11 లక్షల మంది నిరుపేదల పెన్షన్లను నిర్దాక్షిణ్యంగా తొలగించిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో మృతిచెందిన వారి పెన్షన్లు మాత్రమే రద్దయ్యాయని వివరించారు. కూటమి ప్రభుత్వంలో 22 నెలల్లో కొత్తగా 2.50 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేస్తే.. 6 లక్షల పెన్షన్లు తొలగించారని జగన్ అబద్ధాలు మాట్లాడుతున్నారని మంత్రి ఫైర్ అయ్యారు. ఐదేళ్ల జగన్ ప్రభుత్వంలో పెన్షన్ల కోసం రు.91 వేల కోట్లు ఖర్చు చేస్తే.. కూటమి ప్రభుత్వంలో 22 నెలల్లోనే రికార్డు స్థాయిలో రూ.63,157 కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. జగన్ రెడ్డి అబద్ధపు ప్రచారాలను రాష్ట్ర ప్రజలు ఎవరూ నమ్మవద్దని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు.

శనివారం, మే 23, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 6

# భారత విదేశాంగ విధానంపై అమెరికా ప్రభావం ఇంకెంత'



**న్యూ ఢిల్లీ :** వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ భారత పర్యటనపై అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ముందుగానే ప్రకటించడం వివాదాస్పదంగా మారింది. కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ జైరాం రమేశ్ దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. భారత విదేశాంగ విధానానికి సంబంధించిన సమాచారం అమెరికా వేదికల నుంచి బయటకు రావడం ఆందోళనకరమని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఎక్స్ పోస్ట్ చేశారు.'2025 మే 10న సాయంత్రం 5:37 గంటలకు ఆపరేషన్ సిందూర్?ను నిలిపివేస్తున్నట్లు మొదట ప్రకటించింది కూడా రూబియోనే. ఇప్పుడు వెనెజువెలా అధ్యక్షురాలి భారత పర్యటన వివరాలను కూడా మొదట రూబియో వెల్లడించారు. భారత్?, వెనెజువెలా ఈ వార్త గురించి కనీసం సూచన కూడా ఇవ్వలేదు. ఇరు దేశాలు ధ్రువీకరించక రూబియో ప్రకటించారు. ఇది కేవలం ప్రోటోకాల్ ఉల్లంఘన మాత్రమే కాదు. పెద్ద దౌత్య ధోరణికి సంకేతం' అని జైరాం రమేశ్ అన్నారు.వచ్చే వారం దిల్లీలో జరగనున్న అంతర్జాతీయ బిగ్ క్యాట్ అలయన్స్ ప్రారంభోత్సవానికి వెనెజువెలా అధ్యక్షురాలు హాజరు కావాల్సి ఉందని జైరాం రమేశ్ తెలిపారు. కానీ, ఆఫ్రికాలో ఎబోలా వైరస్ వ్యాప్తి కారణంగా దీనిని వాయిదా వేస్తున్నట్లు కేంద్రం ప్రకటించిందని పేర్కొన్నాయి. అయితే ఈ ప్రకటన వెలువడిన సమయం, తీరుపై అనుమానం వ్యక్తం చేస్తూ, భారత విదేశాంగ విధానంలో అమెరికా పాత్ర ఎంతవరకు ఉందని ప్రశ్నించారు. భారత విదేశాంగ విధానం కోసం అమెరికా విదేశాంగ కార్యదర్శి ఇంకా ఏమి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు అంటూ జైరాం రమేశ్ వ్యంగ్యంగా ప్రశ్నించారు.భారత్–మెరికా ఇంధన భాగస్వామ్యంపై రూబియో వ్యాఖ్యలు భారత్ పర్యటనకు ముందు మీడియాతో మాట్లాడిన మార్కో రూబియో, భారత్‌తో ఇంధన భాగస్వామ్యాన్ని మరింత విస్తరించాలనే ఆసక్తి అమెరికాకు ఉందని చెప్పారు. భారత్ ఎంత ఇంధనం కొనుగోలు చేస్తే అంత అమ్మేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అని వ్యాఖ్యానిం చారు. భారత్ ప్రస్తుతం ప్రపంచ ఇంధన సంక్షోభాన్ని సమర్థంగా ఎదుర్కొంటోందని ప్రశంసించిన ఆయన, వెనెజువెలా చమురు విషయంలో కూడా అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అదే సందర్భంలో డెల్సీ రోడ్రిగ్జ్ భారత పర్యటనను ప్రస్తావించారు.మే 23 నుంచి రూబియో భారత పర్యటన మార్కో రూబియో మే 23 నుంచి 26 వరకు కోల్‌కతా, ఆగ్రా, జైపూర్, దిల్లీలలో పర్యటించనున్నారు. ఈ పర్యటన సందర్భంగా, ఆయన భారత నాయకులతో భేటీ కానున్నారు. భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాలు సభ్యులుగా ఉన్న క్వాడ్ కూటమి దేశాల మంత్రులతో ఉన్నత స్థాయి సమావేశాలను నిర్వహించనున్నారు. మే 26న దిల్లీ వేదికగా జరగనున్న క్వాడ్ కూటమి సమావేశానికి రూబియో, ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్, జపాన్ విదేశాంగ మంత్రి మొటెగి తోషిమిత్సు హాజరుకానున్నారు. ఈ సదస్సుకు భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అధ్యక్షత వహించనున్నారు. ఈ ఏడాది చివర్లో జరగాల్సిన క్వాడ్ దేశాధినేతల ప్రధాన సదస్సుకు ఈ విదేశాంగ మంత్రుల భేటీ ఒక బలమైన పునాదిగా పనిచేయనుంది. ఈ సదస్సు ముగిసిన తర్వాతే దేశాధినేతల సదస్సు తేదీలపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.బిగ్ క్యాట్ అలయన్స్ సదస్సు వాయిదాడెల్సీ రోడ్రిగ్జ్ భారత పర్యటన, దిల్లీ జరగాల్సిన తొలి ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్ సదస్సుతో అనుసంధానమై ఉన్నట్లు సమాచారం. అయితే ఆఫ్రికాలో ఎబోలా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో ఈ సదస్సును నిరవధికంగా వాయిదా వేశారు. డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండాలో బుండిబుగ్యో వైరస్ కేసులు పెరుగుతున్నందున ఆఫ్రికన్ యూనియన్‌తో సంప్రదింపుల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

# సీబీఎస్ఈ 'త్రిభాషా' విధానంపై సుప్రీంకోర్టులో పిటిషన్.




**ఢిల్లీ, మే 22:** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ తొమ్మిదో తరగతి విద్యార్థులకు మూడు భాషల బోధనను తప్పనిసరి చేస్తూ తీసుకువచ్చిన నూతన విద్యా విధానం ఇప్పుడు న్యాయ వివాదానికి దారితీసింది. బోర్డు తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సుప్రీ ంకోర్టులో ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల తరపున దాఖలైన ఈ పిటిషన్‌ను అత్యున్నత న్యాయ స్థానం విచారణకు స్వీకరిం చింది. ఈ వ్యవహారాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ) జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వం లోని ధర్మాసనం ముందు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి ప్రస్తావించారు. విద్యా సంవత్సరం మధ్యలో అకస్మాత్తుగా తొమ్మిదో తరగతి నుంచి మూడు భాషలను తప్పనిసరి చేయడం వల్ల విద్యార్థులపై తీవ్రమైన మానసిక, విద్యాపరమైన భారం పడుతుందని రోహత్గి కోర్టుకు వివరించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న విద్యా విధానానికి ఇది పూర్తిగా భిన్నంగా ఉందని, దీనివల్ల అటు విద్యార్థుల్లో, ఇటు విద్యాసంస్థల్లో తీవ్ర గందరగోళం నెలకొందని ఆయన పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై త్వరిత గతిన విచారణ జరపాలని ఆయన ధర్మాసనాన్ని అభ్యర్థించారు.జాతీయ విద్యా విధానం సిఫార్సుల మేరకు సీబీఎస్ఈ విద్యా చట్రంలో మార్పులు చేస్తూ,9, 10 తరగతుల్లో విద్యార్థులు కచ్చితంగా మూడు భాషలను (అందులో రెండు భారతీయ భాషలు అయి ఉండాలి) చదవాలనే నిబంధనను తీసుకువచ్చి ంది. అయితే, తగిన ముందస్తు ప్రణాళిక లేకుండా, కోర్సుల మధ్యలో ఈ నిబంధనను రుద్దడం సమంజసం కాదని పిటిషనర్లు వాదిస్తున్నారు. ఈ వాదనలను పరిశీలించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం, ఈ పిటిషన్‌పై వచ్చే వారం సమగ్ర విచారణ జరిపేందుకు అంగీకారం తెలిపింది. ఈ విచారణపై ,విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఉత్కంఠ నెలకొంది.

# విజయ్ క్యాబినెట్ విస్తరణ.. ప్రభుత్వంలో కొత్తగా మరో ఇద్దరి చేరిక





**చెన్నై:** తమిళనాడులో ముఖ్యమంత్రి విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం శుక్రవారం నాడు మరోసారి మంత్రివర్గ విస్తరణ జరిపింది. ప్రభుత్వంలో మరో ఇద్దరికి చోటు కల్పించింది. టీవీకేకు బయట నుంచి మద్దతిస్తామని ఇంతకు మందు ప్రకటించిన విడుదలై చిరుతైగళ్ కట్చి (ఎజఖ), ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ అధికార కూటమిలో చేరాయి. పాపనాశం అసెంబ్లీ నియోజకవర్గం ఐయూఎంఎల్ ఎమ్మెల్యే ఏఎం షాజహాన్, తిండివనం నియోద కవర్గం వీసీకే ఎమ్మెల్యే వన్ని అరసు శుక్రవారం నాడు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. టీవీకే ప్రభుత్వం కీలకమైన మంత్రివర్గ విస్తరణ గురువారంనాడు జరిపింది. వీసీకే, ఐయూ ఎంఎల్‌ను కూడా ప్రభుత్వంలో చేరాలని కోరింది. అయితే పేర్ల ఖరారు విషయంలో ఆ రెండు పార్టీలు జాప్యం చేశాయి. దీంతో 23 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరిలో కాంగ్రెస్‌కు చెందిన ఇద్దరు, టీవీకేకు చెందిన 21 మంది ఉన్నారు. దీనికంటే ముందు ముఖ్యమంత్రితో పాటు తొమ్మిది మంది ఎమ్మెల్యేలు క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం ప్రమాణస్వీకారం చేశారు. మొత్తం 35 మందికి క్యాబినెట్‌లో అవకాశం ఉండగా, రెండు ఖాళీలు మిగిలాయి. తీర్మానికి అనుకూలంగా ప్రభుత్వంలో చోటు దక్కలేదు. గురువారం మంత్రివర్గ విస్తరణ సందర్భంగా రెబల్ ఎమ్మెల్యేలలోని తొమ్మది మంది షణ్ముగం వర్గానికి దూరంగా ఉండిపోయారు. రాబోయే రోజుల్లో చాలామంది పార్టీ తిరుగుబాటు ఎమ్మెల్యేలు వెనక్కి తీరిగి వస్తారని అన్నాడీఎంకే గట్టి నమ్మకంతో ఉంది.

# 24 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల- జూన్ 18న పోలింగ్




**న్యూ ఢిల్లీ :**దేశంలోని 10 రాష్ట్రాలకు చెందిన 24 రాజ్య సభ స్థానాల ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్ని కల సంఘం (ఈసీఐ) శుక్రవారం ప్రకటిం చింది. జూన్ 18న ఎన్నికలు నిర్వహిం చనున్నట్లు తెలిపింది. అదే రోజు సాయంత్రం 5 నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుందని పేర్కొంది. ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, గుజరాత్ తో పాటు పలు రాష్ట్రాల్లో సభ్యుల పదవీకాలం వచ్చే రెండు నెలల్లో ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ చేపట్టనుంది.10 రాష్ట్రాల్లో ఎన్నికలుఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం గుజరాత్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో నాలుగేసి స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో మూడేసి స్థానాలు, ఝార్ఖండ్‌లో రెండు స్థానాలు ఉన్నాయి. అలాగే మణిపుర్, మేఘాలయ, అరుణాచల్‌ప్రదేశ్, మిజోరం రాష్ట్రాల్లో ఒక్కో రాజ్యసభ స్థానానికి ఎన్నికలు నిర్వహిం చనున్నారు.ఏపీలో నాలుగు స్థానాలకు ఆంధ్రప్రదేశ్‌లో 4 రాజ్యసభ స్థానాలకు ఎన్నిక నిర్వహించనున్నారు. ఏపీ నుంచి ప్రస్తుతం రాజ్యసభలో ప్రాతినిధ్యం వహిస్తున్న పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, పరిమళ్ నత్వానీ, సానా సతీశ్? పదవీ కాలం జూన్ 26న ముగియనుంది. దీంతో ఏపీలోని నాలుగు స్థానాలకు జూన్ 18న ఎన్నికలు జరగనున్నాయి. ఇక మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ సభ్యులుగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ పదవీకాలం ముగియనుంది. కర్ణాటకలో మాజీ ప్రధాని హెచ్?డీ దేవేగౌడ, కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే పదవీకాలం కూడా ముగియనుంది. దీంతో ఈ ఎన్నికలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించు కున్నా యి.స్వేచ్ఛాయుత ఎన్నికల కోసం చర్యలుబ్యాలెట్ పేపర్‌పై ప్రాధాన్యత క్రమాన్ని గుర్తిం చేందుకు రిటర్నింగ్ అధికారి అందించే ప్రత్యేక వైలెట్ రంగు స్కెచ్ పెన్నును మాత్రమే వినియోగించాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఇతర పెన్నులతో ఓటు గుర్తిస్తే చెల్లదని తెలిపింది. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, పారదర్శ కంగా నిర్వహించేందుకు పరిశీలకుల ను నియమించి కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపడతామని ఈసీఐ వెల్లడించింది.మహారాష్ట్ర, తమిళనాడులో ఉపఎన్నికలుఇదే సమయంలో మహారాష్ట్ర, తమిళనాడుకు చెందిన రెండు రాజ్యసభ స్థానాలకు ఉపఎన్నికల షెడ్యూల్‌ను కూడా ఎన్నికల సంఘం ప్రకటించింది. మహారాష్ట్రలో ఎన్?సీపీ జాతీయ అధ్యక్షురాలు, ఉపముఖ్యమంత్రి సునేత్రా అజిత్ పవార్ రాజీనామా చేయడంతో ఒక స్థానం ఖాళీ అయింది. ప్రస్తుతం ఆమె మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. తమిళ నాడులో అన్నాడీఎంకే నేత సీవీ షణ్ముగం రాజీనామాతో మరో స్థానం ఖాళీ అయింది. షణ్ముగం రాజ్యసభ పదవీకాలం కూడా 2028 జూన్ 29 వరకు కొనసాగాల్సి ఉండగా, మైలాం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో ఆయన రాజీనామా చేశారు. ఈ రెండు స్థానాలకు కూడా జూన్ 18నే పోలింగ్ నిర్వహిం చనున్నారు.ఇటీవల 10 రాష్ట్రాల్లోని 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. మార్చి 16న పోలింగ్ జరిగింది. అలాగే ఏప్రిల్‌లో తమిళనాడు, బంగాల్, కేరళ, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. పలు తేదీల్లో ఎన్నికలు జరగగా, మే 4న పలితాలను విడుదల చేసింది. అందులో బంగాల్, అసోం, పుదుచ్చేరిలో ఎన్?డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కేరళలో కాంగ్రెస్ విజ యం సాధించింది. ఇక తమిళనాడులో విజయ్ అత్యధిక స్థానాల్లో విజయం సాధించారు.

# భారత్, సైప్రస్ సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి



భారత్, సైప్రస్‌లు తమ సంబంధాలను వ్యూహా త్మక భాగస్వామ్య స్థాయికి పెంచుకున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెల్లడించారు. భారత్, సైప్రస్ అనుబంధం కాలపరీక్షలో పదేప దే నిలుస్తూ వచ్చిందని ఆయన తెలిపారు. ఇప్పు డు భారత్–సైప్రస్ వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పాటుతో ఇరుదేశాల సంబంధాలకు కొత్త ఆశ యాలు, కొత్త వేగాన్ని అందించడానికి సిద్ధమ య్యామని చెప్పారు. మే 20 నుంచి భారత పర్యటనలో ఉన్న సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్, శుక్రవారం దిల్లీలోని హైదరా బాద్ హౌస్‌లో ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. ఈ ద్వైపాక్షిక సమావేశం అనంతరం నిర్వహి ంచిన సంయుక్త మీడియా సమావేశంలో భారత ప్రధాని ప్రసంగించారు.గత దశాబ్ద కాలంలో భారత్‌లోకి సైప్రస్ పెట్టుబడులు దాదాపు రెట్టింపు అయ్యాయని, ఇది ఇరుదేశాల మధ్య పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమని నరేంద్ర మోదీ తెలిపారు. ఇటీవలె భారత్– యూరో పియన్ యూనియన్ (ఈయూ) మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అనేది రాబోయే రోజుల్లో భారత్ – సైప్రస్‌లకు కొత్త అవకాశాల ను సృష్టిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దీని ఊతంతో రాబోయే ఐదేళ్లలో పెట్టుబడులను రెట్టింపు చేయాలనే లక్ష్యాన్ని ఇరుదేశాలు పెట్టుకున్నాయని చెప్పారు.ఈ విభాగాల్లో ఎంఓయూలుభారత్, సైప్రస్‌లు డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఫిన్‌టెక్ నిర్వాహక వ్యవస్థలు, రీసెర్చ్ హబ్‌లు వంటి విభాగాలతో ముడిపడిన పలు అవగాహనా ఒప్పం దాల(ఎంఓ యూ)పై సంతకాలు చేశా యని ప్రధాని వెల్లడించారు. సంస్థాగత సహ కారాలు, విద్యార్థి మార్పిడి కార్యక్రమాలు, ఉమ్మ డి శాస్త్రీయ పరిశోధనలను ప్రోత్సహించడ ంపైనా ఎంఓయూలు కుదిరాయన్నా రు. ఇరుదే శాల మధ్య చట్టబద్ధమైన వలసలను ప్రోత్స హించే, అక్రమ వలసలను అరికట్టే ఒప్పందం ఖరారుకు దృఢమైన ఏకాభిప్రాయాన్ని సాధించ డంపైనా ఫోకస్ పెట్టాలని నిర్ణయి ంచినట్లు మోదీ తెలిపారు. భారత్– సైప్రస్ మధ్య రాకపోకలు సాగించే వృత్తి నిపుణుల హక్కుల పరిరక్షణకు త్వరలోనే ఒక సామాజిక భద్రతా ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని నిర్ణయిం చామ న్నారు.ఉగ్రవాదం కట్టడికి జాయింట్ వర్కింగ్ గ్రూప్"ఉగ్రవాదం కట్టడి కోసం ఒక జాయింట్ వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేసే అంశంపై భారత్– సైప్రస్ మధ్య ఎంఓయూ కుదిరింది. తీవ్రవాద భావజాలం, సరిహద్దు ముప్పులను ఎదుర్కోవడానికి ఈ జాయింట్ వర్కింగ్ గ్రూప్ పనిచేస్తుంది. సైబర్ భద్రత, సముద్ర భద్రత, ఉగ్రవాద నిరోధక నెట్‌వర్క్‌ల బలోపేతం, లక్షిత రక్షణ విస్తరణలలోనూ ఇరుదేశాలు కలిసి పనిచేస్తాయి. భారత్, సైప్రస్‌ల మధ్య స్నేహం బలమైనది. ఇది భవిష్యత్ దృష్టితో కూడుకున్నది. ప్రజాస్వామ్యం, చట్టబద్ధమైన పాలన వంటి విలువలకు కట్టుబడి ఉండాలనే ఉమ్మడి నిబద్ధతపై మా భాగస్వామ్యం ఆధారపడి ఉంది. మేం అన్ని దేశాల సార్వభౌమ త్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను ప్రగాఢంగా గౌరవిస్తాం. ఈ సూత్రాలను పరిరక్షించడానికి భారతదేశం కట్టుబడి ఉంది" అని ప్రధాని మోదీ తెలిపారు.

# కాక్రోచ్ జనతా పార్టీ విదేశీ శక్తుల కుట్ర?




**ఢిల్లీ:** సోషల్ మీడియాను షేక్ చేస్తున్న 'కాక్రోచ్ జనతా పార్టీ' () విదేశీ శక్తుల కుట్రంటూ భారత భద్రతా సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దేశంలో నిరుద్యోగ యువత అసంతృప్తిని ఆసరాగా చేసుకుని అశాంతిని సృష్టించేం దుకు వ్యూహం పన్నారనే కోణంలో ఇంటెలిజెన్స్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. సోషల్ మీడియాలో అతి తక్కువ సమయంలో మిలియన్ల కొద్దీ ఫాలోవర్స్ రావడంపైనా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీని వెనుక విదేశీ శక్తుల ప్రమేయం ఉందేమోనని భావిస్తూ ఆరా తీస్తున్నారు.న్యాయవ్యవస్థపై ఆర్టీఐ యాక్టివిస్టుల తీరును తప్పుబడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. వారిని బొద్దింకలతో పోల్చుతూ సీజేఐ ఘాటుగా స్పందించారు. సీజేఐ సూర్యకాంత్ తీరుకు నిరసనగా సోషల్ మీడియాలో కాక్రోచ్ జనతా పార్టీ పేరుతో వ్యంగ్యాత్మక ఉద్యమం పుట్టుకొచ్చింది. కేవలం 5 రోజుల్లోనే సీజేపీ ఇన్‌స్టాగ్రామ్ పేజీని 1.5 కోట్ల ఫాలోవర్సు దాటేశారు. అధికార బీజేపీ ఫాలోయింగ్‌నీ సీజేపీ దాటేయడం చర్చనీయాం శమైంది. నిరుద్యోగం, నీట్ పేపర్ లీకేజీలు, ఆర్థిక ఇబ్బందులపై జెన్–జీ యువత డిజిటల్ ప్లాట్ ఫామ్స్ వేదికగా ఉద్యమానికి దిగారు.

# పోలాండ్‌కు 5 వేల మంది సైనికుల్ని పంపుతున్న అమెరికా

**వాషింగ్టన్:** యూరోప్‌లో తమ బలగాలను తగ్గిస్తామని ఇన్నాళ్లూ చెప్పిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్() ఇప్పుడు తన నిర్ణయాన్ని మార్చుకున్నట్లు తెలుస్తోంది. పోలాండ్‌కు అదనంగా అయిదు వేల మంది బలగాలను పంపనున్నట్లు ట్రంప్ తాజాగా వెల్లడించారు. దీంతో ఆయన చేస్తున్న ప్రకటనలపై కన్ఫ్యూజన్ నిండిపోయింది. బలగాలను తగ్గించడం కాదు.. పెంచుతున్నట్లు అర్థమవుతోంది. జర్మనీ నుంచి తమ సైనికుల సంఖ్యను తగ్గించనున్నట్లు ఇటీవల ట్రంప్ పేర్కొన్న విషయం తెలిసిందే. జర్మనీ నుంచి సుమారు 5 వేల మందిని ఉపసంహరించనున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. అయితే ఇరాన్ వార్‌లో అమెరికా పరాజయాన్ని చవిచూసినట్లు జర్మనీ ఛాన్సలర్ మెర్జ్ ఆరోపించారు. యుద్ధ వ్యూహంలో అమెరికా విఫలమైనట్లు ఆయన విమర్శించారు. కానీ పోలాండ్‌కు మాత్రం అదనంగా బలగాలను పంపనున్నట్లు ట్రంప్ చెప్పడం నాటో దేశాల్లో గందరగోళం నెలకొన్నది. పోలాండ్ అధ్యక్షుడిగా కరోల్ నవరోకీ విజయవంతంగా ఎన్నికయ్యారని, ఆయనకు తన మద్దతు ఉంటుందని, అమెరికా ఆయనకు మద్దతుగా 5 వేల మంది బలగాలను పోలాండ్‌కు పంపుతోందని ట్రంప్ తన ట్రుత్ సోషల్‌లో తెలిపారు.

# రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, మే 22:** దేశంలో రిజర్వేషన్ల ఫలాలు అందుకొని సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరిన కుటుంబాలు.. తరతరాలుగా అదే కోటాను కోరుకోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'తల్లిదండ్రులు ఇద్దరూ ఐఏఎస్ అధికారులై, ప్రభుత్వ సర్వీసుల్లో ఉంటూ పూర్తి స్థాయిలో స్థిరపడినప్పుడు, ఇక వారి పిల్లలకు రిజర్వేషన్ల కోటా ఎందుకు?' అని అత్యున్నత న్యాయస్థానం సంచలన ప్రశ్నలు సంధించింది.వెనుకబడిన వర్గాల్లోని 'క్రీమీలేయర్' (ధనిక, ఉన్నత శ్రేణి) పరిమితులు, రిజర్వేషన్ల మినహాయింపులపై దాఖలైన పిటిషన్లను విచారించిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం (శుక్రవారం) ఈ కీలక వ్యాఖ్యలు చేసింది.తరతరాల కోటాతో వ్యవస్థ నుంచి బయటపడలేం!విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న మాట్లాడుతూ.. విద్య, ఆర్థిక సాధికారత ద్వారా సమాజంలో ఒక స్థాయి లభిస్తుందని పేర్కొన్నారు. 'రిజర్వేషన్ల ద్వారా ఒకసారి ఉన్నత స్థాయికి చేరుకున్నాక కూడా, మళ్లీ వారి పిల్లల కోసం కోటాను ఆశించడం సరికాదు. ఇలాగైతే మనం రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి ఎప్పటికీ బయటపడలేం. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాల్సి ఉంది' అని వ్యాఖ్యానించారు.ఒక వ్యక్తి సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉండవచ్చుని.. కానీ, రిజర్వేషన్ల ప్రయోజనం పొంది తల్లిదండ్రులు ఉన్నత స్థానాలకు వెళ్లినప్పుడు వారి పిల్లల పరిస్థితి మారుతుందని, ఇక్కడ ఒక సమతుల్యత (దీఖ్రీఖఅఏవ) అవసరమని కోర్టు స్పష్టం చేసింది.చివరి వ్యక్తికి అందని ఫలాలుఒకే కుటుంబంలో ఉన్నత వర్గాలే అన్ని అవకాశాలను చేజిక్కించుకుంటే, అదే వర్గంలోని అత్యంత వెనుకబడిన పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. రిజర్వేషన్ల ఫలాలు కేవలం కొందరికే పరిమితం కాకుండా, సమాజంలో కిందిస్థాయిలో ఉన్న చివరి వ్యక్తికి కూడా అందాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుతం ఓబీసీలకే పరిమితమైన 'క్రీమీ లేయర్' నిబంధనలను, మరింత శాస్త్రీయంగా అమలు చేయడంపై న్యాయస్థానం దృష్టి సారించింది.

# వ్యవసాయం ఈజీ..ధాన్యం అమ్మడం కష్టం

తెలుగు రాష్ట్రాల్లో ధాన్యం కొనుగోళ్లు,తరలింపు ప్రహసనంగా మారింది. కల్లాల్లో రైతుల దీనస్థితి టీవీల్లో కనిపిస్తున్నా, పత్రికల్లో వార్తలుగా వస్తున్నా..ప్రభుత్వాల్లో చలనం కానరావడం లేదు. పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్న పాలకులకు సామన్య రైతుల వేదన కనిపించడం లేదు. ఎవరు పాలనలో ఉన్నా ఇదే దుస్థితి ఉంది. తమ హయాంలో గొప్పగా చేశామని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ హాయంలోనూ ఇవే దృశ్యాలు కనిపించాయి. రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయడం ప్రభుత్వాల బాధ్యత. లేదా ఏ పంటను కొంటారో చెప్పి అవే పంటలను పండించేలా ప్రణాళికలు సిద్దం చేయాలి. కానీ అలా జరగడం లేదు. కెసిఆర్ హయాంలో వరేస్తే ఉరే అంటూ చెప్పిన మాటలను అప్పుడే మర్చిపోతే ఎలా. దీనికి కెటిఆర్ సమాధానం చెప్పాలి. కానీ ప్రభుత్వంపై నిందలు మోపడం తప్ప గ్రామాలకు వెళ్లి, ప్రభుత్వాన్ని ఒప్పించి కొనుగోళ్లు చేయించే పాత్రను ప్రతిపక్షం తీసుకోవడం లేదు. ఇకపోతే ఇప్పుడేమో మంత్రులు చెప్పేదొకటి గ్రామాల్లో కనిపిస్తున్నదొకటి. వర్షాకాలం దగ్గర పడడంతో పాటు, అకాల వర్షాలతోనూ రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల కల్లాల్లో ధన్యం తడిసి కొట్టుకుపోయింది. రోజులతరబడి కొనుగోలు కేంద్రాల్లో రాత్రనక పగలనకా గోస పడుతున్నా.. అధికారులు కనికరిస్తలేరని అన్నదాతలు ఆవేదన చెందుతున్న తీరును ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ఈ దేశంలో రైతులంటే అందిరికీ చులకనగా మారింది. ధాన్యం సేకరణపై ఇటీవల సిఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్షించారు. అయినా పరిస్థితిలో మార్పు రాలేదు. ధాన్యం కాంటా వేయడం లేదు. వేసిన ధాన్యం లారీలకు ఎక్కడం లేదు. లారీలకు ఎక్కేవరకు రైతులే కాపలాగా ఉండాల్సి వస్తోంది. ఆరుగాలం కష్టించి పండించిన పంటను అష్టకష్టాలు పడి కొనుగోలు కేంద్రాలకు తెస్తే రోజుల తరబడి వేచి చూసేలా చేయడం పాలకుల వైఫల్యం తప్ప మరోటి కాదు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి పక్కా ప్రణాళిక లేకపోవడమే ఈ దుస్తితికి కారణం. ఇకపోతే తెచ్చిన ధాన్యం అకాల వర్షాలకు ఎక్కడ తడుస్తుందోనని ఆందోళన చెందుతున్నరు. మరోవైపు తాలు, తడిసిందన్న కారణాలతో రకరకాల కొర్రీలు పెడుతూ నిలువు దోపిడీ చేస్తున్న తీరు ఏ గ్రామం వెళ్ళినా కనిపిస్తుంది. కొనుగోలు కేంద్రంలో యంత్రాల కోసం గొడవలు, సీరియల్



నంబర్, వంతుల పేరిట నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇక పండిన ధాన్యం రోడ్డుపైన ఆరబెట్టేందుకు ఉదయం రోడ్డుపై నేర్పుకోవాలి, సాయంత్రం టార్పాలిన్ కప్పి కాపలాకాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వర్షాలకు తడుస్తున్న వడ్లు మొలకెత్తుతుంది. కొనేటప్పుడు ఏం పరిస్థితి ఉంటుందోననే భయం పట్టుకున్నది. తడిసిన వడ్లను కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాల్సిన బాధ్య ఉంది. ఇలాంటి కష్టాల వల్ల సన్నకారు రైతుల నడ్డి విరుగుతోంది. ఎప్పుడు కొనుగోలు చేస్తారోనన్న ఎదురుచూపులకే రోజులు గడిచిపోతున్నాయి. ఎప్పుడు వానొస్తదో తెలియక భయంతో బతుకుతున్నారు. ముఖ్యంగా లారీలు రావడం లేదని ధాన్యం తరలించడం లేదు. చాలాచోట్ల కడుపు మండిన రైతులు రోడ్డెక్కుతున్నరు. తెచ్చిన ధాన్యం కాంటా వేసి, లారీల్లో తరలించే ఏర్పాట్లు చేస్తే ఈ దుస్థితి రాదు. తక్షణం ప్రభుత్వం స్పందించి ఒకటి,రెండు రోజుల్లో అన్‌లోడ్ చేయించేలా చర్యలు తీసుకోవాలి. లారీలు, హమాలీల కొరత కారణంగా రవాణాలో జాప్యం జరుగుతున్నది. ప్రజాప్రతినిధులు రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదు. ధాన్యం అమ్ముకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులను పాలకపక్ష నేతలు పరామర్శించడం లేదు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలేదు. వర్షం పడితే ధాన్యం తడిసిపోతుంది. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో తూకం వేయకపోవడంతో ఎండలో ఆరబోస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తూకం వేసిన



గన్నీ బస్తాలు ఉండటం లేదు. లారీలు సకాలంలో రావడం లేదు. దీంతో ధాన్యం మిల్లులకు తరలించే వరకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నరు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. లారీల సమస్య తీవ్రంగా ఉన్నదని, అదనంగా డబ్బులు ఇవ్వాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు చెప్తున్నారు.

ఈ యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లలో అడుగడుగునా రవాణా కష్టాలు నిత్యం ఎదురవుతున్నాయి. హమాలీలు అందుబాటులో లేకపోవ డంతో పాటుగా లారీల కొరత వేధిస్తుండటంతో కల్లాల్లో ధాన్యం నిలిచి పోతుంది. రోజుల తరబడి వేచి చూస్తే కానీ ధాన్యం అమ్ము కునే పరిస్థితి లేకుండా పోయింది. దొడ్డు ధాన్యాన్ని దించుకు నేందుకు రైస్ మిల్లర్లు తీవ్రంగా సతాయిస్తున్నారు. నాలుగైదు కిలోలు తరుగు పేరిట దోచేస్తున్నారు. లేదంటే లారీల్లోని ధాన్యం సంచులు దించుకునేందుకు ససేమిరా అంటున్నారు. లారీల యజమానులు సైతం సంచికి రూ.4వరకు వసూళ్లకు పాల్పడుతున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైస్ మిల్లర్లకు తోడుగా పీఏసీఎస్ సెంటర్లలో సహకార సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. రైతులను నిలువునా ముంచేస్తున్నారు. ధాన్యం తరలించడంలో జాప్యం జరుగుతుండటం తో రైతులు రోడ్డు ఎక్కి ఆందోళనలు చేయాల్సి వస్తోంది. ఎక్కడ చూసినా గన్నీ సంచులు లేవని, లారీలు వస్తలేవని మక్కలు కాంటా వేస్తలేరని రైతులు వాపోతున్నారు. కాంటా పెట్టాలని అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు.

గన్నీ సంచులు లేవు మీరే కొనుక్కోవాలని అంటున్నారు. రైతులకు ఇది జీవన్మరణ సమస్యగా మారింది. ప్రభుత్వం వెంటనే దీనిపై దృష్టి సారించాలి. కలెక్టర్లు కూడా పెద్దగా పట్టించుకోవడం లేదని పరిస్థితులు చెబుతున్నాయి. ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తారన్నది పాలకుల చిత్తశుద్దిపై ఆధారపడి ఉంది.

## మక్కరైతుల బొక్కబోర్లా

**• కొనుగోళ్లు లేక నానా తంటాలు**

**నిజామాబాద్,మే22:** నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో మక్కలు, జొన్న రైతుల పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో జరగాల్సిన కొనుగోళ్లు ముందుకు కదలడం లేదు. అనుమతులు రాకపోవడంతో కొనుగోళ్ల పక్రియనే చేపట్టలేదు. మే 20 నుంచి జొన్న కొనుగోళ్లకు మార్క్‌ఫెడ్ ఏర్పాటు చేసింది. ఇప్పటికే మార్కెట్ యార్డుల్లో నెలల తరబడి పంట ఉత్పత్తులతో రైతులు పడిగాపులు కాస్తూ వేచి చూస్తున్నారు. మక్క రైతుల పరిస్థితి దయనీయంగానే చేరింది. కొనుగోళ్లు తూతూ మంత్రంగా చేపట్టి చేతులు ఎత్తేశారు. రూ.2400 కనీస మద్దతు ధర అన్నది ఎక్కడా అమలు కావడం లేదు. మక్క రైతులు బాధలకు ప్రభుత్వం స్పందించడం లేదు. మార్క్‌ఫెడ్ అధికార యంత్రాంగం చేతులు ఎత్తేసినట్లే కనిపిస్తోంది. కొనుగోళ్ల విషయ ంపై మౌనం పాటిస్తోంది. ప్రైవేటు కొనుగోళ్లు మినహాయించగా 8లక్షల 65వేల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటి వరకు 6లక్షల 29వేల 915 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని సేకరించారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 739 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.అన్ని చోట్ల కేంద్రాలను తెరిచారు. ప్రస్తుతం 653 చోట్ల కొనుగోళ్లు కొనసాగుతున్నాయి. 86 చోట్ల కొనుగోళ్లు పూర్తయ్యాయి. కామారెడ్డి జిల్లాలో 5లక్షల 11వేల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించేందుకు టార్గెట్ పెట్టుకున్నారు. ఇప్పటి వరకు 3లక్షల 14వేల 589 మెట్రిక్ టన్నులు సేకరించారు. 42వేల 225 మంది రైతుల నుంచి రూ.751.55 కోట్లు చెల్లింపు



లు పూర్తి చేశారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 414 కొనుగోలు కేంద్రాలు ప్రతిపాదించారు. అన్ని చోట్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగా 329 కేంద్రాల్లో ప్రస్తుతం కొనుగోళ్లు జరుగుతు న్నాయి. 67 చోట్ల కొనుగోళ్లు పూర్తి కావడంతో మూసేశారు. ఆర్భాటంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం తప్ప కొనుగోళ్లు జరగక రైతులు కల్లాలవద్దనే పడిగాపులు పడుతున్నా రు. కొన్నిచోట్ల ధాన్యం తూకం వేసి మూడు రోజులైనా, లారీలు వస్తలేవని సంచులు తీసుకుని పోవడం లేదు. తూకం వేసిన బస్తాలు ఎండల్లోనే ఎండిపోతున్నాయి. డ్రైవర్లకు రూ.2 ఇస్తేనే లారీ లు వస్తాయని చెబితే దానికీ ఒప్పుకున్న రైతులు అందుకు కూడా సరే అంటున్నారు.. అయినా లారీలు వస్తలేవని అంటున్నారు.

## భూదోపిడీ మీద ఉన్న శ్రద్ధ.. రైతన్నలపై ఏదీ..?

**భూ ఆక్రమణలపై ఎందుకు స్పందించడ లేదు**

**సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ కెటిఆర్**

**హైదరాబాద్,మే22:** కాంగ్రెస్ ప్రభుత్వానికి భూముల దోపడీ మీద ఉన్న శ్రద్ధ దేశానికి అన్నంపెట్టే రైతులపై లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. మొన్నటికి మొన్న రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి భూ హారతి ద్వారా కేసముద్రంలో అసైన్డ్ పట్టాలు ఆక్రమించాడని ఆరోపించారు. శంషాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచరులు 90 ఎకరాల సీలింగ్ భూమిని తహసీల్దార్, కలెక్టర్ స్థాయిలో ఉత్తర్వులు ఇచ్చి వేల కోట్ల భూమిని దోపిడీ ఎలా చేశారో ఏసీబీ దాడిలో దొరికారు. అయినా కూడా ఇలాంటి వాటిపై రేవంత్ రెడ్డి దృష్టి పెట్టడని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లు చేపట్టక రైతులు పిట్టల్లా రాలిపోతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం ధాన్యం కొనుగోళ్లపై చేపట్టిన సమీక్ష తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు. డబ్బు సంచుల మీద ఉన్న శ్రద్ధ ధాన్యం సంచుల సేకరణలో లేదని మండిపడ్డారు. తెలంగాణ వ్యాప్తంగా వడ్లు కొనక 45 రోజుల్లో 10 మంది చనిపోతే ఒక్కరు కూడా చనిపోలేదని సివిల్ సప్లైస్ మంత్రి ఉత్తమ్



కుమార్ రెడ్డి సిగ్గు లేకుండా అబద్దాలు ఆడుతున్నారు. మంత్రి సొంత జిల్లాలో మహ్మద్ నసీరుద్దీన్ అనే రైతుల ధాన్యం రాశిపైనే మృతి చెందాడన్నారు. జనగామ జిల్లా ఏనెబావిలో కాంటాలు పెట్టడంలేదని కాంగ్రెస్ కార్యకర్తలే ఆందోళన చేరన్నారు. ఇనేక సంఘటనలు జరిగాయన్నారు. ఓ కాంగ్రెస్ నాయకుడు మా పార్టీ నాయకుడికి ఫోన్ చేసి, ధాన్యం ప్రభుత్వం కొనుడు ఎందయ్యా, మాకు లేని పని పెట్టిండు మీ కేసీఆర్ అని చెప్తున్నాడు ఓ కాంగ్రెస్ నాయకుడు మా పార్టీ నాయకుడికి ఫోన్ చేసి ధాన్యం ప్రభుత్వం కొనుడు ఎందయ్యా, మాకు లేని పని పెట్టిండు మీ కేసీఆర్ అని చెప్తున్నాడు. రాష్ట్రంలో ఇప్పటివరకు 35? ధాన్యం కూడా కొనుగోలు చేయలేదన్నారు. కానీ రేవంత్ రెడ్డి, అతని మంత్రులు 80? కొనుగోలు చేశామని అబద్దాలు చెప్తున్నారని మండిపడ్డారు. రైతుల ఇబ్బందుల మీద అవగాహన లేకుండా రేవంత్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఊరికైనా పోదాం.. ఎక్కడన్నా మీరు చెప్పినట్లు 80 శాతం పంట కొనుగోళ్లు చేశారని నిరూపిస్తే మేము ఏ శిక్షకైనా సిద్ధమని రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఛాలెంజ్ విసిరారు. రేవంత్‌లో అగౌరవంగా మాట్లాడే భాష తనకు రాదన్నారు.

## నిజమైన పరాన్నజీవులెవరు?

దేశ సర్వోన్నత న్యాయస్థానం... సామాన్యుడి ఆఖరి ఆశాదీపం. రాజ్యాంగ నిబంధనలకు, పౌర హక్కులకు రక్షణ కవచం. అటువంటి అత్యున్నత పీఠం నుండి వెలువడే ప్రతి మాట సమాజానికి ఒక దిక్సూచి కావాలి. కానీ, అదే న్యాయస్థానం వేదికగా సాక్షాత్తూ దేశ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ నోటి నుంచి వచ్చిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు ప్రజాస్వామ్యవాదుల గుండెల్లో మంటలు రేపాయి. దేశంలో నిరుద్యోగ యువత 'బొద్దింకల్లా' తయారయ్యారని, పనిపాట లేకుండా సోషల్ మీడియాలో తిరుగుతున్నారని, ఆర్టీఐ కార్యకర్తలుగా మారి 'వ్యవస్థలపై దాడి' చేస్తున్నారన్న విమర్శలు సంచలనంగా మారాయి. ఏదో వీధి మూల రాజకీయ నాయకుడో, బాధ్యతా రహితమైన శక్తులో అన్న మాటలైతే కొట్టిపారేయవచ్చు. కానీ, రాజ్యాంగ పరిరక్షకులే ఇలాంటి సామాజిక అసహనాన్ని ప్రదర్శిస్తే, ఇక సామాన్యుడి గొంతుకకు రక్షణ ఎక్కడ? ఇక్కడ అసలు ప్రశ్న ఏమిటంటే... వ్యవస్థ లోపాలను ప్రశ్నిస్తున్న యువత బొద్దింకలా? లేక ఆ ప్రశ్నలను తట్టుకోలేక ప్రజాస్వామ్య పునాదులను లోపల నుంచి తొలిచేస్తున్న చెదలు లాంటి అధికార యంత్రాంగమా? ఒక సీనియర్ అడ్వకేట్ హోదాకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. న్యాయస్థానాలు విమర్శలకు అతీతం కావు, అలాగని వారి వ్యాఖ్యల ప్రభావం సమాజంపై తక్కువగా ఉండదు. న్యాయమూర్తులు వాడే ప్రతి పదం రాజ్యాంగ విలువల తూకంతో, అత్యంత సంయమనంతో కూడి ఉండాలి. కానీ, ఈ ఉదంతంలో రాజ్యాంగ గంభీరత కంటే సామాజిక అసహనమే స్పష్టంగా గోచరించింది."There are parasites in society..." (సమాజంలో పరాన్నజీవులు ఉన్నారు...)"There are youngsters like cockroaches..." (బొద్దింకల్లాంటి యువత ఉన్నారు...)ఈ రెండు వాక్యాలు కేవలం కోర్టు హాల్లో సాగిన వాదోపవాదాల ఆగ్రహావేశాలు కావు. ఇవి ఒక ప్రమాదకరమైన సామాజిక దృక్పథాన్ని ప్రతిబింబిస్తున్నాయి. దీని ప్రకారం... ప్రశ్నించే యువకుడు ఒక 'ప్రమాదం', సమాచారాన్ని ఆశించే ఆర్టీఐ కార్యకర్త ఒక 'పీడ', సోషల్ మీడియా ద్వారా పాలకులను నిలదీసే పౌరుడు 'వ్యవస్థకు విఘాతకుడు'. కానీ వాస్తవ చిత్రం దీనికి పూర్తిగా భిన్నంగా ఉంది.ఈ దేశంలో కోట్లాది మంది యువతీ యువకులు డిగ్రీలు, పీజీలు చేతపట్టుకుని ఉద్యోగాల కోసం అలుపెరగని పోరాటం చేస్తున్నారు. కోచింగ్ సెంటర్ల ఇరుకు గదుల్లో జీవితాలను కరిగిస్తూ, నోటిఫికేషన్ల కోసం చాతక పక్షుల్లా ఎదురుచూ స్తున్నారు. ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలు కుంచించుకు పోతున్నాయి, ప్రైవేటీకరణ కోరలు చాస్తోంది, కాంట్రాక్ట్–అవుట్‌సోర్సింగ్ విధానాలు యువత భవిష్యత్తును



అస్థిరతలోకి నెడుతున్నాయి.ఇలాంటి నైరాశ్య పూరిత వాతావరణంలో, తమ ఉనికిని చాటుకోవడానికి, సమాజంలో మార్పు కోసమో, లేదా కనీస హక్కుల రక్షణ కోసమో యువత సోషల్ మీడియాను వేదికగా చేసుకుంటున్నారు.పౌర హక్కుల ఉద్యమాల్లో భాగస్వాములవు తున్నారు. సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ద్వారా వ్యవస్థలోని లొసుగులను ఎత్తిచూపుతున్నారు. తమ ఆవేదనను వ్యక్తపరచడానికి లభించిన ఈ కనీస ప్రజాస్వామ్య మార్గాలను ఎంచుకోవడం నేరమెలా అవుతుంది? వారిని పనిపాట లేని 'బొద్దింకలు'గా ముద్రవేయడం ఏ రకమైన న్యాయం? సమాచార హక్కు చట్టం–2005 అనేది ఈ దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఒక మైలురాయి. ప్రభుత్వాల మూసిఉంచిన గదుల్లో సాగే అవినీతి భాగోతాలను బద్దలు కొట్టి, పారదర్శకతను తీసుకురావడానికి పౌరుడికి లభించిన బ్రహ్మాస్త్రం. గడిచిన రెండు దశాబ్దాలుగా ఎందరో ఆర్టీఐ కార్యకర్తలు తమ ప్రాణాలను పణంగా పెట్టి పెద్ద పెద్ద కుంభకోణాలను బయటపెట్టారు. దేశవ్యాప్తంగా వందలాది మంది ఆర్టీఐ కార్యకర్తలు బడా బాబుల చేతుల్లో దారుణంగా హత్యకు గురైన ఉదంతాలు నిత్యం పత్రికల్లో చూస్తూనే ఉన్నాం.తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అవినీతిపై పోరాడుతున్న సామాజిక కార్యకర్తలను, వ్యవస్థను ప్రశ్నిస్తున్న పౌరులను 'పరాన్నజీవులు'గా చిత్రీకరించడం అంటే... అది కేవలం ఒక వ్యక్తిగత విమర్శ కాదు. ఈ దేశ పౌర చైతన్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని అవమానించడమే. వ్యవస్థను ప్రశ్నించడం అనేది వ్యవస్థపై దాడి కాదు, అది ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు వంటిది. ప్రజలు ప్రశ్నించడం మానేస్తే రాజ్యాంగం కేవలం ఒక కాగితపు గ్రంథంగా మిగిలిపోతుంది. పౌరులు నిలదీయకపోతే పాలనా వ్యవస్థలు నియంతృత్వాలుగా మారిపోతాయి.

# పంచముఖ ఆంజనేయ స్వామి క్షేత్రం





తెలుగు పంచాంగం ప్రకారం మే, 12 మంగళవారం హనుమజ్జయంతి జరుపుకోనున్నాం. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, ఉత్సవాలు జరుగుతాయి. హనుమజ్జయంతి రోజు హనుమాన్ ఆలయాన్ని దర్శించి, పూజించడం ద్వారా అనేక శుభ ఫలితాలు పొందవచ్చునని పురాణాలు చెబుతున్నాయి. ఆంజనేయస్వామి స్వరూపాల్లో పంచముఖ స్వరూపం విశిష్టమైనది. పంచముఖ హనుమ దర్శనంతో కార్యసిద్ధి, శత్రుజయం కలుగుతాయని పండితులు చెబుతున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రా, కర్ణాటక సరిహద్దుల్లో ప్రాచీనమైన పంచముఖ హనుమ ఆలయ విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

**పంచముఖ హనుమ అవతార విశిష్టత**

పంచముఖ హనుమంతుడిని మంగళ, శనివారాల్లో, హనుమజ్జయంతి వంటి ప్రత్యేక పర్వదినాల్లో పూజించడం చాలా విశేషం. ప్రత్యేకించి ఆలయాల్లో వెలసిన పంచముఖ హనుమంతుని దర్శనంతో మానసిక ఒత్తిడి, అశాంతి తొలగడంతో పాటు శత్రువుల నుంచి రక్షణ లభిస్తుందని విశ్వాసం. అలాంటి ఒక ప్రాచీన పంచముఖ హనుమ ఆలయ విశేషాలు ఇప్పుడు చూద్దాం.

**పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం, మంత్రాలయం**

పంచముఖ అంటే ఐదు ముఖాలు కలవాడు అని అర్థం. భారత్?లో కొన్ని చోట్ల మాత్రమే పంచముఖ హనుమాన్?కు ఆలయాలు ఉన్నాయి. వాటిలో ఒకటి ఆంధ్ర కర్ణాటక సరిహద్దులో ఉంది.

**రాఘవేంద్రునికి దర్శనమిచ్చిన పంచముఖ హనుమ**

కర్ణాటకలోని రాయచూరు జిల్లాలో తుంగభద్రా నదికి ఇటువైపు మంత్రాలయం ఆంధ్రప్రదేశ్?కు చెందింది. అటువేపు గాణదాల కర్ణాటక రాష్ట్రానికి చెందింది. చుట్టూ కొండలతో అందమైన ప్రకృతి ఒడిలో దగ్గరలో తుంగభద్రా నది తీరంలో ప్రశాంత మైన వాతావరణంలో హనుమంతుడు శ్రీ రాఘవేంద్ర స్వామికి పంచముఖ అవతారంలో దర్శనమిచ్చాడని స్థల పురాణం. అందుకే ఈ ప్రాంతం పంచముఖిగా ప్రసిద్ధి చెందింది. మంత్రాలయానికి 21 కి. మీ. దూరంలో పంచముఖి అనే ఊరు ఉంది. ఇక్కడ ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందింది.

**పంచముఖ ప్రాశస్త్యం**

ఈ ఆలయంలో పంచముఖ ఆంజనేయుని విగ్రహం ఐదు ముఖాలు, పది ఆయుధాలతో భక్తులకు దర్శనమిస్తుంది. హనుమంతుడు, నరసింహుడు, గరుడుడు, వరాహుడు, హయగ్రీవుల కలిసిన స్వరూపమే పంచముఖ ఆంజనేయస్వామి స్వరూపం. రామాయణం ప్రకారం హనుమంతుడు 'మై రావణుని' సంహార సమయంలో ఈ పంచముఖ అవతారాన్ని స్వీకరించినట్లుగా కంభ రామాయణంలో వివరించి ఉంది. సృష్టిలో ఆవరించిన గాలి, నీరు, ఆకాశం, భూమి, అగ్ని అనే పంచభూతాలను తనలో ఇముడ్చుకున్న ఈ ఆంజనేయ స్వామి భక్తుల పాలిట కొంగుబంగారమై విరాజిల్లుతున్నాడు.

**ఆలయ స్థల పురాణం**

మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్ర స్వామి తన దేశ సంచారంలో భాగంగా తుంగభద్రా నదీ తీరాన ఉన్నప్పుడు తుంగభద్రా నదికి ఆవల ఉన్న గాణదాళ, బిక్షాలయ అనే గ్రామాలను దర్శించే వారు. గాణదాళలో ఒక కొండ గుహలో శ్రీ రాఘవేంద్ర స్వామి పన్నెండు సంవత్సరాలు తపస్సు చేసారు. ఇక్కడే రాఘవేంద్రునికి హనుమంతుడు దర్శనమిచ్చినట్లుగా తెలుస్తోంది. స్వయంభువుగా రాతిపై వెలసిన ఆంజనేయ స్వామిని శ్రీ గురు రాఘవేంద్ర స్వామి కొలిచిన పంచముఖ హనుమ ఆలయంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి గుహలో పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ రూపంలో కాకుండా, రాతిపై వెలిసినట్లు కనిపిస్తాడు.

**ఆలయ విశేషాలు**

పంచముఖ హనుమాన్ ఆలయంలో సహజసిద్ధంగా ఏర్పడ్డ కొన్ని ఆకృతులు ఆశ్చర్యం కలిగిస్తాయి. రాతిపై స్వయంభువుగా ప్రకటితమైన హనుమ స్వరూపం అబ్బురపర స్తుంది. అలాగే మంచం తలగడ, విమానం, తాబేలు, పాదుకలు, ఇంకా ఎన్నో సహజసిద్ధ ఆకారాలు ఈ గుహలో దర్శనమిస్తాయి.

**పూజోత్సవాలు**

పంచముఖ హనుమ ఆలయంలో ప్రతి రోజు నిత్య పూజాదికాలు నిర్విఘ్నంగా నిర్వహిస్తుం టారు. ఈ ప్రాంతంలో శ్రీ రాఘవేంద్ర స్వామి శిష్యులైన అనంతాచార్యులు రుద్రదేవుడు, గణపతి, నాగ దేవుని విగ్రహాలను కూడా ప్రతిష్ఠించారు. ప్రతి మంగళవారం, శనివారం ఇక్కడ భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది. అలాగే హనుమజ్జయంతి, శ్రీరామనవమి వంటి పర్వదినాల్లో ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఈ సందర్భంగా ఇటు ఆంధ్రప్రదేశ్ నుంచి, అటు టక నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారు.

**ఎలా చేరుకోవాలి?**

ఆంధ్రప్రదేశ్?లోని మంత్రాలయం నుంచి ప్రైవేటు వాహనాల్లో పంచముఖ హనుమ ఆలయానికి చేరుకోవచ్చు. పంచ ముఖి ఆంజనేయుని స్వరూపంలో తూర్పు దిక్కుని చూసే ఆంజనేయుడు మనోభీష్టాలు తీరుస్తాడని, దక్షిణ దిక్కు చూసే ఉగ్ర నరసింహుడు అభీష్ట సిద్ధిని, పడమర దిక్కుని చూసే గరుడుడు సకల సౌభాగ్యాన్ని, ఉత్తర దిక్కుని చూసే వరాహ స్వామి ధన ప్రాప్తిని, ఊర్ధ్వ ముఖుడైన హయగ్రీవుడు సర్వ విద్యా ప్రాప్తిని సిద్ధింపజేస్తారని ప్రతీతి. మనం కూడా ఈ హనుమజ్జయంతి రోజు పంచముఖ హనుమను దర్శించి పంచ సిద్ధులను పొందుదాం. జైశ్రీరామ్! ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు చూసే గరుడుడు సకల సౌభాగ్యాన్ని, ఉత్తర దిక్కుని చూసే వరాహ స్వామి ధన ప్రాప్తిని, ఊర్ధ్వ ముఖుడైన హయగ్రీవుడు సర్వ నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# తిరుపతి గోవిందరాజ స్వామి బ్రహ్మోత్సవాలు- ఏ రోజు ఏ వాహన సేవ జరగనుంది?



తిరుపతిలోని శ్రీ గోవిందరాజ స్వామి ఆలయం అత్యంత పురాతనమైన ఆలయం. దాదాపు వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయం ఎత్తైన గోపురాలతో, అబ్బురపరిచే శిల్పకళా వైభవంతో అలరారుతోంది. తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో ఉన్న శ్రీ గోవిందరాజ స్వామి ఆలయంలో ప్రతి ఏటా బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఈ ఏడాది మే 22, శుక్రవారం అంకురార్పణతో గోవింద రాజ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. బ్రహ్మోత్సవాలంటే?

సాధారణంగా ప్రాచీన దేవాలయాల్లో ఏడాదికోసారి జరిగే ఉత్సవాలను బ్రహ్మోత్సవాలని అంటారు. సాక్షాత్తు బ్రహ్మదేవుడు స్వయంగా ఈ ఉత్సవాలు ప్రారంభించడం వలన ఈ ఉత్సవాలకు బ్రహ్మోత్సవాలని పేరు వచ్చింది. ఈ ఉత్సవాలు సాధారణంగా 10 రోజుల పాటు జరుగుతాయి. బ్రహ్మోత్సవాలలో స్వామివారు రోజుకొక అవతారంతో భక్తులను అనుగ్రహిస్తారు. బ్రహ్మాండ పురాణంలో ఈ బ్రహ్మోత్సవాలను యజ్ఞంతో సమానమైన ఫలితాన్ని ఇచ్చే ఉత్సవాలుగా పేర్కొన్నారు. అందుకే ఒక గొప్ప యజ్ఞం చేసాక యజ్ఞకర్తలు అవభృథ స్నానం ఎలా చేస్తారో, అలాగే బ్రహ్మోత్సవాలు పూర్తయ్యాక పవిత్ర పుష్కరిణిలో చక్రస్నానం నిర్వహిస్తారు. తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో వైశాఖ మాసంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతాయి. ఆ విశేషాలు ఇప్పుడు చూద్దాం.

గోవిందరాజ స్వామి వైభవం

తిరుమల శ్రీనివాసుని దర్శనానికి వెళ్లే భక్తులు గోవిందరాజ స్వామిని కూడా దర్శించుకోవడం సంప్రదాయం. ఈ క్రమంలో గోవిందరాజ స్వామి కోవెల ఎప్పుడు భక్తులతో సందడిగా ఉంటుంది. స్థానికుల కథనం ప్రకారం గోవిందరాజుని శ్రీనివాసునికి అన్నగా భావిస్తారు. శ్రీనివాసుని వడ్డికాసుల్ని కొలవడంతో అలిసి పోయిన స్వామి తలకింద కుంచం అంటే కొలిచే పాత్రను ఉంచుకుని విశ్రాంతి తీసుకుంటున్నారని చెబుతారు. దానికి తగ్గట్లే గర్భాలయంలో స్వామి తలకింద కుంచం పెట్టుకుని విశ్రాంతి భంగిమలో దర్శనమిస్తాడు.

గోవిందరాజుని బ్రహ్మోత్సవ శోభ

తిరుమల శ్రీనివాసుని ఆలయంలో జరిగినట్లే గోవిందరాజ స్వామి ఆలయంలో కూడా ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఈ ఏడాది మే 22, శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలు విశేషాలు చూద్దాం.

మే 22, శుక్రవారం: తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి ఆలయంలో సాయంత్రం జరిగే సేనాపతి ఉత్సవం, అంకురార్పణతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుడతారు.

మే 23, శనివారం: ఉదయం తిరుచ్చి ఉత్సవం, ధ్వజారోహణం. రాత్రి పెద్దశేష వాహనం

మే 24, ఆదివారం: ఉదయం చిన్నశేష వాహనం, రాత్రి హంస వాహనం

మే 25, సోమవారం: ఉదయం సింహ వాహనం, రాత్రి ముత్యపు పందిరి వాహనం

మే 26, మంగళవారం: ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి సర్వభూపాల వాహనం

మే 27, బుధవారం: ఉదయం పల్లకిలో మోహిని అవతార ఉత్సవం, రాత్రి గరుడ వాహనంమే 28, గురువారం: ఉదయం హనుమద్ వాహనం, సాయంత్రం వసంతోత్సవం, రాత్రి గజ వాహనం

మే 29, శుక్రవారం: ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం

మే 30, శనివారం: ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వ వాహనం.

మే 31, ఆదివారం: ఉదయం పల్లకి ఉత్సవం, చక్రస్నానం, తీర్థవారీ అవభృథ స్నానం, సాయంత్రం తిరుచ్చి ఉత్సవం, రాత్రి ధ్వజావరోహణం

శ్రీ గోవిందరాజ స్వామి వారి బ్రహ్మోత్సవాలు మే 31, ఆదివారం రాత్రి జరిగే ధ్వజావరోహణం తో ముగుస్తాయి. బ్రహ్మోత్సవాలు జరిగే సమయంలో ముక్కోటి దేవతలు భూలోకానికి తరలి వస్తారని విశ్వాసం. అందుకే బ్రహ్మోత్సవాల సమయంలో స్వామిని దర్శించుకోవడం వలన సకల శుభాలు చేకూరుతాయని అంటారు. శ్రీ గోవిందరాజ స్వామి వారి బ్రహ్మోత్సవాలు వీక్షించడానికి మనం కూడా తరలి వెళ్దాం. గోవిందరాజ స్వామి అనుగ్రహంతో సకల శుభాలు


# భారత్‌లో 'నార్టన్ అట్లాస్' ఉత్పత్తి షురూ- లాంచ్ ఎప్పుడంటే?



బ్రిటిష్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ తన మిడ్-సైజ్ అడ్వెంచర్ టూరింగ్ మోటార్‌సైకిల్ "నార్టన్ అట్లాస్"ను భారత మార్కెట్లోకి తీసుకురానుంది. కంపెనీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ బైక్‌ను మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం కింద పూర్తిగా దేశీయంగానే తయారు చేయనున్నారు.భార త్‌లో నార్టన్ బ్రాండ్ 2026 రెండో అర్ధభాగంలో ఎంట్రీ ఇవ్వనుందని సమాచారం. దీనితో పాటు "నార్టన్ అట్లాస్", "నార్టన్ అట్లాస్ +u"తోపాటు "నార్టన్ మ్యాంక్స్ =" ఫ్లాగ్‌షిప్ సూపర్‌బైక్?ను కూడా పరిచయం చేసే అవకాశం ఉంది. కంపెనీ ఇంకా "అట్లాస్" పూర్తి స్పెసిఫికేషన్లను అధికారికంగా ప్రకటించలేదు. అయితే, ఇది సుమారు 68--70 ఎప్త్రజూ పవర్? ఉత్పత్తి చేయగల 585ఎఎ ప్యారలల్-ట్విన్ ఇంజిన్?తో వస్తుందని పలు నివేదికలు సూచిస్తున్నాయి

2020లో "ఎూూ మోటార్ కంపెనీ", "నార్టన్ మోటార్?సైకిల్ కంపెనీ"ని కొనుగోలు చేసింది. దీంతో భారత్‌లో నార్టన్ బైక్‌ల తయారీకి మార్గం సుగమమైంది. తాజాగా ఒక మీడియా నివేదిక ప్రకారం, స్పెయిన్‌లో జరిగిన "నార్టన్ మ్యాంక్స్ =" ప్రెస్ రైడ్‌లో ఎూూ సంస్థ "నార్టన్ అట్లాస్" మోడల్‌ను పూర్తిగా హోసూర్ ప్లాంట్‌ల ోనే తయారు చేయనున్నట్లు ధృవీకరించిందిటు చేయగల సస్పెన్షన్, వివిధ రైడ్ మోడ్‌లు ఉంటాయని అంచనా. నార్టన్ ఫ్లాగ్‌షిప్ సూపర్‌బైక్ "మ్యాంక్స్ =" తరహాలోనే "అట్లాస్"లో కూడా 6-యాక్సిస్ ×వీఖ ఉండొచ్చు. ఈ ×వీఖ కారణంగా కార్నరింగ్ ూదీూ, కార్నరింగ్ ట్రాక్షన్ కంట్రోల్, స్లైడ్ కంట్రోల్, వీలీ కంట్రోల్, కార్నరింగ్ క్రూయిజ్ కంట్రోల్ వంటి అధునాతన భద్రతా ఫీచర్లు అందుబాటులోకి వస్తాయి. హోసూర్‌లో తయారవుతున్న నార్టన్ అట్లాస్ బైక్‌లను వాటి వాణిజ్యపరమైన విడుదలకు ముందుగా భారత రోడ్లపై టెస్టింగ్ చేస్తున్నట్లు ఎూూ మోటార్ ధృవీకరించింది. భారతదేశంలో నార్టన్ అట్లాస్ ధర సుమారు ?6--6.5 లక్షలు (ఎక్స్-షోరూమ్) ఉండొచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. సాధ్యాసాధ్యాలను బట్టి, నార్టన్ అట్లాస్ తయారీని తర్వాత ఇతర దేశాల్లో కూడా చేపట్టే అవకాశం ఉంది. దీనికోసం ఎూూ మోటార్ కంపెనీకి చెందిన విదేశీ తయారీ కేంద్రాలను ఉపయోగించనున్నారు. భారత్ వెలుపల ఎూూకు రెండు ప్రధాన తయారీ కేంద్రాలు ఉన్నాయి. ఒకటి ఇండోనేషియాలోని . దీంతో భారత్‌లో విడుదలయ్యే మొదటి నార్టన్ మోడల్ ఇదే కానుంది. భారత్‌లో "నార్టన్ అట్లాస్?"ను "దీవీఠ ఖీ 450 +ూ" మాదిరిగానే ఒక ప్రత్యేక అసెంబ్లీ లైన్‌లో తయారు చేయనున్నారు. ఈ "నార్టన్ అట్లాస్?" రెండు వేరియంట్లలో మార్కెట్‌లోకి ఎంట్రీ ఇవ్వనుంది. వీటిలో కాస్ట్ అలాయ్ వీల్స్‌తో కూడిన +u వెర్షన్ ఒకటి. నార్టన్ అట్లాస్ ఫీచర్లు: కొత్త నార్టన్ అట్లాస్ అనేక ప్రీమియం ఫీచర్లతో వస్తుందని భావిస్తున్నారు. ఇందులో 8-అంగుళాల ల డిస్‌ప్లే, కీ-లెస్ ఇగ్నిషన్, సర్దుబాటు చేయగల సస్పెన్షన్, వివిధ రైడ్ మోడ్‌లు ఉంటాయని అంచనా. నార్టన్ ఫ్లాగ్‌షిప్ సూపర్‌బైక్ "మ్యాంక్స్ =" తరహాలోనే "అట్లాస్"లో కూడా 6-యాక్సిస్ ×వీఖ ఉండొచ్చు. ఈ ×వీఖ కారణంగా కార్నరింగ్ ూదీూ, కార్నరింగ్ ట్రాక్షన్ కంట్రోల్, స్లైడ్ కంట్రోల్, వీలీ కంట్రోల్, కార్నరింగ్ క్రూయిజ్ కంట్రోల్ వంటి అధునాతన భద్రతా ఫీచర్లు అందుబాటులోకి వస్తాయి. హోసూర్‌లో తయారవుతున్న నార్టన్ అట్లాస్ బైక్‌లను వాటి వాణిజ్యపరమైన విడుదలకు ముందుగా భారత రోడ్లపై టెస్టింగ్ చేస్తున్నట్లు ఎూూ మోటార్ ధృవీకరించింది. భారతదేశంలో నార్టన్ అట్లాస్ ధర సుమారు ?6--6.5 లక్షలు (ఎక్స్-షోరూమ్) ఉండొచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. సాధ్యాసాధ్యాలను బట్టి, నార్టన్ అట్లాస్ తయారీని తర్వాత ఇతర దేశాల్లో కూడా చేపట్టే అవకాశం ఉంది. దీనికోసం ఎూూ మోటార్ కంపెనీకి చెందిన విదేశీ తయారీ కేంద్రాలను ఉపయోగించనున్నారు. భారత్ వెలుపల ఎూూకు రెండు ప్రధాన తయారీ కేంద్రాలు ఉన్నాయి. ఒకటి ఇండోనేషియాలోని కరవాంగ్‌లో, రెండోది ఖఖలోని వెస్ట్ మిడ్‌లాండ్స్‌లో ఉన్న సోలిహల్‌లో ఉంది. సోలిహల్ కేంద్రం నార్టన్ మోటార్‌సైకిల్స్‌కు గ్లోబల్ డిజైన్, రీసెర్చ్, ప్రొడక్షన్ హబ్‌గా ఉంది.

# మేకప్ ప్రొడక్ట్స్ కొంటున్నారా? - టెస్ట్ చేసే ముందు ఈ జాగ్రత్తలు పాటించాలట!



: ఏదైనా మాల్‌కు వెళ్లి దుస్తులు కొనాలంటే ముందుగా ట్రైల్ వేస్తాం. కొన్ని రకాల ఆహార పదార్థాల్నీ రుచి చూశాకే కొంటాం. మరి, మేకప్ ఉత్పత్తుల మాటేంటి దీనికీ ప్రస్తుతం షాపింగ్ మాల్స్‌లో మేకప్‌టెస్టర్ కౌంటర్లు ఏర్పాటయ్యాయి. దీంతో మేకప్ సామాన్లు కొనాలనుకున్నవారు ఆయా ప్రొడక్ట్స్?ను ట్రయల్స్? వేసి తీసుకుంటున్నారు. అయితే, వందలాది మంది చేతులు మారే ఈ మేకప్ టెస్టర్లపై వివిధ వ్యాధికారక క్రిములు వృద్ధి చెందుతాయని.. తమకు నప్పాయో, లేదో శాంపిల్ టెస్ట్ చేసుకునే క్రమంలో ఇవి ఒకరి నుంచి మరొకరికి సంక్రమించే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. అందుకే మేకప్ టెస్టర్లు ప్రయత్నించే విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. మరి, అవేంటో ఈ స్టోరీలో చూద్దాం. ఈ నిర్లక్ష్యం వల్లే సమస్యలు: మేకప్ వేసుకోవడమంటే ఏ అమ్మాయికైనా ఇష్టమే. అయితే తమ చర్మతత్వానికి ఏ షేడ్ నప్పుతుందో టెస్ట్ చేసుకోకుండా మేకప్ ఉత్పత్తుల్ని కొనలేరు. అందుకే మేకప్ స్టోర్లు, షాపింగ్ మాల్స్‌లో ఉండే టెస్టర్ కౌంటర్ దగ్గరికి పరుగులు పెడతారు అమ్మాయిలు. అయితే ఆ శాంపిల్స్ ప్రయత్నించే క్రమంలో ఇంతకుముందు వీటిని మరెంతోమంది ప్రయత్నించి ఉంటారన్న కనీస ఆలోచన కూడా రాదు. ఎన్ని కావాలంటే అన్ని షేడ్స్ ప్రయత్నించి చూస్తారు. కొంతమందైతే కొనకపోయినా అత్యుత్సాహంతో వీటిని ట్రై చేస్తుంటారు. అయితే ఈ నిర్లక్ష్యం తీవ్ర ఆరోగ్య, చర్మ సమస్యల్ని తెచ్చి పెడుతుందంటున్నారు నిపుణులు. మేకప్ టెస్ట్ చేసేటప్పుడు ఈ జాగ్రత్తలు తప్పనిసరి: మేకప్ టెస్టర్లను ఉపయోగించే క్రమంలో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే చర్మ సమస్యలకు దూరంగా, సురక్షితంగా ఉండచ్చని సౌందర్య నిపుణులు చెబుతున్నారు. అవేంటంటే..

ముఖానికి, చర్మానికి ఉపయోగించే ఉత్పత్తుల్ని వాడే ముందు ఏ విధంగా అయితే ప్యాచ్ టెస్ట్ చేసుకుంటామో.. మేకప్ టెస్టర్లనూ అలా శాంపిల్ టెస్ట్ చేసుకోవాలంటున్నారు నిపుణులు. కాబట్టి వాటిని నేరుగా ఫేస్?, లిప్స్?, కళ్లకు అప్లై చేయకుండా.. చేతి వెనక భాగంలో రాసుకొని సూట్? అవుతుందో, లేదో చూసుకోవాలని చెబుతున్నారు. ఆపై టిష్యూతో తుడిచేసుకొని శానిటైజ్ చేసుకోవాలంటున్నారు. మేకప్ ప్రొడక్ట్స్? బేస్?ను పట్టుకునేముందు శానిటైజర్‌ని స్ప్రే చేయడం లేదంటే ఆల్కహాల్ వైప్స్‌తో వాటిని శుభ్రం చేయడం ముఖ్యమంట న్నారు. అలాగే ఆయా ఉత్పత్తుల్ని ట్రై చేశాక చేతుల్ని మరోసారి శానిటైజ్ చేసుకోవడమూ ముఖ్యమే అంటున్నారు. ఫలితంగా ఇన్ఫెక్షన్ల ముప్పు కొంతవరకు తగ్గుతుందని సూచిసు న్నారు. మురికిగా ఉన్న మేకప్ ఉత్పత్తులు, మూత తెరిచి ఉన్న వాటిని ప్రయత్నించ కపోవడమే మంచిదంటున్నారు నిపుణులు.

మేకప్ టెస్టర్ కౌంటర్లలో ఒకసారి వాడి పడేసే డిస్పోజబుల్ అప్లికేటర్లు ఉంటాయి. కొత్తవి తీసుకొని, వాటిని ఉపయోగించాక డస్ట్‌బిన్‌లో ఎఇన్ఫెక్షన్ల వ్యాప్తిని తగ్గించచ్చంటున్నారు.

ఈ జాగ్రత్తలన్నీ పాటించడంతోపాటు మీరు ఎంచుకున్న మేకప్ ఉత్పత్తుల వల్ల చర్మ సమస్యలేవైనా వచ్చినా, అవి పడకపోయినా.. వాటి వాడకాన్ని ఆపేసి డాక్టర్‌ని సంప్రదించడం సత్వర చికిత్స తీసుకోవచ్చని సూచిస్తున్నారు

శనివారం,
మే 23, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



## వెంకటేశ్వర స్వామి బంగారు కిరీటం తాకట్టు



**గుడివాడ : మే 22,**
గుడివాడలో ఘోర కలియుగ వింత మోసం.. వెంకటేశ్వర స్వామి బంగారు కిరీటం తాకట్టు కోటి విలువైన కిరీటం మాయం రూ.38 లక్షలకే కిరీటాన్ని తాకట్టు పెట్టిన ట్రస్ట్ 2025 జనవరిలో ఆలయానికి దానం చేసిన వృద్ధ దంపతులు
ఆలయ ప్రెసిడెంట్ మోహనరావుపై కేసు నమోదు రంగంలోకి దిగిన దేవాదాయ శాఖ అధికారులుతాకట్టు వ్యాపారి రాజస్థాన్‌లో ఉన్నట్టు గుర్తింపు దాతల ఫిర్యాదుతో కదిలిన పోలీస్ యంత్రాంగం

## గోవులు,పశువుల అక్రమ రవాణాను అరికట్టాలని

**- హైదరాబాద్ పట్టణంలోని డి.జి.పి కార్యాలయంలో డి.జి.పి సి.వి.ఆనంద్ కు వినతి పత్రం అందజేత**
**- సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు**




**కొమరంభీమ్ ఆసిఫాబాద్ :మే 22**
**ప్రతినిధి :**తెలంగాణ రాష్ట్రం లో జోరుగా గుట్టు చప్పుడు కాకుండాఅక్రమంగా మహారాష్ట్ర, చత్తీస్గడ్ నుండి సిర్పూర్ నియోజకవర్గం మీదుగా హైదరాబాద్ కు గోవులు,పశువుల అక్రమ రవాణా విపరీతంగా పెరిగిపోయిందని, కౌటాలలోని పశువుల వారసంతను అడ్డాగా చేసుకుని పశువుల స్మగ్లర్లు రెచ్చిపోతున్నారని తెలిపారు. ఇంకోవైపు పోలీసులు గోరక్షా దళ సభ్యులను బైండ్ ఓవర్ చేసి, పశువుల అక్రమ రవాణాను అడ్డుకుంటే కేసులు పెట్టి రిమాండ్ చేస్తామని బెదిరిస్తున్నారని అన్నారు.లివిపరీతంగా పెరిగిన పశువుల స్మగ్లింగ్ ను అరికట్టడానికి,2026మే 16న కౌటాల పశువుల సంత మూసి వేశారని, తరువాత ప్రభుత్వం లోని పెద్దల ఒత్తిడి మేరకు 20 వ తేదీన మళ్లీ సంతను ప్రారంభించారని, పోలీసులే దగ్గరుండి పశువుల అక్రమ రవాణాను ప్రోత్సహించడం అన్యాయమని,
వెంటనే కౌటాలలోని పశువుల వారసంతను మూసి వేసి పెద్ద ఎత్తున జరుగుతున్న పశువుల స్మగ్లింగ్ ను అరికట్టాలని పేర్కొన్నారు.


## దేశంలో మరో సమర శంఖం..

**- ఏపీతో సహా 24 స్థానాలకు నోటిఫికేషన్**



**దిల్లీ : మే 22,** :రాజ్యసభకు సంబంధించి దేశవ్యాప్తంగా ఖాళీ అవుతున్న 24 స్థానాల భర్తీకి కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 10 రాష్ట్రాల పరిధిలోని ఈ స్థానాలకు జూన్ 1న అధికారికంగా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది.జూన్ 8 వరకు అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేసుకోవచ్చని, మరుసటి రోజైన జూన్ 9న నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ఉంటుందని ఈసీ స్పష్టం చేసింది. పోటీ నుంచి తప్పుకోవాలనుకునే అభ్యర్థులు జూన్ 11లోపు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడానికి గడువు విధించారు

## తునికాకు కోసం అడవికి వెళ్లిన మహిళలపై పెద్దపులి దాడి.. నలుగురు మృతి



**మహారాష్ట్ర, చంద్రపూర్ : మే 22,** :ఈ ఘటన మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లాలోని సిందేవాహి తహసీల్‌లోని గుంజవాహి ప్రాంతంలో శుక్రవారం ఉదయం ఈ దారుణ సంఘటన జరిగింది. అడవిలో మాటువేసి ఉన్న ఒక పులి, తునికాకులు ఏరుకోవడానికి వెళ్లిన నలుగురు మహిళలపై ఘోరంగా దాడి చేసి వారిని చంపేసింది.నివేదికల ప్రకారం, గుంజవాహి గ్రామానికి చెందిన ఈ మహిళలు, ఎప్పటిలాగే తునికి ఆకులను సేకరించడానికి ఈ ఉదయం గ్రామానికి సమీపంలోని దట్టమైన అడవికి వెళ్లారు. ఆ మహిళలు పనిలో నిమగ్నమై ఉండగా, పొదల్లో నక్కి ఉన్న పులి అకస్మాత్తుగా వారిపై దాడి చేసింది. ఆ పులి ఆ నలుగురు మహిళలను గాయపరిచి చంపేసింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సమాచారం అందుకున్న వెంటనే, స్థానిక పోలీసు, అటవీ శాఖ ఉన్నతాధికారులు భారీ భద్రతా బలగాలతో సంఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాలను స్వాధీనం చేసుకుని, తదుపరి దర్యాప్తు ప్రారంభించారు. పులిదాడిలో ప్రాణాలు కోల్పోయిన మహిళల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## బిబ్రా జీపీ లోని అంబేద్కర్ కాలనీ వాసుల నీళ్ల సమస్యలు పరిష్కరించాలని,,.ఆందోళన



**కొమరంబీమ్ ఆసిఫాబాద్ :, మే 22, :**
కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలం బిబ్రా జీపీలోని అంబేద్కర్ కాలనీ లో దాదాపు 60కుటుంబాలు ఉన్నాయని గత వారం నుండిమిషన్ భగీరది నీళ్లు సరఫరా చేయడం లేదని, అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని, వాడాలో ఒక్క బోరింగ్ కూడా లేదని, నీళ్ల కోసం దాదాపు 2కిలోమీటర్ దూరం కాలి నడక న వెళ్లి నీళ్ల తెచ్చుకుంటున్నామని చాలా కష్టం అవుతుందని స్థానిక నాయకులకు, సర్పంచ్ కు ఎవ్వరికి చెప్పిన చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే నీళ్ల సౌకర్యం కల్పించాలని అంబేద్కర్ కాలనీ వాసులు వేడుకొంటున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లాను రోల్ మోడల్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్
- అధికారుల ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే ప్రజా పాలన విజయవంతం
- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు
- అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు అందాలి
- పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు
- ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాలి
- ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య
- ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశం ఘనంగా నిర్వహణ




**భద్రాద్రి కొత్తగూడెం:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను రోల్ మోడల్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం క్లబ్‌లో జిల్లా స్థాయి సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షత వహించగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర, భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సంక్షేమ అభివృద్ధి ప్రదర్శన స్టాల్స్‌ను పరిశీలించారు. ఆయా శాఖలు అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, క్షేత్రస్థాయిలో చేపడుతున్న కార్యక్రమాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు పారదర్శక పాలన అందించాలనే లక్ష్యంతో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. కార్యక్రమం ప్రారంభ దశలో జిల్లాలోని సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాలు, వార్డుల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు, సంక్షేమ వారోత్సవాలు, ఆరోగ్య శిబిరాలు విస్తృత స్థాయిలో చేపట్టినట్లు తెలిపారు. గ్రామపంచాయతీలు మండలాలు మున్సిపాలిటీల స్థాయిలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నాయని అన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు సమిష్టిగా పని చేస్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను రోల్ మోడల్ జిల్లాగా తీర్చిదిద్దవచ్చన్నారు. ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయాలని సూచించారు.కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అయినా తమ విధానాలు సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలంటే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు అంకితభావంతో పని చేస్తే గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ప్రతి శాఖ తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా వివిధ శాఖల, ప్రజా ప్రతినిధుల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై స్పష్టమైన అవగాహన ఏర్పడిందన్నారు. జూన్ 12న నిర్వహించనున్న ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక ముగింపు ఉత్సవాలను జిల్లావ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు.
పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. మహాలక్ష్మి పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలను ప్రజలకు సమర్థవంతంగా అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. గ్రామ మండల జిల్లా రాష్ట్ర స్థాయిల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడమే ప్రధాన లక్ష్యమన్నారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా నిరంతర పర్యవేక్షణతో పని చేయాలని సూచించారు. రాష్ట్రంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను ఆదర్శ జిల్లాగా నిలిపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. అయితే ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరింత చేరువ అవుతున్నాయని అన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని విధంగా తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పలు పథకాలు అమలు చేస్తోందన్నారు. ఈ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా పని చేయాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సర్పంచులు, వార్డు మెంబర్లు, ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడేషన్ కార్డుల జారీ విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

**- తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్.**



**దంతాలపల్లి :**సుమారు 50 రోజులు గడిచిన జర్నలిస్టులకు అక్రిడిషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ముందుకు సాగడం లేదు ఎక్కడేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అక్రిడేషన్ కార్డుల కోసం అర్హులైన జర్నలిస్టులు ఎదురుచూస్తున్నారని తెలంగాణ జర్నలిస్ట అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలోనైనా జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందా లేదా అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నత్త నడక నడుస్తున్న ఆక్రిడేషన్ ప్రక్రియపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు పంపిణీ చేసి జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళుందని ముఖ్యమంత్రి మాటల్లో అభివృద్ధి చేతలు మాత్రం గడప దాటడం లేదని అన్నారు. జర్నలిస్టుల గొంతు వినండి అక్రిడేషన్ కార్డులో ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ కోరారు.

## కార్మిక హక్కుల రక్షణకై పోరాటమే పర్సాకు ఇచ్చే ఘనమైన నివాళి

- సిపిఎం సీనియర్ నాయకులు రాజారావు
- కార్మికవర్గ పోరాటాల దిక్సూచి పర్స
- పర్సా సత్యనారాయణ వర్ధంతి సందర్భంగా స్థూపావిష్కరణ సభలో వక్తలు



**భద్రాద్రి కొత్తగూడెం:**కార్మిక హక్కుల రక్షణకై పోరాటాలు ఉధృతం చేయడమే పర్సా సత్యనారాయణకు ఇచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు పి రాజారావు అన్నారు. కార్మిక ఉద్యమ నేత వీర తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మాజీ ఎమ్మెల్యే పర్స సత్యనారాయణ 11వ వర్ధంతి సందర్భంగా స్థానిక సెవెన్ హిల్స్ దగ్గర నిర్మించిన పర్స స్థూపాన్ని శుక్రవారం రాజారావు ఆవిష్కరించారు. ముందుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో రాజారావు మాట్లాడుతూ మొదట గుంటూరు జిల్లా నుండి కారేపల్లికి వచ్చి పర్సా అక్కడి గ్రామస్తులతో పరిచయాలు పెంచుకున్నారు. గ్రామస్థులు పర్సాకు ఏదైనా ఉద్యోగం ఇప్పించాలనుకున్నారునీ,మిన్నికంటి పర్వతాలు అనే మిత్రుడు పర్సాకు ఉద్యోగం వచ్చే వరకూ తనింటిలోనే ఆశ్రయం కల్పించాడనీ గుర్తు చేశారు. ఓ రోజున ఆయన పర్సను సింగరేణి హెడ్డాఫీసులో గుమాస్తాగా పనిచేసే దేవూరు శేషగిరిరావుకు పరిచయంచేశాడని అప్పటికే శేషగిరిరావును సింగరేణిలో కమ్యూనిస్టు పార్టీని నిర్మించేందుకు సుందరయ్య కొత్తగూడెంకు పంపారనీ గుర్తు చేశారు. ఆయన పరిచయంతో పర్స ఉద్యోగం సంపాదించారు. ఆయనకు కార్మికోద్యమంతో పరిచయాలు ఏర్పడ్డాయానీ వివరించారు.
నిర్బంధ కాలంలో కార్మికోద్యమ నిర్మాత పర్సా అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు.
1966లో ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు అనే నినాదంతో సాగుతున్న పోరాటంలో భాగంగా పార్టీ నిర్ణయం మేరకు ప్రభుత్వ వ్యతిరేక పోరాటంలో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారనీ తెలిపారు.కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్న పర్సపర్స సత్యనారాయణ కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకునేవాడని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ తెలిపారు. తాను ఎక్కడున్నా కార్యకర్తల బాగోగులు యోగక్షేమాలు కోరుతూ ఉత్తర ప్రత్యుత్తరాలు నడిపేవాడని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మహాసభల సందర్భంగా పరస సత్యనారాయణ మాటలు కార్యకర్తలను ఉత్తేజపరిచేవారని ఉద్యమానికి కార్యోన్ముకులుల చేసే విధంగా తన ప్రసంగాలు ఉండేవని తెలిపారు. ఏపీ రాష్ట్ర కమిటీ సభ్యులు మంతెన సీతారాం మాట్లాడుతూ పర్సా తన యావత్ జీవితం కార్మిక ఉద్యమానికి కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి అంకితం చేశారని అన్నారు. తన హాస్పిటల్లో చికిత్స పొందుతున్న సందర్భంలో ప్రజలు ఇచ్చిన డబ్బును కూడా సిఐటియు ఉద్యమానికి విరాళంగా ఇచ్చారని కార్మికు ఉద్యమం పట్ల అంతటి బాధ్యతతో పనిచేశారని గుర్తు చేశారు. నిరుపేద కుటుంబంలో పుట్టి కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగిన పరస తన జీవితాంతం నిరాడంబరంగా జీవించాలని కమ్యూనిస్ట విలువలతో జీవించాడని తెలిపారు. పర్స జీవితం నేటి తరానికి ఆదర్శం అని తెలిపారు.అధ్యయనం ద్వారానే నాన్న కమ్యూనిస్టు నాయకుడు అయ్యారుకమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేసేటప్పుడు అనేక కష్టాలు ఆటుపోట్లను ఎదుర్కొన్నాడని, ప్రభుత్వాల నిర్బంధంలో కూడా బంధించబడ్డాడని అయినా ఏనాడు తాను కుంగి పోలేదని పర్సా సత్యనారాయణ కూతురు లీల తెలిపారు. నిరంతరం అధ్యయనం ద్వారా తనను తాను నాయకుడుగా తీర్చిదిద్దుకొని కార్మిక సమస్యల పట్ల స్పష్టమైన అవగాహనతో పనిచేసేవారని తెలిపారు. అధ్యయనం ద్వారానే కార్మికులకు పాఠాలు నేర్పించగలమని ప్రభుత్వాలకు వ్యతిరేకంగా జరిపే పోరాటంలో ప్రభుత్వ విధానాల అర్థం చేసుకోకుండా కార్మిక వర్గాన్ని కదిలించలేమని చెబుతూ ఉండేవారని అన్నారు. అధ్యయనమే పోరాటానికి పూరికొల్పుతోందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఎజె రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం జ్యోతి అన్నవరపు సత్యనారాయణ నర్సారెడ్డి బ్రహ్మాచారి కారం పుల్లయ్య లిక్కి బాలరాజు రేపాకుల శ్రీనివాస్ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ధర్మ నబి వీర్ల రమేష్ భూక్య రమేష్ కొండబోయిన వెంకటేశ్వర్లు కోబల్ నిమ్మల వెంకన్న ముదిగొండ రాంబాబు సున్నం గంగ మర్మం చంద్రయ్య యాస నరేష్ తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికతో ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు

- సంక్షేమ పథకాలకు అర్హుల జాబితా వెంటనే సిద్ధం చేయాలి.
- జిల్లా అభివృద్ధి లో అందరూ భాగస్వాములు కావాలి.



**ములుయు జిల్లా** "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా స్థాయి సమావేశాన్ని లీలా గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు గారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే గారు మాట్లాడుతూ గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో పూర్తయిన కార్యక్రమాలు, నిర్వహించిన కార్యక్రమాల వారీగా జరిగిన అభివృద్ధి, వివిధ పథకాల లబ్ధిదారుల సంఖ్యను తెలియజేశారు. ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా ప్రతి అర్హుడికి చేరవేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామసభలలో, ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమాలలో స్వీకరించిన వినతులను సత్వరమే పరిష్కరిస్తున్నామని అన్నారు. అధికారులు ఫీల్డ్ స్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించాలని, లబ్ధిదారుల జాబితాను పథకాల వారీగా సిద్ధం చేయాలని
అన్ని శాఖల అధికారులను ఆదేశించారు


# ఉప్పల్ స్టేడియంలో చెలరేగిన సన్‌రైజర్స్

## నిర్ణీత 20 ఓవర్లలో 255 పరుగుల భారీ స్కోర్







**హైదరాబాద్,మే22:** ఐపీఎల్ 2026లో మరో భారీ స్కోర్ నమోదైంది. ఉప్పల్ వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతో జరుగుతోన్న మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 255 పరుగులు చేసింది. ఆర్సీబీకి 256 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశిరచింది. హైదరాబాద్ బ్యాటర్ల ధాటికి ఆర్సీబీ బౌలర్లు పూర్తిగా చేతులెత్తేశారు. ధారాళంగా పరుగులు సమర్పించుకు న్నారు. అభిషేక్ శర్మ(56; 22 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సులు), ఇషాన్ కిషన్(79; 46 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సులు), హెన్రిచ్ క్లాసెన్(51; 24 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సులు) హాఫ్ సెంచరీలతో చెలరేగారు. భారీ షాట్లతో బౌలర్లపై విరుచుకుపడ్డారు. ఆఖరిలో వచ్చిన నితీశ్ కుమార్ రెడ్డి(29?; 12 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సులు) దూకుడుగా ఆడాడు. ట్రావిస్ హెడ్(26) మరోసారి విఫలమయ్యాడు. ఆర్సీబీ బౌలర్లలో రసిక్ సలామ్ దార్ 2, సుయాశ్ శర్మ, కృనాల్ పాండ్య తలొక వికెట్ పడగొట్టారు.

## బీహార్‌కు ఓ జట్టు ఉండాల్సిందే: వేదాంత ఛైర్మన్ అనిల్ అగర్వాల్



**పాట్నా,మే22:** ఐపీఎల్‌లో వైభవ్ సూర్యవంశీ రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తున్నాడు. బిహార్‌కు చెందిన ఈ 15 ఏళ్ల కుర్రాడు సంచలన ఆటతో ఆకట్టుకుంటున్నాడు. ఇలాంటి ఆటగాడు వచ్చిన బిహార్‌కూ ఓ ఐపీఎల్ జట్టు ఉండాలని బిలియనీర్ అనిల్ అగర్వాల్ వెల్లడించారు. భారత్‌లోనే అతిపెద్ద కార్పొరేట్ సంస్థల్లో ఒకటైన వేదాంతా గ్రూప్‌నకు ఆయన ఛైర్మన్ పట్నాలో 1954లో ఆయన జన్మించారు. సోషల్ మీడియా వేదికగా ఓ పోస్టు వైరల్‌గా మారింది. బిహార్ నుంచి అద్భుతమైన క్రికెటర్లు వస్తున్నారని అందులో పేర్కొన్నారు. ‘ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ మాదిరిగా బిహార్ కూడా అద్భుతమైన జట్టును కలిగి ఉండటానికి అర్హత ఉందని మీకు అనిపించడం లేదా? బిహార్ గడ్డ ఎంతో మంది నాణ్యమైన క్రికెటర్లను దేశానికి అందించింది. పట్నాలో జన్మించిన ఇషాన్ కిషన్ వన్డేల్లో అత్యంత వేగవంతమైన డబుల్ సెంచరీ సాధించాడు. సమస్తిపుర్ నుంచి వచ్చిన వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ అరంగేట్రంలోనే రికార్డులు సృష్టించాడు. సకిబ్ హుస్సేన్ (ఎస్ఆర్‌హెచ్) గోపాల్‌గంజ్‌లోని ఓ సాధారణ కుటుంబానికి చెందిన ప్లేయర్. ఇలాంటివన్నీ చూసినప్పుడు నాకు ఒకటే అనిపించేది. ఎందుకు క్రికెట్‌లో బిహార్‌కు గుర్తింపు రావడం లేదు? బిహార్ యువత ప్రతి రంగంలోనూ రాణించేలా అవకాశాలు కల్పించడం. మన క్రీడాకారులకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ప్రోత్సాహం అందించేలా చేయడం నా చిరకాల స్వప్నం. బిహార్ నుంచి వచ్చే జట్టు ప్రపంచంలోనే అత్యుత్తమ జట్టుగా నిలుస్తుందన్న పూర్తి విశ్వాసం నాకుంది‘ అని అనిల్ అగర్వాల్ పోస్టు పెట్టారు. నాలుగేళ్ల కిందట రెండు ఫ్రాంచైజీలు అదనంగా వచ్చిన సంగతి తెలిసిందే. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్, గుజరాత్ టైటాన్స్ అడుగు పెట్టాయి. ఇప్పటికే ఐపీఎల్ మార్కెట్ విలువ భారీగా ఉంది. దీంతో కొత్త ఫ్రాంచైజీలకు అవకాశం ఇవ్వాలనే డిమాండ్లూ వస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి ఒకటి, నార్త్ ఈస్ట్ రాష్ట్రాల నుంచి ఒక ఫ్రాంచైజీకి అనుమతి ఇవ్వాలని పలువురు కోరారు. ఇప్పుడు బిహార్‌కు చెందిన బిలియనీర్ నేరుగా రంగంలోకి దిగడంతో ఐపీఎల్ మేనేజ్‌మెంట్ ఏం చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

## ఐపిఎల్‌కు విజయ్ శంకర్ టాటా



ముంబై,మే22(ఆర్ఎన్ఎ): టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ విజయ్ శంకర్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. దేశీయ క్రికెట్‌తో పాటు ఐపీఎల్‌కు కూడా వీడ్కోలు పలుకుతున్నట్లు శుక్రవారం అధికారికంగా ప్రకటించాడు. ఇన్నాళ్లు తనకు మద్దతుగా నిలిచిన బీసీసీఐ, ఫ్యాన్స్, భారత క్రికెట్ జట్టుకు ధన్యవాదాలు తెలిపాడు. కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించాడు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. 'క్రికెటే నా జీవితం. పదేళ్ల వయసులో మొదలైన క్రికెట్ ప్రయాణం 25 ఏళ్ల తర్వాత ఈ స్థాయికి చేరింది. టీమిండియాలో ఆడే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించడం నా జీవితంలోనే అత్యంత గర్వకారణమైన క్షణం’ అని పేర్కొన్నాడు. దేశవాళీ క్రికెట్‌లో తమిళనాడు తరఫున విజయ్ శంకర్ అద్భుత ప్రదర్శన చేశాడు. మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌తో పాటు, మీడియం పేస్ బౌలింగ్‌తో జట్టుకు ఎన్నో విజయాలు అందించాడు. ఈ నిలకడైన ఆటతీరే అతడికి జాతీయ జట్టులో చోటు సంపాందించి పెట్టింది. 2018లో శ్రీలంకలో జరిగిన నిదహాస్ ట్రోఫీ ద్వారా అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్రం చేసిన శంకర్.. ఆ తర్వాత వన్డేల్లోనూ భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. విజయ్ శంకర్ తన క్రికెట్ కెరీర్‌లో 12 వన్డేలు, 9 టీ20 మ్యాచ్‌ల్లో ప్రాతినిధ్యం వహించాడు.విజయ్ శంకర్ కెరీర్‌లో అత్యంత కీలకమైన ఘట్టం 2019 వన్డే ప్రపంచ కప్. అప్పట్లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న అంబటి రాయుడును పక్కన పెట్టి మరీ సెలక్టర్లు విజయ్ శంకర్‌ను ప్రపంచ కప్ జట్టులోకి ఎంపిక చేశారు. ఆ సమయంలో చీఫ్ సెలక్టర్ ఎంఎస్‌కే ప్రసాద్.. అతడిని 'త్రీ డైమెన్షనల్' ప్లేయర్‌గా అభివర్ణించాడు. అప్పట్లో ఆ మాట క్రీడా వర్గాల్లో పెద్ద సంచలనంగా మారింది. ఆ టోర్నీలో విజయ్ పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో వేసిన తొలి బంతికే వికెట్ తీసి రికార్డు సృష్టించాడు. అయితే ఆ తర్వాత కాలి వేలి గాయం కారణంగా టోర్నీ మధ్యలోనే నిష్క్రమించాల్సి వచ్చింది. ఆ తర్వాత జాతీయ జట్టులోనూ చోటు కోల్పోయాడు. ఐపీఎల్‌లో విజయ్ శంకర్ చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ముఖ్యంగా గుజరాత్ టైటాన్స్ జట్టు టైటిల్ గెలవడంలో, తర్వాతి సీజన్‌లో రన్నరప్‌గా నిలవడంలో విజయ్ శంకర్ కీలక పాత్ర పోషించాడు. ఆఖరిగా సీఎస్కే తరఫున ప్రాతినిధ్యం వహించాడు. కాగా ఈ సీజన్‌లో అతడిని ఎవరూ కొనుగోలు చేయలేదు. దేశీయ క్రికెట్‌లో కూడా విజయ్ శంకర్ ప్రదర్శన ఆకట్టుకునేలా సాగింది. 77 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో 4,253 పరుగులు, 13 సెంచరీలు నమోదు చేయడంతో పాటు 43 వికెట్లు పడగొట్టాడు. లిస్ట్-ఏ, టీ20 ఫార్మాట్లలోనూ బ్యాట్, బంతితో తన ముద్ర వేశాడు. ఇప్పుడు అతని కొత్త ప్రయాణం ఎలా ఉండబోతోందో చూడాల్సి ఉంది.

## రుతురాజ్ గైక్వాడ్‌కు భారీ జరిమానా



హైదరాబాద్ : చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌కు జరిమానా పడింది. గుజరాత్ టైటాన్స్‌తో గురువారం జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా అతనికి ఫైన్ పడింది. చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ జట్టు 89 రన్స్ తేడాతో విజయం సాధించింది. దీంతో అయిదు సార్లు చాంపియన్ అయిన చెన్నై ప్లే ఆఫ్స్‌కు అర్హత కోల్పోయింది. చెన్నై జట్టు రెండో అఫెన్స్‌గా భావిస్తూ .. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 కింద జరిమానా విధించారు. గైక్వాడ్‌కు 24 లక్షల ఫైన్ వేసినట్లు ఐపీఎల్ తన ప్రటకనలో తెలిపింది. చెన్నై జట్టులోని మిగితా సభ్యులకు, ఇంపాక్ట్ ప్లేయర్‌కు కూడా 6 లక్షల జరిమానా లేదా 25 శాతం మ్యాచ్ ఫీజులో కోత విధించనున్నట్లు ఐపీఎల్ తన ప్రకటనలో చెప్పింది.

## 'పెద్ది' స్పెషల్ సాంగ్ ప్రోమో..
## స్టెప్పులతో కిక్కెక్కించిన చరణ్, శృతి



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'పెద్ది'పై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. గ్రామీణ క్రీడా నేపథ్యంతో దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచిన చిత్రబృందం, తాజాగా అభిమానులకు ఓ అదిరిపోయే సర్‌ప్రైజ్ ఇచ్చింది. సినిమాలోని ప్రత్యేక గీతం 'హెల్లల్లల్లో'కు సంబంధించిన ప్రోమోను విడుదల చేసింది. ఈ ప్రోమోలో రామ్ చరణ్, శృతి హాసన్ తమ డ్యాన్స్ స్టెప్పులతో అభిమానులకు మంచి కిక్ ఇచ్చారు. భోపాల్ వేదికగా రేపు భారీ స్థాయిలో సంగీత వేడుక నిర్వహించనున్న నేపథ్యంలో ఈ ప్రోమోను విడుదల చేయడం విశేషం. ఈ పాటకు ప్రముఖ గేయ రచయిత అనంత శ్రీరామ్ సాహిత్యం అందించగా, ఆస్కార్ విజేత, సంగీత దిగ్గజం ఏ.ఆర్. రెహమాన్ స్వరాలు సమకూర్చారు. రెహమాన్ సంగీతం అనగానే ప్రేక్షకుల్లో సహజంగానే భారీ అంచనాలు ఉంటాయి. దానికి తోడు ఇది స్పెషల్ సాంగ్ కావడంతో ఈ పాటపై ఆసక్తి రెట్టింపు అయింది. రేపు ఈ పూర్తి పాటను విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

ఈ పాటపై మరో ఆసక్తికరమైన చర్చ కూడా సోషల్ మీడియాలో జరుగుతోంది. ఇందులో మరో కథానాయిక కూడా కనిపించనున్నారని, ఆమె ఎవరనే విషయాన్ని చిత్రబృందం రహస్యంగా ఉంచిందని ప్రచారం సాగుతోంది. దీంతో అభిమానుల్లో ఉత్కంఠ మరింత పెరిగింది. రేపు జరగనున్న సంగీత వేడుకలో ఈ పాటను అధికారికంగా విడుదల చేయనున్నారు. వృద్ధి సినిమాస్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా సమర్పిస్తున్నాయి. శివరాజ్ కుమార్, జగపతి బాబు, బొమన్ ఇరానీ, దివ్యేందు శర్మ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో తెరకెక్కుతున్న ఈ సినిమాను జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే భారీ హైప్ ఉన్న ఈ చిత్రానికి, ఈ స్పెషల్ సాంగ్ మరింత ఊపును తెచ్చింది.

## టాలీవుడ్‌లో మరో క్రేజీ కాంబో..
## అల్లు అర్జున్‌తో బాసిల్ జోసెఫ్ మూవీ



మలయాళ సినీ పరిశ్రమ నుంచి వచ్చిన కంటెంట్ ఓరియెంటెడ్ డైరెక్టర్లు ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో ఎంతటి ప్రభావం చూపుతున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పన్లేదు. ముఖ్యంగా కథలో కొత్తదనం, ఎమోషన్స్, వినూత్న మేకింగ్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న డైరెక్టర్లపై టాలీవుడ్ స్టార్ హీరోలు కూడా ఆసక్తి చూపిస్తున్నారు. ఇప్పుడు అలాంటి ఓ ఇంట్రెస్టింగ్ కాంబినేషన్ అధికారికంగా వెలుగులోకి రావడంతో సినీ వర్గాల్లో పెద్ద చర్చ మొదలైంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో మలయాళ డైరెక్టర్ బాసిల్ జోసెఫ్ సినిమా చేయబోతున్నట్లు స్వయంగా ప్రకటించడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. మిన్నల్ మురళి మూవీతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న బాసిల్ జోసెఫ్, తన ప్రత్యేకమైన కథన శైలితో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. చిన్న కథను కూడా వినూత్న విజువల్ ట్రీట్‌మెంట్‌తో ఎలా భారీ స్థాయికి తీసుకెళ్లాలో ఆయన ఇప్పటికే నిరూపించారు. ఇప్పుడదే డైరెక్టర్, అల్లు అర్జున్ కోసం స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించడం ఫ్యాన్స్‌లో ఆసక్తిని రెట్టింపు చేసింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న బాసిల్, ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ చర్చల దశలో ఉందని, పూర్తి స్థాయిలో కార్యరూపం దాల్చడానికి ఇంకొంత సమయం పడుతుందని చెప్పారు. అయితే ఆయన మాటల్లో కనిపించిన నమ్మకం చూస్తే ఈ కాంబో దాదాపు ఖాయమేననే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం అల్లు అర్జున్ కెరీర్ పూర్తిగా పాన్ ఇండియా మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగుతోంది. పుష్ప సిరీస్‌తో ఆయనకు వచ్చిన గ్లోబల్ రీచ్ తర్వాత ప్రతి ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి. ఇదే సమయంలో డైరెక్టర్ల ఎంపిక విషయంలో కూడా బన్నీ చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న రాకా సినిమాతో బిజీగా ఉన్న ఆయన, కమర్షియల్ మాస్ ఎంటర్‌టైనర్‌తో మరోసారి బాక్సాఫీస్‌ను టార్గెట్ చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ పూర్తయ్యేలోపు బాసిల్ జోసెఫ్ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నట్లు ఫిలిం నగర్ వర్గాలు చెబుతున్నాయి.



## 'క్వీన్' సీక్వెల్ 'క్వీన్ 2' కోసం కంగనా కొత్త లుక్

నటి, రాజకీయ నాయకురాలు కంగనా రనౌత్ రహస్యంగా పెళ్లి చేసుకున్నారా? సోషల్ మీడియాలో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్. మెడలో మంగళసూత్రంతో కంగనా కనిపించిన ఒక వీడియో ఇంటర్నెట్‌లో వైరల్ కావడంతో ఈ ఊహాగానాలకు తెరలేచింది. అయితే, ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, అదంతా సినిమా చిత్రీకరణలో భాగమని తేలింది.

ప్రముఖ ఫోటోగ్రాఫర్ వైరల్ భయానీ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో కంగనా రనౌత్‌కు సంబంధించిన ఒక వీడియోను షేర్ చేశారు. అందులో కంగనా సంప్రదాయ దుస్తుల్లో, మెడలో మంగళసూత్రంతో కనిపించారు. ఈ వీడియో చూసిన అభిమానులు, నెటిజన్లు ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. కంగనా ఎవరికీ చెప్పకుండా రహస్యంగా పెళ్లి చేసుకున్నారేమోనని కామెంట్ల రూపంలో ప్రశ్నల వర్షం కురిపించారు. కంగనా వైపు నుంచి గానీ, ఆమె బృందం నుంచి గానీ వెంటనే ఎలాంటి స్పందన రాకపోవడంతో ఈ ప్రచారం మరింత ఊపందుకుంది.

అయితే, ఈ ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టమైంది. కంగనా ధరించిన మంగళసూత్రం ఆమె వ్యక్తిగత జీవితానికి సంబంధించింది కాదు. 2014లో విడుదలై భారీ విజయం సాధించిన 'క్వీన్' సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న 'క్వీన్ 2' సినిమాలోని పాత్ర కోసం ఆమె ఆ లుక్‌లో కనిపించారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైంది. అందులో భాగంగానే కంగనా ఈ గెటప్‌లో ఉన్నారని తెలిసింది.

'క్వీన్ 2' చిత్రాన్ని నిర్మిస్తున్న విషయాన్ని దర్శకుడు వికాస్ బహల్ సైతం ఇటీవల ధృవీకరించారు. "మేము కొంతకాలంగా 'క్వీన్ 2'పై పనిచేస్తున్నాం. చివరికి ఒక స్పష్టమైన రూపం వచ్చింది" అని ఆయన పింక్‌విల్లాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. మొదటి భాగంలో పెళ్లి రద్దవ్వడంతో ఒంటరిగా హనీమూన్‌కు యూరప్ వెళ్లే 'రాణి మెహ్రా' అనే యువతి పాత్రలో కంగనా నటనకు దేశవ్యాప్తంగా ప్రశంసలు దక్కాయి. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్ వస్తుండటంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

## ఒక్క లుక్ తో మాయ



యానిమల్' సినిమాతో నేషనల్ క్రష్‌గా మారిపోయిన బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి దిమ్రి.. తన లేటెస్ట్ ఫోటో షూట్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. సాంప్రదాయ దుస్తుల్లో అదిరిపోయే గ్రేస్‌తో సమ్మర్ స్టైల్ ఇన్‌స్పిరేషన్‌గా నిలిచింది. పచ్చని ప్రకృతి మధ్య, ఎండ కాంతిలో మెరిసిపోతూ అచ్చమైన భారతీయ నారిలా కట్టిపడేసింది. త్రిప్తి ఎలాంటి హెవీ మేకప్ లేకుండా చాలా సింపుల్‌గా కనిపించడానికి ఇష్టపడుతుంది. ఆమె న్యాచురల్ గ్లో, మెరిసే కళ్ళు, ఆకర్షణీయమైన నవ్వే ఈ ఫోటోల్లో మెయిన్ హైలెట్‌గా నిలిచాయి. ఆ విశేషాలు చూద్దాం. ఈ ఫోటో షూట్ కోసం త్రిప్తి 'దృష్టి & జహాబియా' అనే లగ్జరీ ఫ్యాషన్ లేబుల్ డిజైన్ చేసిన వైబ్రెంట్ ఎత్నిక్ కో-ఆర్డ్ సెట్ వేసుకుంది. లైమ్ ఎల్లో రంగు స్లీవ్‌లెస్ కుర్తీపై పెద్ద పెద్ద తెల్లటి, గ్రీన్ కలర్ ఫ్లోరల్ డిజైన్లు ఉన్నాయి. ఇక దీనికి కాంబినేషన్‌గా లీఫీ ఎమరాల్డ్ గ్రీన్ కలర్ సిల్క్ దుపట్టాను భుజాలపై వేసుకుని రాయల్ లుక్‌లో మెరిసిపోయింది. మొక్కలతో ట్విన్నింగ్: బ్యాక్‌గ్రౌండ్‌లో పచ్చటి చెట్లు ఉండటం, త్రిప్తి కూడా గ్రీన్ కలర్ కాంబినేషన్ డ్రెస్ వేసుకోవడంతో ఈ ఫోటోలు చాలా కలర్‌ఫుల్‌గా వచ్చాయి. దీనికి తగ్గట్టుగానే త్రిప్తి తన ఇన్‌స్టాగ్రామ్‌లో "ఈరోజు నా మొక్కలతో ట్విన్నింగ్ చేస్తున్నా" అంటూ పెట్టిన క్యాప్షన్ కూడా ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటోంది.

ఈ ట్రెడిషనల్ లుక్‌ను మరింత ఎలివేట్ చేయడానికి త్రిప్తి సిల్వర్ జుమ్కాలను ఎంచుకుంది. పింక్ కలర్ పూసలు ఉన్న మల్టీ లేయర్ సిల్వర్ జుమ్కాలు, చేతికి సిల్వర్ బ్రాస్‌లెట్, వేలికి పెద్ద రింగ్ పెట్టుకుని క్లాస్ లుక్‌తో మాయ చేసేసింది. ఇక పీచ్ టోన్ మేకప్, లైట్ పింక్ లిప్‌స్టిక్‌తో ఆమె అందం మరింత రెట్టింపైంది.

## అందుకే మైఖేల్ జాక్సన్‌ను ద్వేషిస్తున్నా

### రామ్ గోపాల్ వర్మ




విలక్షణ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ, పాప్ సామ్రాట్ మైఖేల్ జాక్సన్‌కు భావోద్వేగభరిత నివాళి అర్పించారు. ఇటీవల మైఖేల్ జాక్సన్ బయోపిక్ 'మైఖేల్' చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియాలో ఒక సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. జాక్సన్ మరణించి, తను కూడా ఒక సాధారణ మనిషే అని నిరూపించుకున్నందుకు అతడిని ద్వేషిస్తున్నానంటూ తనదైన శైలిలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సినిమా తనను 2009 జూన్ 25 నాటి భయంకరమైన రోజులోకి తీసుకెళ్లిందని, అందుకే ఆ సినిమాను కూడా ద్వేషిస్తున్నానని వర్మ పేర్కొన్నారు.

"ఆ రోజు ఉదయం నిద్రలేవగానే టీవీ స్క్రీన్‌పై 'మైఖేల్ జాక్సన్ ఈజ్ డెడ్' అనే అక్షరాలు కనిపించాయి. చాలా సేపటి వరకు అదొక పీడకల అనుకున్నాను. కానీ, ఏ ఛానల్ మార్చినా అదే వార్త. అసాధ్యం సుసాధ్యమైందని అప్పుడు అర్థమైంది" అంటూ జాక్సన్ మరణవార్త తనను ఎంతగా కలచివేసిందో వర్మ వివరించారు. ఈ సందర్భంగా 1984లో విజయవాడలోని తన ఇంజనీరింగ్ రోజుల నాటి జ్ఞాపకాలను వర్మ గుర్తుచేసుకున్నారు. "ఒక స్నేహితుడు నన్ను బలవంతంగా ఓ పాత వీడియో పార్లర్‌కు తీసుకెళ్లాడు. అక్కడ 'థ్రిల్లర్' వీడియో చూశాను. అది నా కడుపులో గుద్దినట్టు అనిపించింది. అదొక పాట కాదు, డ్యాన్స్ కాదు... అదొక దాడి. నా కళ్లకు అప్పటివరకు అలవాటైన సాధారణ ప్రపంచాన్ని అది బద్దలుకొట్టింది. ఆ ప్రొడక్షన్, కొరియోగ్రఫీ, ముఖ్యంగా ఆ తుపానుకు కేంద్రమైన జాక్సన్‌ను చూసి ఆశ్చర్యపోయాను. అతడు మనిషిలా కదలలేదు. ఒక మానవాతీత శక్తిలా తెరపై తేలియాడాడు. అతడు దేవుడో లేక దేవుడు సృష్టించిన అద్భుతమో అనిపించింది" అని వర్మ అభివర్ణించారు.

## బలమైన కంటెంట్‌తో 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు'



వడ్డే జిష్ణు సమర్పణలో వడ్డే క్రియేషన్స్ బ్యానర్ మీద వడ్డే నవీన్ హీరోగా, నిర్మాతగా రూపొందిస్తున్న చిత్రం 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు'. కమల్ తేజ నార్ల ఈ మూవీతో దర్శకుడిగా పరిచయం కాబోతోన్నారు. ఈ సినిమాలో వడ్డే నవీన్, రాశి సింగ్, శిల్పా తులస్కర్, వివేక్ రఘువంశీ, రఘుబాబు, శివన్నారాయణ, వడ్లమాని శ్రీనివాస్, జ్వాలా కోటి, దేవి ప్రసాద్, సూర్య, బాబా బాస్కర్, ప్రమోదిని, సాత్విక్ రాజు, అంజలి ప్రియ, గాయత్రి చాగంటి తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ మూవీని జూన్ 19న విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో గురువారం నాడు మూవీ టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో, నిర్మాత వడ్డే నవీన్ మాట్లాడుతూ "దర్శకుడు కమల్.. త్రిమూర్తులు పాత్ర గురించి మాత్రమే చెప్పాడు. 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు' అనే టైటిల్ కూడా చెప్పా డు. అయితే కథ, స్క్రిప్ట్ మీద ఏడాది పాటు ఇద్దరం వర్క్ చేశాం. కథ మొత్తం సిద్ధమయ్యాక షూటింగ్‌కి వెళ్లాం. కం టెంట్ కూడా కొత్తగా ఉంటుంది. జూన్ 19న బలమైన కంటెంట్‌తో 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తు లు' ఆడియెన్స్ ముం దుకు వస్తోంది"అని అన్నారు. దర్శకుడు కమల్ తేజ నార్ల మాట్లాడుతూ "నా డెబ్యూ మూవీ ఇంత గొప్ప గా ఉంటుందని అనుకోలేదు. వడ్డే నవీ న్ ఫ్యాన్స్ అందరూ కోరుకున్నట్టుగా ఆయన రీ ఎంట్రీ, కమ్ బ్యాక్ ఉం టుంది. టీజర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాను"అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాశీ సింగ్, వడ్లమాని శ్రీనివా స్, సాయి కిరణ్, సాత్విక్, రామ్ సుం కర, కళ్యాణ్ నాయక్, విజయ్ ముక్తవరపు, కార్తీక్ సుజాత సాయికుమార్, భిక్షపతి, ప్రియాంక పాల్గొన్నారు.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com